ANDHRA JYOTI. VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★

Telephone 4343

కావలెను

ఓవోమాల్ట్ మరియు మిల్కోటిన్

స్వంత బాధ్యతపై అమ్ముటకు ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా, చిత్తూరు జిల్లా మినహాయించి) కాకినాడ, గుంటూరు, చీరాల, హిందూపురం, కదిరి, పెనుకొండ మినహా మిగిలిన ముఖ్యపట్టణములలో స్టాకిస్టులుగా నుండగోరువారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

వివరములకు :— డిస్ట్రిబ్యూటర్స్

ఎం.వి.కె. నాగేశ్వరరావు & కో, భీమవరం, ప.గో.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

121686

మీ ముఖ సౌందర్యాన్ని మరింత దీప్తిమంతం చేసేవి మమత బిందీ, కాజల్. అవి అన్ని షాపులలో, సూపర్ బజార్‌లో తప్పకుండా దొరుకుతాయి.

పార్క్ కెమికల్స్,
కలకత్తా — 1 ఉత్పత్తి.

సోల్ సెల్లింగ్ ఏజంట్లు : టి. వి. సుబ్బారావు & సన్స్
పోస్ట్ : 4046, విజయవాడ-1. Svad-26

సంపుటి 12 :: సంచిక 79 | విజయవాడ, సెప్టెంబరు 19, 1971 ఆదివారం | 8 పేజీలు 18 పైసలు

తెలంగాణా ప్రజాసమితి రద్దు: పార్టీ కౌన్సిల్ ధ్రువీకరణ

సమస్య పరిష్కారంలో ప్రధాని ఇందిర హామీల పట్ల పూర్తి విశ్వాసం ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 18—

కొత్త కాంగ్రెసులో విలీనం కావాలని తెలంగాణా ప్రజాసమితి కార్యవర్గం గతరాత్రి ఆమోదించిన తీర్మానాన్ని ప్రజాసమితి రాష్ట్ర కౌన్సిల్ నేడు ధ్రువీకరించింది

ప్రత్యేక తెలంగాణా ఉద్యమం సందర్భంలో ప్రాంతీయ వాదాన్ని రూపొందిన ప్రజాసమితి దీనితో రద్దుఅయినట్లు కాగలదు.

కొత్త కాంగ్రెసులో విధిగా విలీనం కావాలన్న ప్రజాసమితి కార్యవర్గం తీర్మానాన్ని నాలు గంటల సమావేశానంతరం రాష్ట్ర కౌన్సిల్ ఆమోదించింది.

సమితి సభ్యులను కొత్త కాంగ్రెసులో చేర్చుకొనగలమని అధిష్ఠానవర్గం హామీ ఇచ్చిన దృష్ట్యా ఈ నిర్ణయం గైకొన్నారు.

తెలంగాణా ప్రజాసమితి సభ్యులు పార్లమెంటులో పదిమంది, రాష్ట్ర అసెంబ్లీలో 28 మంది వున్నారు. వీరందరూ కొత్త కాంగ్రెసులో చేరతారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి స్థానంలో కొత్త నాయకుని ఎన్నుకొనడానికి వచ్చే వారంలో జరుగనున్న కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ సమావేశంలో పాల్గొనడానికి ప్రజాసమితి సభ్యులకు అర్హత వుండగలదని అనుకుంటున్నారు.

ప్రజాసమితి రాష్ట్ర కౌన్సిల్ ఆమోదించిన తీర్మానంలో ప్రధానివట్ల పూర్తి విశ్వాసాన్ని వ్యక్తంచేశారు. తెలంగాణా ప్రజలకు సంతృప్తికరంగా తెలంగాణా సమస్యను పరిష్కరించగలమని ఆమె ఇచ్చిన హామీవల్ల కూడా ప్రజాసమితి పూర్తి విశ్వాసం వ్యక్తం చేసింది.

సంలీనానికి వ్యతిరేకంగా నినాదాలు

కొత్త కాంగ్రెసులో విలీనం కావాలని తెలంగాణా ప్రజాసమితి గైకొన్న నిర్ణయాన్ని ధ్రువీకరించడానికి రాష్ట్ర కౌన్సిల్ నేటి ఉదయం ఇక్కడి ప్రజాసమితి కార్యాలయంలో సమావేశమైనప్పుడు కార్యాలయం వెలుపల సంలీనాన్ని నిరసిస్తూ కొంతమంది నినాదాలు చేశారు.

విద్యార్థులు ఎక్కువగా వున్న ఈ ప్రదర్శకులు "చెన్నారెడ్డి డౌన్ డౌన్" అని నినాదాలు చేశారు. అయితే, అక్కడి ఎట్టి అవాంఛనీయ సంఘటన జరుగలేదు.

ఎటి పరిస్థితి అయి ఎదుర్కొనడానికి పాయుర పోలీసులను సిద్ధంగా వుంచారు.

మొత్తంమీద తీర్మానానికి కార్యవర్గం సమావేశంలో లభించినంత స్పష్టంగా కౌన్సిల్ ఆమోదం లభించలేదు.

పలువురి విమర్శ

విలీనీకరణ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలని, డాక్టర్ చెన్నారెడ్డి చెప్పినప్పటికి, ఈ విలీకరణతో మాట్లాడిన పలువురు ప్రజాసమితి సభ్యులు, "కరకాళ ధ్వనుల

మిగతా 7 వ పేజీలో)

లోకంతీరు

"దొంగ నాటేల యంత్రాలను పోలీసులు పట్టుకున్నారట!"

"అయితే చిల్లరకి ఇంకా ఇబ్బంది పెరుగుతుందన్న మాట."

విద్యార్థులపై కాలేజి ప్రిన్సిపాల్ కాల్పులు

ధన్‌బాద్, సెప్టెంబర్ 18— తమపై కాల్పులు జరిపినట్లు విద్యార్థులు చేసిన ఆరోపణలను పురస్కరించుకొని ధూరియాలో విరాజా శివప్రసాద్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ శ్రీకాంత్ గోవిందన్, ఆయన నౌకరును పోలీసులు నేడు అరెస్టుచేశారు.

ఆ కాల్పులలో ఒక విద్యార్థి గాయపడి ఆ తరువాత ఆసుపత్రిలో మరణించాడు.

విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మధుసూదన్ ప్రసాద్ పత్రికలవారితో మాట్లాడుతూ, కాల్పులలో మరణించిన విద్యార్థి బ్రిజ్ నందన్‌సింగ్ విద్యార్థి సంఘం సహాయ కార్యదర్శిగా ఎన్నికైనారని, అతనిని ప్రిన్సిపాల్ సస్పెండ్ చేయడంతో ప్రదర్శనలు జరిగాయని చెప్పారు.

కాలేజి యూనియన్ ఎన్నికల సందర్భంలో నిన్న రెండు వర్గాలకు చెందిన విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగినట్లు ప్రత్యక్ష సాక్షి ఒకరు చెప్పారు.

గాయపడిన విద్యార్థి మరణించినట్లు తెలియగానే విద్యార్థులు పి. దొత్తున గుమికూడి ప్రిన్సిపాల్ ఇంటిపై దాడిచేశారు. ఆయన కారుకు, పర్నిచర్‌కు నిప్పుపెట్టారు. కాలేజి ఆఫీసుపై కూడా విద్యార్థులు దాడి చేశారు.

ఇండోర్‌లో ఘర్షణ

ఇండోర్, సెప్టెంబరు 18— న్యాయ కళాశాల, వైద్య కళాశాలకు చెందిన సాయుధులైన ప్రత్యర్థివర్గాల విద్యార్థుల మధ్య ఘర్షణను అరికట్టడానికి నేటి ఉదయం ఇక్కడ పోలీసులు సుమారు 20 బాష్పవాయువు తూటాలను ప్రేల్చారు.

సుమారు మూడు వందల మంది వైద్య విద్యార్థులు ఇనప చువ్వలు, లాఠీలు, హాకీ కర్రలు ద్రావకంబుడ్లు పట్టుకొని, ఇంజనీరింగు కళాశాల అస్తిని ధ్వంసంచేయడం ప్రారంభించినట్లు తెలుస్తున్నది.

ఆ విద్యార్థులు చేతికిదొరికిన వస్తువులన్నీ ధ్వంసం చేస్తూ వుండగా, ఇంజనీరింగు కళాశాలకు చెందిన విద్యార్థులు కళాశాల అస్తిని రక్షించడానికి లాఠీలు, ఇనుప చువ్వలు పట్టుకొని నాలుగు మూలలుగా నాలుగు మార్గాల ద్వారా కళాశాలకు బయలుదేరారు.

అయితే వారు కళాశాలకు చేరకముందే పోలీసులు లాఠీఛార్జి చేశారు. దాని వల్ల ప్రయోజనం కలగనందున ఉభయ వర్గాలను చెదరగొట్టడానికి బాష్పవాయువు తూటాలను ప్రేల్చారు.

అంతట విద్యార్థులు చెదిరిపోయి, మరింత బలం చేకూర్చుకొని కాలేజి హాస్టల్స్‌తో సహా ఎదురుబోట్ల గుమికూడినట్లు తెలుస్తున్నది. విద్యార్థులు బాగా ఉద్రిక్తులై వున్నారు.

అంతకుముందు ఈ రెండు కళాశాలల విద్యార్థులు రెండుబోట్ల ఘర్షణపడడంవల్ల దాదాపు 15 మంది గాయపడ్డారు. వారిలో ఆరుగురికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

ప్రధాని ఇందిరతో జె. వి. నరసింగరావు చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18— ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నేటి ఉదయం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో పది నిముషాలపాటు చర్చలు జరిపారు.

వీరు శ్రీ బ్రహ్మానందరెడ్డి స్థానంలో కొత్త నాయకుని ఎన్నికకు సంబంధించిన అంశాలను చర్చించినట్లు తెలుస్తున్నది.

శ్రీ నరసింగరావు రేపు హైదరాబాద్ తిరిగి వెడతారు.

దక్షిణ ఢిల్లీలో విద్యార్థుల అల్లర్లు

ఒక బస్సుకు నిప్పు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18— ఉద్రిక్తులైన విద్యార్థులు నేటి ఉదయం ఎట్టిమ ఢిల్లీలో ఢిల్లీ రవాణా సంస్థకు చెందిన ఒక బస్సును తగులబెట్టారు. రాళ్ళు రువ్వడంవల్ల, అనేకబస్సులు దెబ్బతిన్నాయి.

బస్సులను, ప్రయివేట్ కారులను ఆపి ప్రయాణీకులను హింసించారు.

నిన్న దక్షిణ ఢిల్లీలో దయాల్‌సింగ్ కళాశాల విద్యార్థులపట్ల బస్సు కండక్టర్ అసభ్యంగా ప్రవర్తించినందుకు ఢిల్లీ రవాణా సంస్థ జనరల్ మేనేజర్ క్షమాపణ చెప్పుకోవాలని విద్యార్థులు కోరుతున్నారని పోలీసు అధికారి ఒకరు చెప్పారు.

తప్పుచేసిన ఆ కండక్టర్‌ను తమకు అప్పగించాలని కూడా విద్యార్థులు కోరుతున్నారు.

నేటి ఉదయం నుంచి విద్యార్థులు ఫతేపుర్ నగర్ సమీపంలోని బస్సు డిపో వద్దకు చేరారని. బస్సును తగులబెట్టడానికి ముందు దాదాపు గంటసేపు బస్సులపై వాడు రాళ్ళు రువ్వారని పోలీసులు తెలియజేశారు.

ఆ ప్రాంతంలో రెండు గంటలసేపుపైగా రాకపోకలకు అంతరాయం కలిగింది.

వాక్సీన్‌తో క్యాన్సర్ నిరోధం సాధ్యమా?

న్యూయార్క్, సెప్టెంబరు 18— వైరస్ (సూక్ష్మతి సూక్ష్మమైన జీవులు) వల్ల క్యాన్సర్ వస్తుందన్న సిద్ధాంతానికి సాక్ష్యం కనుగొనడానికి శాస్త్రజ్ఞులు ప్రయత్నిస్తున్నారు.

వైరాలజిస్ట్ కింగ్‌స్లీ కాండర్స్ ఇలా అన్నారు:

"క్యాన్సర్ వచ్చిన వారిలో వైరస్ కల్పిస్తున్నది కనుక దోషాన్ని దానికి ఆపాదించడం కంటె ప్రస్తుతం ఏమీ చేయలేము.

వైరస్‌వల్ల క్యాన్సర్ వస్తుందని శాస్త్రజ్ఞులు నిరూపించగలిగితే ఈ వ్యాధికి వాక్సీను తయారుచేయవచ్చును.

అయితే, క్యాన్సర్‌కు కారణ భూతమని అనుమానితమవుతున్న వైరస్‌ను పరిశోధన కొసం మానవ శరీరంలోకి ప్రవేశపెట్టడం వాంఛనీయం కాదు కనుక వాక్సీను తయారుచేయడం చాలా కష్టమైన పని.

క్యాన్సర్ వైరస్ మనిషికి వ్యాధి తీసుకొనిరాలేదు. అయితే, మరొక వైరస్ వల్లనో, రేడియేషన్ వల్లనో, రసాయన పదార్థాల వల్లనో లేక ధూమపానం వల్లనో లేక వృద్ధాప్యం వల్లనో ఈ వ్యాధి వస్తుందన్న నిర్ణయానికి రావాలి.

అయితే ఈ సిద్ధాంతం 1911 వ సంవత్సరం నాటిది.

కోడిపిల్ల కండరానికి క్యాన్సర్ వచ్చినట్లయితే పుండునుంచి ప్రవహించే రసాని ఆరోగ్యంగావున్న కోడిలోకి ఎక్కించిన పక్షంలో క్యాన్సర్ వస్తుందని డాక్టర్ పిటర్ రౌస్ 1911 లో సిద్ధాంతీకరించారు.

నేషనల్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ రాబర్ట్ హ్యూబ్నెర్, డాక్టర్ జార్జ్ టోడారో మరొక రకంగా భావించారు. మాతృగర్భంలో వున్నప్పటి నుంచి మనలోని జీవకణాల భాగాల రూపంలో క్యాన్సర్ "విత్తనాలు" వుంటాయని వారి భావన.

జీవకణంలోని మార్పులవల్ల ఈ వైరస్ అదుపులో వుంటుంది. లేదంటే మరొక శక్తి ఏదో అంతర్గతమైన క్యాన్సర్ లక్షణాలను ఉద్భవింపచేస్తుంది. క్రమంగా క్యాన్సర్ వస్తుంది.

మానవ జీవకణంలోని జీన్స్‌కు, వైరస్‌కుమధ్య గుర్తింపబడనిదేదో కలదని, అదే జీవపారంపర్య లక్షణాలను ఒకని నుంచి మరొకరికి సంక్రమింపజేస్తుందని, దీని పేరు "ప్రోటో వైరస్" అని, ఈ గుర్తు తెలియని ప్రోటో వైరస్ వల్ల శరీరంలో క్యాన్సర్ వస్తుందని డాక్టర్ హోవర్డ్ టెమిన్ సిద్ధాంతీకరించారు.

బంగ్లాదేశ్ సమస్యపై అలీన దేశాల ప్రకటన

మొరాకో సవరణ ఫలితంగా తీర్మానం

పరిశీలక బృందానికి సమర్పణ

న్యూయార్క్, సెప్టెంబర్ 18—

బంగ్లాదేశ్ సమస్యపై నిన్న పగలంతా సంప్రతింపులు జరిపిన తరువాత గుయానా రూపొందించిన ముసాయిదాకు అలీన దేశాల సమావేశంలో మద్దతు లభించింది కాని, ఆ సమస్యకు రాజకీయ పరిష్కారం కనుగొనాలని అందులో ప్రస్తావించరాదని మొరాకో ప్రతినిధి సవరణ ప్రతిపాదించిన దృష్ట్యా దాన్ని ఆమోదించలేదు

గుయానా రూపొందించిన ఈ ముసాయిదాను సింహళం, నేపాల్, మారిషస్, చిలీ, యుగోస్లావియా, సైప్రస్‌లు బలపరిచాయి. రాజకీయ పరిష్కారంపై ఉపయోగించిన పదజాలానికి మొరాకో అభ్యంతరాన్ని ఈ ముసాయిదా గుర్తించింది.

ఇండియానుంచి కాందిశీకులు స్వదేశం తిరిగి వెళ్ళడానికి వీలుగా రాజకీయ పరిస్థితులతో సహా ఇతర పరిస్థితులను సృష్టించాలని పరిశీలించిన ముసాయిదాలో కోరారు.

అలీనదేశాలు నిన్న సాయంత్రం వరకు జరిపిన చర్చలలో ముసాయిదా ప్రకటనలో పాకిస్తాన్ ప్రభుత్వంపై ఎట్టి విమర్శలు వుండరాదని మొరాకో పట్టుబట్టింది.

ఈ సందర్భంలో అలీన దేశాల గ్రూపు చైర్మన్ వెర్నాన్ వాంగా (జాంబియా) చర్చను వాయిదా వేసి, గుయానా ముసాయిదాను ఇండియా, సింహళం, గుయానా, మొరాకోలతో కూడిన పరిశీలక బృందానికి అప్పగించారు.

అంతకుముందు భారత విదేశాంగమంత్రి శ్రీ టి. ఎన్. కౌల్ మాట్లాడుతూ గుయానా రూపొందించిన ముసాయిదా ఇండియా అవసరాలకు అనుగుణంగా లేకపోయినప్పటికి ఏకాభిప్రాయ సాధనదృష్ట్యా దాన్ని ఆమోదించడానికి తాము సిద్ధంగా వున్నామని ప్రకటించారు.

గుయానా ముసాయిదాకు ఎవర్తైన సవరణ ప్రతిపాదించిన పక్షంలో బంగ్లాదేశ్ ప్రజలకు ప్రజా ప్రతినిధులకు ఆమోదయోగ్యమైన రాజకీయ పరిష్కారం కనుగొనాలని ఎబుబట్టగలమని కూడా కౌల్ స్పష్టంచేశారు.

బంగ్లాదేశ్ సమస్య ఇండో — పాకిస్తాన్ సమస్య కాదని ఆయన స్పష్టంచేశారు.

పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకొనాలని ఇండియా కోరడం లేదని. అది ఎంతగా కవ్విస్తున్నా ఇండియా సంయమనం ప్రదర్శిస్తున్నదని శ్రీ కౌల్ చెప్పారు.

"ముజిబుర్ రహమాన్‌ను వెంటనే విడుదల చేయాలి"

ఢిల్లీలో బంగ్లాదేశ్‌పై ప్రారంభమైన అంతర్జాతీయ సభ ఏకగ్రీవ తీర్మానం

ఆ దేశం విమోచనకు అంతర్జాతీయ సాయుధ దళాన్ని ఏర్పాటుచేయాలని జయప్రకాశ్ సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18—

బంగ్లాబంధు షేక్ ముజిబుర్ రహమాన్‌ను, పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీకి ఎన్నికైన ప్రజా ప్రతినిధులను వెంటనే విడుదలచేయాలని నే డిక్కడ ప్రారంభమైన అంతర్జాతీయ సభ కోరింది.

బంగ్లాదేశ్ విమోచనకు అంతర్జాతీయ సాయుధ దళాన్ని ఏర్పాటుచేసే విషయం పరిశీలించాలని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విజ్ఞప్తిచేశారు.

బంగ్లాదేశ్ సమస్యపై మూడు రోజుల పాటు జరగనున్న అంతర్జాతీయ సభను ప్రారంభిస్తూ ఆయన పై సూచన చేశారు. బంగ్లాదేశ్‌నుంచి ఎవరి పాకిస్తాన్ వైపుకు వెళ్ళిపోయి, బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా రూపొందేవరకు బంగ్లాదేశ్ కాందిశీకులు స్వదేశం తిరిగి వెళ్ళజాలరని శ్రీ జయప్రకాశ్ ఉద్ఘాటించారు.

ఈ సందర్భంలో ఆయన ఫ్రెంచి మేధావి అంద్రే మాల్రో చేసిన ప్రకటనను జ్ఞప్తికి తెచ్చారు స్పానిష్ అంతర్యుద్ధంలో గెరిల్లా నాయకుడుగా పనిచేసిన మాల్రో తాను బంగ్లాదేశ్ గెరిల్లాలకు తోడ్పడగలనని ప్రకటించారని. ఇది హృదయస్పర్శ విషయమని సర్వోదయ నాయకుడు చెప్పారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వానికి వివిధదేశాలు రాజకీయ, నైతికంగా మాత్రమేగాక, వస్తు రూపంలోకూడా సహాయం చేయగం ప్రతిపాదనలను పరిశీలించవలసిందిగా శ్రీ జయప్రకాశ్ ఈ మహాసభను కోరారు.

మహాసభ తీర్మానం

బంగ్లాబంధు ముజిబుర్ రహమాన్‌ను అసెంబ్లీకి ఎన్నికైన ప్రతినిధులను విడుదల చేయాలని ఇక్కడి ప్రారంభమైన అంతర్జాతీయ మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది

ఆ తీర్మానాన్ని బలపరుస్తూ ప్రతినిధులందరూ లేచి నిలబడ్డారు. ఈ మహాసభ షేక్ ముజిబుర్ రహమాన్ రహస్య విచారణను ఖండిస్తూ, ఆ చర్యను విరమించేటట్లు పాకిస్తాన్‌పై వత్తిడి తీసుకొనిరావాలని ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశారు

బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని, మానవ విలువలను పరిరక్షించడంలో తమ ప్రాణాలను కోల్పోయినవారి స్మృత్యర్థం ప్రతినిధులు రెండునిమిషాలు మౌనంపాటించారు.

ఈ ప్రారంభ సమావేశానికి 24 దేశాల ప్రతినిధులు హాజరైనారు.

సైనిక పరిపాలనను అంతంచేయాలని, పశ్చిమ పాకిస్తాన్‌లో నానాటికి పెరుగుతున్న కొట్లాటలను గురించి శ్రీ జయప్రకాశ్ ప్రస్తావించారు. బంగ్లాదేశ్‌లో ఈ హత్యాకాండకు బాధ్యుడైన భుట్టో కూడా సైనికపాలనకు వ్యక్తి చెప్పాలని కోరుతున్నారని ఆయన అన్నారు.

తూర్పు బెంగాల్ ఇప్పుడు కేవలం ఒక "వలస" న్యాయికి దిగజారినదని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌తో పశ్చిమ, తూర్పుపాకిస్తాన్‌ల మధ్య సంబంధాలు సామ్రాజ్యవాద దేశానికి, దాని వలసకుమధ్య వుండేటటువంటి సంబంధాన్ని పోలినదని ఆయన చెప్పారు.

ఇటువంటి పరిస్థితులలో కూడా షేక్ ముజిబుర్ రహమాన్ పార్టికి పెద్ద మెజారిటీ వచ్చినదని సర్వోదయ నాయకుడు చెప్పారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వానికి వివిధదేశాలు రాజకీయ, నైతికంగా మాత్రమేగాక, వస్తు రూపంలోకూడా సహాయం చేయగం ప్రతిపాదనలను పరిశీలించవలసిందిగా శ్రీ జయప్రకాశ్ ఈ మహాసభను కోరారు.

కేరళ మంత్రివర్గం శాఖల విభజనపై ఒప్పందం

శ్రీ డి. సంజీవయ్యకు పి. సి. సి. అధ్యక్షుని నివేదిక

కొచ్చిన్, సెప్టెంబరు 18— కేరళ మంత్రివర్గంలో శాఖల కేటాయింపులపై కొత్తకాంగ్రెసు, ప్రంట్ పార్టీల మధ్య తలెత్తిన ఒప్పందానికి సంబంధించిన నివేదికను కేరళ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ కె. కె. విశ్వనాథన్ నేడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్యకు పంపారు.

ఆ తరువాత శ్రీ విశ్వనాథన్ కొట్టాయం వెళ్ళారు.

కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ నాయకుడు శ్రీ కరుణాకరన్ నిన్న రాత్రి శ్రీ విశ్వనాథన్ గృహంలో ఆయనతో చర్చలు జరిపారు.

ఈ సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ వ్రాసిన లేఖను శ్రీ విశ్వనాథన్‌కు శ్రీ కరుణాకరన్ అందజేశారు.

ప్రస్తుతంవున్న పరిస్థితులనుబట్టి కేరళ మంత్రివర్గంలో చేరికకు కేరళ కాంగ్రెసుకు అధిష్ఠానవర్గం వెంటనే అనుమతింపవచ్చునని, సెప్టెంబర్ 21 కు ముందుగా కొత్త మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేయగలదని అనుకుంటున్నారు.

డాక్టర్ కె. ఎల్. రావు

ఢిల్లీ, సెప్టెంబర్ 18— కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఈ నెల 21 వ తేదీన కలకత్తా వెళ్ళి రాష్ట్రంలోని వరదలను గురించి రాష్ట్ర గవర్నర్‌తో చర్చిస్తారు. డాక్టర్ రావు తిరిగి 22 వ తేదీకి ఢిల్లీ చేరుకుంటారు.

ఎమెన్‌లో నూతన ప్రభుత్వం స్థాపన

దీరుట్, సెప్టెంబరు 18— పాడెన్‌లో ఇంతవరకు ఎమెన్ రాయబారిగా పనిచేసిన మొషెన్ ఏక ఎయిని ఎమెన్‌లో నూతన ప్రభుత్వం నెలకొల్పినట్లు సన్నా నుంచి ఇక్కడకు అందుతున్న వార్తల వల్ల తెలుస్తున్నది.

రాష్ట్రపతి శ్రీ గిరి ఇరాన్ పర్యటన

హైదరాబాద్, సెప్టెంబరు 18— ఇరాన్ సామ్రాజ్యం 2,500 వ వార్షికోత్సవ పండగ సందర్భంగా జరిగే ఉత్సవాలకు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి హాజరవుతున్నట్లు ఇరానియన్ కాన్సుల్ జనరల్ డాక్టర్ ఎం. టి. ముస్తాదారి వెల్లడించారు.

టెహరాన్‌లో అక్టోబర్ 12 నుంచి ఎనిమిది రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలకు 46 రాజ్యాలకు చెందిన అధినేతలు హాజరవుతున్నారు.

బెంగుళూరు రాక

బెంగుళూరు, సెప్టెంబర్ 18— రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి సతీసమేతంగా నేటి ఉదయం ప్రత్యేక రైలులో మద్రాసునుంచి ఇక్కడకు వచ్చారు.

ఆయనకు రైల్వే సేవకుల రాష్ట్ర గవర్నర్ శ్రీ ధర్మవీర స్వాగతం చెప్పారు.

నేడే చూడండి!

ఆ ఇంటిలో అందరూ భయపెట్టి జంపేయ్యాం ఎక్కడనుండి వచ్చింది ఎలావచ్చింది నేడే చూచి తెలుసుకోండి
రహస్యం ఎవరికి చెప్పవద్దు





1971 సెప్టెంబర్ 19 ఆదివారం
శ్రీ విరోదికృతునామ సంవత్సర భాద్రపద అమావాస్య
అమావాస్య: రా॥ 8-12 వుంటు ఉ॥ 8-21
వర్జ్యం: సా॥ 4-26 నుంచి 6-48 వరకు

1971 సెప్టెంబర్ 20 సోమవారం
శ్రీ విరోదికృతు నామ సంవత్సర ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి
పాడ్యమి: రా॥ 10-40 ఉత్తర: మ॥ 11-18
వర్జ్యం రా॥ 8-45 నుంచి 10-33 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

అలీన దేశాల వైఖరి

బంగ్లాదేశ్ సమస్యపై ఐక్యరాజ్యసమితిలోని కొన్ని అలీన దేశాల వైఖరి ఎంతైనా విరుత్సాహకరంగా వున్నది. వాటి వక్రభాష్యం వల్ల అలీన విధానం విలువ కూడా తగ్గిపోతున్నది.

సమితి జనరల్ అసెంబ్లీ సమావేశం ప్రారంభంకావడానికి ముందు అలీన దేశాలు సంయుక్త ప్రకటన జారీచేయడం రివాజు. ఈసారి సంయుక్త ప్రకటనలో బంగ్లాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని సాధించడం అవసరమన్న సూచన వుండాలని ఇండియా ప్రతిపాదించగా, దానికి మొరాక్కో, నైజీరియా, అల్జీరియా మొదలైన దేశాలు అభ్యంతరం చెప్పాయి.

బంగ్లాదేశ్ పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారమని, దానిలో అన్యదేశాలు జోక్యం కలిగించుకోరాదని ఈ దేశాల వాదన. ఇది వాటి సంకుచిత దృక్పథానికి, అవకాశవాదానికి నిదర్శనం.

నిజానికి సంక్షోభం ప్రారంభమైన తొలిరోజులలో బంగ్లాదేశ్ సమస్య పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారమై వుండవచ్చుగాని, ఆ తర్వాత అది పాకిస్తాన్ సరిహద్దులను దాటి ఇండియాకే కాదు, మొత్తం సభ్యప్రపంచానికే సమస్యగా రూపుదాల్చింది. తూర్పు బెంగాల్ ఎన్నికలలో దాదాపు అన్ని స్థానాలను గెలుచుకున్న అవామీలీగ్‌ను పాకిస్తాన్ అతిక్రూరంగా అణచివేసింది అంతేకాక, స్వపరిపాలన హక్కును కోరడం నేరంగా భావించి తూర్పు బెంగాల్ ప్రజలను కొన్ని లక్షలమందిని పైశాచికంగా వధించింది. నాజీ దురంతాలను కూడా మరపించే విధంగా, వారిని చిత్రహింసలకు గురిచేసింది.

పాకిస్తాన్ దమననీతి ఫలితంగా తొలి దశలో రోజుకు లక్షమంది చొప్పున, ఆతర్వాత రోజుకు కనీసం అరలక్ష చొప్పున తూర్పు బెంగాల్ ప్రజలు ఇండియాకు శరణార్థులుగా వలస రావడం ప్రారంభమైంది. ఇప్పటికి సుమారు 90 లక్షల మంది కాందిశీకులు రాగా, ఇప్పటికీ వారి వలస కొనసాగుతూనే వున్నది.

ఏ దృష్టితో చూచినా ఇది పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారం కాబోదు. దాదాపు కోటిమంది ప్రజలను పొరుగు దేశంలోనికి తరిమివేసిన తర్వాత అది తన ఆంతరంగిక వ్యవహారమని పాకిస్తాన్ వాదించడం ఎంత అర్థరహితమో, దాన్ని ఇతర దేశాలు సమర్థించడం కూడా అంతే అర్థరహితం.

ప్రపంచం బ్యాంకి వేసిన అంచనా ప్రకారం బంగ్లాదేశ్ శరణార్థుల పోషణకు ఏడాదికి 525 కోట్ల రూపాయలు అవసరం. ప్రపంచ దేశాలు ఏ కొద్దిగానో సహాయం చేసినా అత్యధిక భారం ఇండియాపైనే పడక తప్పదు. శాశ్వతంగా ఈ భారాన్ని ఇండియా వహించగలగడం కూడా అసాధ్యం.

శరణార్థులు ఎప్పటికైనా స్వదేశానికి వెళ్ళవలసినవారే. అయితే వారు ఏ కారణాల వల్ల స్వదేశాన్ని విడిచిరావడం జరిగిందో ఆ కారణాలను తొలగించనంతవరకు వారు స్వదేశానికి తిరిగివెళ్ళడం జరగదు. ఆ కారణాలను తొలగించాలని, ఇందుకు ప్రపంచ దేశాలు పాకిస్తాన్‌పై ఒత్తిడి తీసుకురావాలని ఇండియా కోరుతున్నది. బంగ్లాదేశ్ సమస్యలో ఇండియాకు గల ప్రమేయం ఇంతవరకే.

దీన్ని పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడంగా అమెరికావంటి పాశ్చాత్య దేశాలవలె కొన్ని అలీన దేశాలు కూడా భావించడం తీవ్రంగా ఖండించదగింది. ఇండియా విదేశాంగ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్ మొన్న అలీన దేశాల ప్రతినిధుల సమావేశంలో చెప్పినట్టు దక్షిణాఫ్రికాలోని ఆఫ్రికన్‌ల ప్రాథమిక స్వత్వాల సమస్య ఏ విధంగా అంతర్జాతీయ బాధ్యత అయిందో, బంగ్లాదేశ్‌లో ప్రజల హక్కులను సమరించడం కూడా అదే విధంగా ప్రపంచ దేశాల బాధ్యత అవుతుంది మరొక విధంగా భావించడం అలీన దేశాలు తమ బాధ్యతనుంచి తప్పించుకొనడమే కాగలదు. చివరకు సంయుక్త ప్రకటనలో బంగ్లాదేశ్ ప్రసక్తి వుండరాదనే అవి తీర్మానిస్తే అట్టి ప్రకటననుంచి ఇండియా ఉపసంహరించుకొనడమే మంచిది.

మాజీ రాజుల ప్రత్యేక హక్కుల రద్దు

ఈ ఏడాదే సంభవమని శ్రీ స్వర్ణసింగ్ వెల్లడి

లూధియానా, సెప్టెంబరు 18— మాజీ సంస్థానాధీశుల ప్రత్యేక హక్కులను ఈ ఏడాదే రద్దుకాగలవని ఈ మేరకు శీతాకాలం లోకసభ సమావేశంలో బిల్లును ప్రవేశపెట్టడం జరుగుతుందని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణసింగ్ ఇక్కడ జరుగుతున్న వంజాబ్ రాజకీయ మహాసభలో నిన్న రాత్రి అన్నారు.

సోవరిజంకి సాధించే మార్గంలో ప్రతి బంధకాలను తొలగించడానికి ఇంకా పెక్కు రాజ్యాంగ సవరణలు జరుగవచ్చునని కూడా ఆయన అన్నారు.

పాక్ సైన్యంనుంచి రజాకార్ల పిష్కరణ

కృష్ణనగర్, సెప్టెంబర్ 18—బంగ్లాదేశ్‌లో స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలలోగల పాకిస్తాని సైన్యంనుంచి పెద్ద ఎత్తున రజాకార్లు విష్కరించడంతో సైన్యానికి సమస్య ఏర్పడింది.

సరిహద్దుల అవతలనుంచి అందుతున్న వర్తమానం ప్రకారం ఇటువంటి విష్కరణ మొన్న కుష్టియా జిల్లాలో జరిగింది.

ఫ్రెంచి పోలీస్ త్రాగి మరణించినవారి సంఖ్య 55 కు పెరుగుదల

బొంబాయి, సెప్టెంబర్ 18— ఫ్రెంచి పోలీస్ త్రాగినవారిలో మరో నలుగురు వ్యక్తుల మరణంతో మరణించినవారి సంఖ్య 55 కు పెరిగింది.

ఇక్కడికి నూరు కిలోమీటర్ల దూరంలో వున్న కొల్లా జిల్లాలోని బోపిరి గ్రామంలో ఫ్రెంచి పోలీస్ త్రాగి కొంతమంది మరణించిన సంగతి పాఠకులకు విదితమే.

దియాన్ అనువర్తికి చేర్చిన 45 మందిలో నలుగురు స్త్రీలు వున్నారు. అనువర్తికి తీసుకొచ్చినవెంటనే ఒక వ్యక్తి మరణించాడు మరోనలుగురు తరువాతచనిపోయారు. నలభైమందికి చికిత్స చేస్తున్నారు. ముగ్గురి స్థితి ప్రమాదకరంగా వున్నది.

ప్రముఖ జర్నలిస్టు శ్రీ కె. గోపాలస్వామి మరణం

బొంబాయి, సెప్టెంబరు 18— ప్రముఖ జర్నలిస్టు శ్రీ కె. గోపాలస్వామి మొన్న సాయంత్రం ఇక్కడ మరణించారు. ఆయన వయస్సు 71 సంవత్సరాలు.

ఈయన టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికకు సంపాదకులుగా చాలాకాలం పని చేశారు.

బంగ్లాదేశ్ సమస్య — వివిధ దేశాల విచిత్ర వైఖరులు

బంగ్లాదేశ్ విషాదోదంతం స్వేచ్ఛాభావం, ప్రజాస్వామ్యంముందు నియంతల మొరటుతనం ఆగలేదని మరొకసారి స్పష్టంచేసింది.

ప్రపంచ రాజ్యాలు ఇది ఒక దేశం అంతరంగిక సమస్య అన్నభావంతో మౌనం వహించినందున లక్షలాది ప్రజలు చిత్రవధ చేయబడుతున్నారు. లక్షలాది ప్రజానీకం తమ గృహాలనుంచి తరిమివేయబడుతున్నారు.

ఇంతమాత్రాన పాకిస్తాన్ ప్రభుత్వం ఆనందం చెందిదానికి వీలులేదు. కేవలం మతమే ఒక జాతి సమైక్యానికి ప్రాతిపదిక కాదగునన్న వాదం ఈ దెబ్బతో పటాపంచలై పోయింది. పాకిస్తాన్ సుస్థిరమైన పునాదిపై నిలిచింది అని భావించే పాశ్చాత్య రాజ్యాల దురభిప్రాయంకూడా పాకిస్తాన్‌లోని అంతర్యుద్ధంతో పటాపంచలై పోయింది. అయితే ఈదీర్ఘకాలిక ప్రయోజనాలవల్ల అక్కడ మూకుమ్మడి హత్యకు గురిఅవుతున్న అమాయకులకు ఒరిగేదేమిటి?

రాజ్యాంగబద్ధంగా రాష్ట్ర స్వపరిపాలనను సంపాదించుకొనడానికి శాంతియుతమైన ఆందోళనను పాక్ పాలకులు పెడచెవిని పెటి, తమ నాయకులను అవమానించి, అరెస్టుచేసి వధించిన తరువాత బంగ్లాదేశ్‌లోని అత్యధిక సంఖ్యాక ప్రజలు పాక్ ప్రభుత్వంపై సాయుధ తిరుగుబాటు లేవదీశారు. ఇది ఇటీవలి చరిత్రలో అపూర్వం.

మొత్తం పాకిస్తాన్ జనాభాలో తూర్పు పాకిస్తానీయులు 54 శాతం వుంటారు. వారు తమకు తాముగా తిరుగుబాటు లేవదీశారన్న విషయాన్ని ఎవ్వరూ కాదనలేరు. తూర్పు పాకిస్తాన్ లో తాను స్థానీయ దళిచిన కీలుబొమ్మ పౌర ప్రభుత్వంలో అవామీలీగ్ సభ్యులు కొద్దిమందైనా చేరడానికి నిరాకరించడమే ఇందుకు నిదర్శనం.

ఇది యిలా వుండగా, సైనిక ప్రభుత్వం తనం కట్ట తానుజరిపిన ఎన్నికలలోనే అవామీలీగ్ అఖండ విజయం సాధించడం దానికి మరింతగా నైతిక బలాన్ని కూడుస్తున్నది. షేక్ ముజిబుర్ రెహమాన్ స్వయంకల్పిత సమ్మతి పథకం ప్రాతిపదికగా ఎన్నికలలో పాల్గొన్న అవామీలీగ్ పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీలో మొత్తం వున్న మూడు వందల స్థానాలలో తూర్పు బెంగాల్‌కు కేటాయించిన 162 స్థానాలలో 160 స్థానాలను చెలరేగుకున్నది. అసెంబ్లీ సమావేశాన్ని జరపడానికి యాహ్యాఖాన్ నిరాకరించిన ఫలితంగానే సహాయ నిరాకరణోద్యమానికి ముజిబుర్ రెహమాన్ పిలుపు నివ్వవలసి తరువాత అంతర్యుద్ధం ప్రారంభంకావడం జరిగినదని ఈ సందర్భంలో జ్ఞాపకం పెట్టుకోవాలి.

ఈవిధంగా న్యాయం తూర్పు బెంగాల్ ప్రజల వైపే వున్నదని మనం గుర్తించాలి. అయినా, ఈ సమస్య పాకిస్తాన్ ఆంతరంగిక సమస్య అన్న భావంతో ప్రపంచ రాజ్యాలు మిన్నకున్నాయి ఇది కేవలం శాంతిభద్రతల సమస్యఅనికూడా అని భావించాయి. కాని, శాంతిభద్రతల రక్షణకు తూర్పు పాకిస్తాన్‌లో 80 వేల సైన్యం అవసరమా? అన్న సమస్య ఈ ప్రపంచ రాజ్యాలకు పట్టలేదు.

ప్రజాస్వామిక మానవ హక్కులను, ప్రజాస్వామిక సంస్థలను గౌరవించే దేశాలు బంగ్లాదేశ్‌ను గుర్తించక తప్పదు. అయితే ప్రపంచ సంస్థ దృష్టిలో అప్పటికి సత్యత్వం వున్న దేశం ప్రాదేశిక సమగ్రత అక్షింతలిటంటె ముఖ్యం, అందువల్ల స్వతంత్ర బంగ్లాదేశ్‌కు ప్రపంచ దేశాలను నుంచి పూర్తి సహాయం రావడం కష్టం. అయితే, కడచిన ఏడు సంవత్సరాలుగా తూర్పు పాకిస్తాన్‌ను పాక్ పాలకులు చలన ప్రాంతంవలె దోచుకొన్నారు. ఎన్నికల తరువాత వారు అవామీలీగ్‌ను నిర్లక్ష్యం చేయడం, పాకిస్తాన్ సైనికుల హింసాకాండం

శ్రీ
ఆర్. వి. ఆర్.
చంద్రశేఖరరావు

వైనా ప్రపంచ రాజ్యాలు ముఖ్యంగా అగ్రరాజ్యాలు గట్టిగా ఖండించి వుండవలసింది. ఏజాతికి పాకిస్తాన్‌ను అదుపులో పెట్టగలిగిన స్థితిలో ఈ రాజ్యాలు వున్నాయి కాని, అవి ఈ పని చేయకపోగా, పాకిస్తాన్ చేస్తున్న దురాగతాలను అమోదించి పూరుకున్నాయి.

పాకిస్తాన్‌ను బ్రిటన్ సమర్థిస్తే ఈ దేశంలో ఎవరు ఆశ్చర్యపడరు గాని, పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం చేస్తున్న అమెరికా ప్రభుత్వానికి ఆశ్చర్యం కలిగిస్తున్నది. ఇది పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారమని చెప్పడానికి అమెరికా విదేశాంగ శాఖ ఎంతమాత్రం వెనుదీయలేదు.

రష్యా వైఖరి

రష్యన్‌లు మాత్రం ఈ సమస్య పట్ల కొంత ఆందోళనను ప్రకటించారు. ఈ సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని కనుగొనాలని కోసిగిన్ మొదట్లో యాహ్యాఖాన్‌కు చెప్పారు. ఆ తరువాత రష్యావారి ఆందోళన కూడా తగ్గింది. లేదంటున్నప్పటికీ, పాకిస్తాన్‌కు రష్యా వారి సప్లయిలు కొనసాగుతూనే వున్నాయని తెలుస్తున్నది. పాకిస్తాన్‌ను ఏకాకి చేయడం రష్యాకుకూడా యిష్టంలేదు. ఎందువల్ల నంటే, పాకిస్తాన్ చైనావలో పడడం రష్యావారికి కూడా యిష్టంలేదు.

ఇక చైనా వైఖరి, పాకిస్తాన్‌ను చైనా సమర్థించడం "విప్లవాత్మక విధానాలకే" విరుద్ధం. ఇందుకు పెక్కు కారణాలను చెప్పవచ్చు. మొదటిది— ఇండియావల్ల దాని వ్యతిరేకత. అవామీలీగ్ నాయకత్వంలో స్వతంత్ర బంగ్లాదేశ్ అవతరణ అంటే అది ఇండియాకు అనుకూలంగా వుంటుంది. రెండవది— పరిస్థితులు ఏ విధంగా మారినా, నాటినుంచి ప్రయోజనాల పొందడమనేది పీకింగ్ విధానమనే అభిప్రాయం ఒకటి వున్నది.

బంగ్లాదేశ్‌లో తమ అనుకూలురైన నధాసానీ అనుచరులు ఇప్పటి బూట్టువా నాయకత్వంలో పైచేయి సాధించవచ్చునని కూడా పీకింగ్ ఆశించి వుండవచ్చు.

పోతే, వియ్టనామీయా రాజ్యాం వైఖరి ఈ విషయంలో మరింత విరాళాపహంగా వున్నది. టర్కీ, ఇరాన్ వంటి దేశాలు ఎప్పుడూ పాకిస్తాన్‌నే సమర్థిస్తూ వుంటాయి. కాని, అరబ్ రాజ్యాలు, ముఖ్యంగా వాటిలో తీవ్రవాద ప్రేరితమైనవి, చూస్తూ వూరుకొనడమే శోచనీయం. కాని, ఇది ఆశ్చర్యం కాదని చాలా మంది అంటున్నారనుకోండి. ఇస్లామిక్ రక్త సంబంధాల ముందు వాటి విప్లవవాదం నశించిపోయివుంటుంది. ఈతీరు వైఖరి మరింత శోచనీయంగా వున్నది. బంగ్లాదేశ్ సమస్యను వివరించడానికి వెళ్ళిన జయప్రకాశ్ నారాయణ్‌వంటి ప్రముఖులకి ప్రెసిడెంట్ సాదత్ ఇంటర్వ్యూ కూడా యివ్వలేదు కాగా, వియ్టనామీయా సమస్యలలో అరిబ్‌లను చీటికీమాటికీ సమ్మంచేముందు ఇండియా ప్రభుత్వం ఈ వ్యవహారాలన్నింటిని దృష్టిలో పెట్టుకోవాలి.

గుర్తింపు సమస్య

ఇక బంగ్లాదేశ్ గుర్తింపు సమస్య. ఈ సందర్భంలో అంతర్జాతీయ న్యాయశాస్త్రాన్నికూడా దృష్టిలో పెట్టుకోవాలి. ఈ విషయంలో అది కొంచెం కఠినంగానే వుంటుంది. ఒక దేశంలో అంతర్యుద్ధం జరుగుతున్నపుడు కొత్త ప్రభుత్వాన్ని గుర్తించడం విషయంలో విదేశాలు ఆకొత్త ప్రభుత్వం భద్రంగా, శాశ్వతంగా పాదుకొనడం జరిగిందా? లేక, ఈలక్ష్య సాధకుఅది కేవలం ప్రయత్నమాత్రమే చేస్తున్నదా? అన్న విషయాన్ని పరిశీలించాలని "ఇంటర్నేషనల్ లా"లో పేర్కొనబడింది.

ఈ దృష్టితో చూచినప్పుడు బంగ్లాదేశ్ ఈ లక్ష్యాన్ని సాధించలేదు. అయితే, ఈ సందర్భంలో ఒక్కొక్క దేశం ఒక్కొక్క వైఖరిని అవలంబిస్తుంది. కొత్త ప్రభుత్వం అదీనంలో కొంత భూమి వుంటే చాలు. కొన్నిదేశాలు దాన్ని గుర్తించిన సందర్భాలు వున్నాయి. అందువల్ల, ఇలాంటి సందర్భాలలో ముఖ్య రాజ్యాలు అప్రభుత్వాన్ని గుర్తించడంపై అంతా ఆధారపడి వుంటుంది ఇందుకు ఉదాహరణగా పెనామాకు అమెరికా పరిగణనను పేర్కొనవచ్చు. అమెరికా, కొలంబియాల మధ్య యుద్ధం జరుగుతున్నప్పుడు అమెరికా కొలంబియాలో భాగమైన పెనామా వేరుపడగానే దాన్నిగుర్తించింది. పెనామాకు వారు సహాయం చేశారు కూడా. అందువల్ల, బంగ్లాదేశ్‌ను గుర్తించడం అవసరమే. అలాగే, ముందే పేర్కొన్నట్లు ఈ విషయంలో అగ్రరాజ్యాల మౌనంగా వుండడంవల్ల ఇండియా పరిస్థితి దుర్బలంగా వున్నది.

బంగ్లాదేశ్‌ను ఇండియా గుర్తించినంత మాత్రాన చాలదు. పాకిస్తాన్‌తో పోరాటానికి అది సిద్ధంగా వున్నదా? అప్పుడు చైనా కూడా ఆ యుద్ధంలో దిగాలని చెప్పడానికి వీలులేదు. ఇందుకు ఇండియా సిద్ధంగా వున్నదా అన్నదే ప్రశ్న.

ఐదు రోజులలో 213 మంది పాకిస్తాన్ సైనికుల హతం

బంగ్లాదేశ్‌లో స్వాతంత్ర్య యోధుల సంకుల సమరం

అగర్తలా, సెప్టెంబరు 18— ఈ నెల 11 వ తేదీన ఫెని ప్రాంతంలో ముక్తివాహినికి, చెందిన స్వాతంత్ర్య యోధులకు, పాకిస్తానీ సైనికులకు అరు గంటలపాటు జరిగిన సంకుల సమరంలో పాకిస్తాన్ సైన్యానికి చెందిన మేజర్‌తో సహా మొత్తంమీద 58మంది సైనికులు విహితులైనట్టు విన్న ఇక్కడకు అలస్యంగా అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

పాకిస్తాన్ ప్రభుత్వం అదనపు సైన్యాన్ని కొమిల్లా నుంచి అయిదు హెలికాప్టర్లలో దించింది.

బుల్నా జిల్లా హరినగర్ ప్రాంతంలో పాకిస్తానీ సైనికులకు చెందిన పదవపై గెరిల్లాల ఇటీవల దాడులను విసరిన ఫలితంగా ఇరువురు సైనికులు మరణించినట్టు, ఆ పదవ ముగినట్టు కూడా తెలుస్తున్నది.

కడచిన అయిదు రోజులలో స్వాతంత్ర్యయోధులు 213 మంది పాకిస్తాన్ సైనికులను, 60 మంది రజాకార్లను చంపివేసినట్టు, 80 మంది రజాకార్లను గాయపర్చినట్టు కూడా తెలుస్తున్నది.

"బంగ్లాదేశ్‌ను గుర్తించి సైనిక సహాయం చేయాలి"

యుద్ధ నివారణకు ఇదే ఏకైక మార్గమని శ్రీ బలరాజ్ మధోక్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18— ఇక ఎట్టి ఆలస్యం చేయకుండా బంగ్లాదేశ్‌ను గుర్తించవలసిందిగా, పశ్చిమ పాకిస్తాన్ సైనిక శక్తిని ఎదుర్కొనడానికి వీలుగా అవసరమైన సైనిక సహాయం చేయాలని జనసంఘం నాయకుడు శ్రీ బలరాజ్ మధోక్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

విదేశవ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణసింగ్‌కు ఒకలేఖ వ్రాసు బంగ్లాదేశ్‌ను గుర్తించినట్లయితే పశ్చిమరంగంలో పాకిస్తానీయ శక్తిహీనం చేయవచ్చునని కూడా ఆయన అన్నారు.

తూర్పుబెంగాల్‌లో పాకిస్తాని సైన్యం బరాబరుగా దుర్కార్యాలను కొనసాగించిన పక్షంలో పాకిస్తాన్‌తో ఇండియా యుద్ధం తప్పించుకొనకతప్పదని కూడా జనసంఘ్ నాయకుడు స్పష్టీకరించారు.

యుద్ధం రాకుండా చేయడానికి ఏకైక మార్గం, యుద్ధానికి సిద్ధంగా వుండడం. ఎలకం ప్రకారం ప్రమాదానికి కూడా సిద్ధంకావలసేనని ఆయన వివరించారు.

బంగ్లాదేశ్ పట్ల అగ్రరాజ్యాల వైఖరి

శ్రీ కామరాజ్ విమర్శ

తంజావూరు, సెప్టెంబర్ 18— బంగ్లాదేశ్‌లో లక్షలాది ప్రజలను హత్య చేస్తుండగా అగ్రరాజ్యాలు ఏమి ఎట్టించకొనకుండా వుండడం శోచనీయమని పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ కామరాజ్ విమర్శించారు.

గతరాత్రి ఇక్కడకు సమీపంలోని ఒకకాలేజీలో ప్రసంగిస్తూ అగ్రరాజ్యాలు కావాలంటే బంగ్లాదేశ్ సమస్యను పరిష్కరించగలవని ఆయన అన్నారు.

విద్యాసంస్థలలో అశాంతి గురించి ప్రస్తావిస్తూ, తమ భవిష్యత్తువల్ల విద్యార్థులకుగల భయాందోళనలే దీనికి కారణమని శ్రీ కామరాజ్ చెప్పారు.

కచార్ జిల్లాలో అస్సాం ప్రభుత్వం తీవ్ర చర్యలు

షిలాంగ్, సెప్టెంబరు 18— తూర్పు బెంగాల్ సరిహద్దులలో గల కచార్ జిల్లాలో పాకిస్తాని సైనిక విధ్వంసకులు చురుకుగా పని చేస్తున్న ప్రాంతాలలో "తీవ్రమైన దర్యాప్తు" జరపడానికి అస్సాం ప్రభుత్వం యోచిస్తున్నది.

ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ మహేంద్రమోహన్ చౌధురి నిన్న ఇక్కడ విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

కరీంగంజ్ ప్రాంతంలో బుధవారంనాడు ప్రయాణీకుల బస్సును ప్రేల్చివేసిన దుండగులు పట్టుకొనడానికి ప్రయత్నాలు చురుకుగా జరుగుతున్నవని ఆయన చెప్పారు.

లూనోఖోడ్ చంద్రోపరితలంపై పదికిలో మీటర్ల మేరకు సంచారం

మాస్కో, సెప్టెంబర్ 18— చంద్రోపరితలంపై లూనోఖోడ్ కడచిన పది నెలల నుంచి ఇప్పటి వరకు పదికిలోమీటర్లమేరకు ప్రయాణం చేసినట్టు టాస్ నిన్న ప్రకటించింది.

సోవియెట్ యూనియన్ రిమోట్ కంట్రోల్ (భూమిమీద నుంచే పరికరాల సహాయంతో అదుపులో వుంచే పద్ధతి)తో కడచిన సంవత్సరం నవంబరు 17 వ తేదీన ప్రయోగించింది.

స్వయంచోదితమైన ఈ శకటానికిభూమి మీద నుంచి సంకేతాలతో ఆజ్ఞలు లభిస్తాయి.

చంద్రోపరితలంపై లూనోఖోడ్ మూడు నెలలు మాత్రమే పనిచేయగలదని అంచనా వేశారు గాని ఆ అంచనానుమించి ఏడు నెలలు గడచినా ఇంకా చక్కగా పనిచేస్తున్నది.

బెంగాల్‌లో శాంతి, భద్రతల శరణార్థుల సమస్యలు

గవర్నరు అధ్యక్షతన ఉన్నతస్థాయి చర్చలు

కలకత్తా, సెప్టెంబర్ 18— శాంతిభద్రతలకు, శరణార్థులుల సహాయ కార్యక్రమాలకు సంబంధించి రాష్ట్రం ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలను గురించి చర్చించడానికి పశ్చిమ బెంగాల్ గవర్నరు శ్రీ ఎ. ఎల్. దియాస్ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం నిన్న ఇక్కడ జరిగింది.

ఈ సమావేశంలో సీనియర్ అధికారులు డివిజనల్ కమిషనర్, 24 పరగణాలు, హౌరా, నాడియా, ముర్షిదాబాద్ జిల్లాల మేజిస్ట్రేట్స్, పోలీసు సూపరింటెండెంట్స్ పాల్గొన్నారు.

వరద పరిస్థితి, 10 అంశాల ఆర్థిక పునర్నిర్మాణ కార్యక్రమం ప్రాధాన్యత గల చిన్న తరహా ఇరిగేషన్ ప్రాజెక్టుల, అభివృద్ధి ప్రణాళికలు, భూ సంస్కరణల అమలు సమస్యలు కూడా ఆ సమావేశంలో చర్చించారు.

ఓఖాయితీ, విస్తాక్షికతతో కూడిన సరిపాలన కొనసాగేటట్లు తమ శక్తికొలది కృషి చేయవలసిందని సీనియర్ అధికారులను, ప్రత్యేకించి జిల్లా అధికారులను గవర్నరు కోరారు. లోగడ ఆ మోదం పొందిన, అమలుజరుపుతున్న ప్రణాళికా పథకాల ప్రాతిపదికపై జిల్లా ప్రణాళికలను రూపొందించాలని అభివృద్ధి శాఖను గవర్నరు కోరారు. చేపట్టిన కార్యక్రమాన్ని ప్రజలకు తెలియజేయడానికి ఇది అవసరమన్నారు.

శాంతిభద్రతల పరిస్థితికి సంబంధించి సంతృప్తి వరకు, పరిస్థితి సంతృప్తికరంగా మెరుగౌతున్నదని, అయితే విధూ కొనసాగింపు అవసరమని మేజిస్ట్రేట్లు, పోలీసుసూపరింటెండెంట్లు తెలియజేశారు. కొన్ని ప్రాంతాలలో పోలీసు బలాన్ని పటిష్టం చేయాలని వారుభావించారు.

పోలీసులకు ఎక్కువ ఇండ్ల వసతి కల్పించడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని గవర్నరు చెప్పారు. పోలీసు శాఖను ఆధునికీకరణ చేసే పథకాన్ని అమలు జరపాలని. ఇందుకోసం 50 అక్షల రూపాయలు కేటాయించినట్టు ఆయన చెప్పారు.

బంగ్లాదేశ్ శరణార్థుల శిబిరాల నిర్వహణను కట్టుదిట్టంచేసే ప్రతిపాదనను కూడా శ్రీ దియాస్ అమోదించారు.

ఇటీవల వచ్చిన వరదలవల్ల జరిగిన నష్టాన్ని గురించి జిల్లా అధికారులు తెలియజేశారు. సహాయక కార్యక్రమాలకు అదనపు సహాయం చేయవలసిందని కేంద్రప్రభుత్వాన్ని కోరాలని ఆ సమావేశంలో నిర్ణయించారు.

దౌర్జన్య సంఘటనలో ఆరుగురి మరణం

నగరంలోను, 24 పరగణాల జిల్లాలోను వివిధ ప్రాంతాలలో జరిగిన విన్న సంఘటనలో ఆరుగురు మరణించారు. ఆరుగురు పోలీసులతోసహా కనీసం ఏడుగురు గాయపడ్డారు.

ముగ్గురు నగరంలో చనిపోగా, మరిద్దరు 24 పరగణాల జిల్లాలో చనిపోయారు.

మూడు కాళ్ళ కోడి

సూరత్, సెప్టెంబర్ 18— సూరత్‌లోని ప్రభుత్వ కోళ్ళ పెంపకం కేంద్రంలోని "వైట్ లెగ్ హారన్" కోడిగ్రుడ్డునుంచి కొలిచి రోజుల క్రితం మూడు కాళ్ళ కోడి బయటకు వచ్చింది.

అందిన సమాచారం ప్రకారం మూడు కాళ్ళ కోడి పుట్టడం ఇదే మొదటిసారి.

ఈ కోడి ప్రాణాలను కాపాడడానికి కేంద్రం బహు జాగ్రత్త తీసుకొంటున్నది.

శ్రీ ధోతే ఆరోగ్య పరిస్థితి

నాగపూర్, సెప్టెంబరు 18— మహారాష్ట్ర రాజ్య సంస్కరణ సమితి నాయకుడు శ్రీ జె. బి. ధోతే ఆరోగ్య పరిస్థితి కొద్దిపాటి కోలుకున్నదని తెలుస్తున్నది.

ఇటీవల ఇక్కడ జరిగిన పోలీసులకాల్పులను గురించి న్యాయ విచారణ జరగాలని కోరుతూ శ్రీ ధోతే అమరణ నిరాహార దీక్ష ప్రారంభించి నేటికి పదవ రోజు.

ముఖ్యమంత్రి శ్రీ నాయక్ రాజీనామా చెయ్యాలని లేదా విచారణకు చెందిన 8 జిల్లాలో రాష్ట్రపతి పాలన విధించాలని కూడా శ్రీ ధోతే కోరుతున్నారు.

"మహారాష్ట్ర కోకిల" శ్రీ శంకర్రావు సర్మాయక్ మరణం

కొల్హాపూర్, సెప్టెంబర్ 18— ప్రఖ్యాత మరాఠీ రంగస్థల నటుడు, గాయకుడు శ్రీ శంకర్రావు సర్మాయక్ గుండెపోటువల్ల మరణించారు. "మహారాష్ట్ర కోకిల" అని పిలువబడే శ్రీ శంకర్రావు వయస్సు 78 సంవత్సరాలు. ఆయనకు ఒక కొడుకు, ఒక కుమార్తె వున్నారు.

గోమతికి ఉధృతంగా వరదలు

అనేకచోట్ల గండ్లు

లక్నో, సెప్టెంబర్ 18— సుల్తాన్‌పూర్ జౌన్‌పూర్ జిల్లాలో ఒకప్రక్క గోమతి ఉధృతంగాప్రవహిస్తుండగా, ఉత్తరప్రదేశ్‌లో తక్కినచోటలు తగుముఖం పట్టాయని ఇక్కడికి అందుతున్న అధికార వార్తలను బట్టి తెలుస్తున్నది.

ఇటీవల ఇక్కడ జరిగిన పోలీసులకాల్పులను గురించి న్యాయ విచారణ జరగాలని కోరుతూ శ్రీ ధోతే అమరణ నిరాహార దీక్ష ప్రారంభించి నేటికి పదవ రోజు.

ముఖ్యమంత్రి శ్రీ నాయక్ రాజీనామా చెయ్యాలని లేదా విచారణకు చెందిన 8 జిల్లాలో రాష్ట్రపతి పాలన విధించాలని కూడా శ్రీ ధోతే కోరుతున్నారు.

లక్నో, సెప్టెంబర్ 18— సుల్తాన్‌పూర్ జౌన్‌పూర్ జిల్లాలో ఒకప్రక్క గోమతి ఉధృతంగాప్రవహిస్తుండగా, ఉత్తరప్రదేశ్‌లో తక్కినచోటలు తగుముఖం పట్టాయని ఇక్కడికి అందుతున్న అధికార వార్తలను బట్టి తెలుస్తున్నది.

బల్లియాదగ్గర పరిస్థితి ఇంకా ప్రమాదకరంగా వున్నది. అనేకచోట్ల గండ్లుపడాయి. బిర్లావద్ద 1.6 కిలోమీటర్ల వెడల్పున గండి పడింది. తుర్తిపూర్ - శ్రీనగర్ కరకట్టకు 1.3 కిలోమీటర్ల వెడల్పున గండిపడింది.

ఈ గండ్లగుండా ఉధృతంగా వరదనీరు ప్రవహిస్తున్నందువల్ల బల్లియా - నారియా కట్టకు తీవ్రప్రమాదం ఏర్పడింది.

వరద నీటిలో మునిగివున్న పోలీస్ స్టేషన్

లక్నో, సెప్టెంబర్ 18— బైరియాలోని పోలీస్ స్టేషన్ మోకాలిలోతు నీటిలో మునిగి వున్నది. జిల్లాలో రోడ్డు సంబంధాలు తెగిపోయాయి.

తుర్తిపూర్-శ్రీనగర్‌వద్ద తెగిపోయిన గండికి సైనికులు రక్షణ చర్యలు తీసుకొంటున్నారు. బాంద్‌పూర్‌వద్ద గండినుంచి పారుతున్న నీరువల్ల మూడు పట్టణాలకు దెబ్బతగిలింది.

ఏమైనా ఘాగ్రా, గంగానదులు తగ్గుముఖం పట్టాయి. వారణాసివద్ద గంగానది నీటిమట్టం ప్రమాద స్థాయికి ఒక మీటరు దిగువన వున్నది.

ఘగ్రానదికి

ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధం

లోక వంచనకు యాహ్యా వేస్తున్న కొత్త ఎత్తుగడలు

స్థూలంగా వారం రోజుల క్రితం పాకిస్తాన్‌కు సహాయం చేయడం విషయంపై అమెరికా సెనేటులో చర్చకు వచ్చినప్పుడు, సెనేటు సభ్యులు అనేకమంది పాకిస్తాన్‌కు ఎటువంటి సహాయం చేయడానికి వీలు లేదని గట్టిగా వాదించారు. దాని పర్యవసానమే తూర్పు బెంగాల్‌లో పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ యహ్యాఖాన్, బంగ్లాదేశ్‌లో జరిగే మారణహోమానికి. మానవ హత్యలకు మూలకారకుడైన జనరల్ టిక్కాఖాన్‌ను మిలిటరీ ఆధిపత్యంనుంచి తొలగించి డాక్టరు అబ్దుల్ మోతలెబ్ మాలిక్‌ను గవర్నరుగా నియమించడంలోగల అంతర్యం.

ఇప్పటివరకు తూర్పుబెంగాల్‌లో జనరల్ టిక్కాఖాన్ వహిస్తున్న అధ్యక్షాన్ని, ఇక నుంచి సివిలు గవర్నరు పేరుతో నియమితుడైన డాక్టరు మాలిక్ బంగ్లాదేశ్‌లోని పాకిస్తాన్ సైన్యానికి అధిపత్యం వహిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ అమీర్ అబ్దుల్లాఖాన్ నియాజీ అనే ఈ ఇరువురు వహిస్తూఉంటారు. అయితే బంగ్లాదేశ్‌లో మార్షల్ లా మాత్రం యథాతథంగానే ఉంటుంది, దానితోపాటు గవర్నరు మాలిక్ మంత్రివర్గంకూడా యాహ్యాఖాన్ చెప్పుచేతలలోనే మెలగుతూ ఉంటుందన్న విషయం మరచిపోకూడదు.

రాజకీయ పదాల మార్పిడి జరిగినంత మాత్రం చేత, రాజకీయాలన్నీ ఒక్కసారిగా మారిపోయాయని ఊహించడం పొరపాటు. వ్యక్తులు మారినా, పదవులు మారినా తూర్పు బెంగాల్‌లో మాత్రం మిలిటరీ పరిపాలన కొనసాగుతూనే వుంటున్నది. మిలిటరీ పరిపాలన అంటేనే తుపాకీ గుండ్లతో పరిపాలించడం దీనిలో తేడా ఏమీలేదు.

జనరల్ యాహ్యాఖాన్ తూర్పుబెంగాల్‌లో చేసిన ఈ మార్పులకు ఒక ప్రధానమైన కారణంవుంది. అమెరికా కాంగ్రెసులో పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా వచ్చిన ఆందోళనలో రెండు విషయాలు సెనేటు సభ్యులు అమెరికా ప్రెసిడెంటు నిక్సన్ ఎదుట పెట్టాడు. తూర్పు బెంగాల్‌లో వెంటనే మిలిటరీ పరిపాలనకు స్వస్తిచెప్పించి సివిలు పరిపాలనను ప్రవేశపెట్టాలి.

అమెరికా సహాయం పాకిస్తాన్‌కు అందించేలాగా, తూర్పుబెంగాల్‌నుంచి వెళ్ళిపోయిన శరణార్థులు తిరిగి తమదేశం చేరేటట్టుచూడాలి. ఈ రెండు విషయాలను గురించి కాంగ్రెసీయులు ప్రెసిడెంటు నిక్సన్ తిరిగి తమకు తెలియజేయాలని పట్టుబట్టారు. వైట్ హౌస్ పత్రికా కార్యదర్శి కెన్నెడీ ఈ సందర్భంలో పత్రికాలందరకు బంగ్లాదేశ్‌లోని నిజ పరిస్థితులను వెల్లడించడం జరిగింది. దీనిపై పాకిస్తాన్ అధ్యక్షుడు, తూర్పు బెంగాల్‌కు శరణార్థులు తిరుగుముఖం పట్టారని, బంగ్లాదేశ్ సివిల్ పరిపాలన నెలకొల్పడం జరిగిందనికి ప్రపంచానికి చాటడానికి. ఈ ప్రయత్నమంతా చేశాడు.

పాక్ అధ్యక్షుని ప్రకటన ఎంతవరకు నిజమో తెలుసుకొనడానికి, నిక్సన్ తరపున అమెరికా ప్రభుత్వ అనిసెంటు సెక్రటరీ ఇండియా, పాకిస్తాన్‌లు దర్శించారు. ఆయన కలకత్తాలో ఆగి,అక్కడి నుంచి ఢాకావెళ్ళి అక్కడి కొద్ది గంటలు గడిపి, అక్కడి నుంచి ఢిల్లీవచ్చి తర్వాత ఇస్లామాబాద్ వెళ్ళారు. విడాకికి షేక్ ముజిబుర్ రహమాన్ విచారణను యాహ్యాఖాన్ వాయిదా వేయడానికి కూడా ఇదే ప్రధాన కారణం. దీనివల్ల దేశంలో ఉద్రిక్త పరిస్థితులను తగ్గించవచ్చునని ఆశించారు.

పైన పేర్కొన్న పరిణితుల మూలంగా, యాహ్యాఖాన్‌కు తూర్పు బెంగాలునుండి టిక్కాఖాన్‌ను తప్పించక తప్పిందికాదు. వారం రోజులలో తూర్పు బెంగాల్ పరిస్థితులను అదుపులోకి తీసుకొనిరాగలనని దాదాపుగా పరికి మానవ హత్యకు పూనుకొన్న టిక్కాఖాన్ ఓడిపోవడమేగాక అతని ఆధ్యక్షం క్రిందనున్న మిలిటరీ కూడా ఓటమిని ఎదుర్కొనక తప్పలేదు.

పైగా తూర్పు బెంగాల్‌లో వచ్చిన ఈ పరిపాలనా మార్పులకు మరొక కారణం మూలంగా పశ్చిమ పాకిస్తాన్ ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి చెలరేగడం కూడా తూర్పు బెంగాల్ పరిపాలనలో మార్పులకు దారితీశాయి.

దీనికితోడు పశ్చిమ పాకిస్తాన్‌లో లోగడ జరిగిన ఎన్నికలలో అధిక స్థానాలు సంపాదించిన భుట్టో యాహ్యాఖాన్‌ను బెదిరించసాగాడు. అయూబ్‌ఖాన్ పతనం నుంచి నేటివరకు జరిగిన అనేక సంఘటనలను ఉదహరిస్తూ "విత్రియల్" అనే పేరుతో భుట్టో వ్రాసిన పుస్తకం యాహ్యాఖాన్ అగ్రహానికి, ఆందోళనకు కూడా గురి అయింది.

అంతేగాక, పశ్చిమ పాకిస్తాన్ సైన్యంలో రెండు వర్గాలు ఏర్పడడం. వాటిలో ఒక వర్గం పశ్చిమలపై టిక్కాఖాన్‌ను తూర్పు బెంగాల్ నుంచి రప్పించడం జరిగింది.

అందుచేత పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ యాహ్యాఖాన్ తూర్పు బెంగాలులో జనరల్ టిక్కాఖాన్‌ను తొలగించి, సివిల్ గవర్నరును నియమించడానికి కారణం హృదయ పరివర్తన మాత్రంకాదు. అతని చర్యలలో చిత్తశుద్ధి అంతకన్నా లేదు. యాహ్యాఖాన్ చేసిన ఈ ఎత్తులన్నీ కుతంత్రాలతో కూడుకొని వున్నవే అని గ్రహించడం అవసరం.

శ్రీ గోపరాజు వెంకటానందం



'అంబర చుంబితం'

ఫొటో: బి. మధుసూదనరావు

డాలర్ సంక్షోభం పూర్వాపరాలు

"మగువ రూపు చూస్తేనే మనసు" తెలియదు.

అలాగే దేశదేశాల కరెన్సీల విషయం కూడా.

మనిషికి మంచి, చెడు, ఎలాగో కరెన్సీకి లేదా ఒక దేశపు నాణెమునకు కూడా రెండు ముఖాలు వుంటాయి. అదే బొమ్మా – బొరుసూ!

అందుకనే మనవాళ్ళు "ముఖం అటు త్రిప్పి మాట్లాడకు, ఇటు త్రిప్పి మాట్లాడు" అంటూంటారు. అలాగే అంతర్జాతీయ వినిమయ వీధిలో కూడా ప్రపంచ రాజ్యాలు, ప్రధానంగా పెట్టుబడిదారి దేశాలు తమ తమ ద్రవ్య విలువలను గురించి చర్చలు, శపథములు సాగిస్తున్నాయి. ముఖముఖాలు చూసుకొంటున్నాయి, కాని లోగుట్టు తెలియడం లేదు.

వీటన్నింటికి "బైండాలు"లా పనిచేసినది అమెరికన్ ప్రెసిడెంట్ నిక్సన్ ప్రకటన. అమెరికా కరెన్సీ "డాలర్ విలువ రక్షణకు" కొన్ని చర్యలను తలపెట్టింది అమెరికన్ ప్రభుత్వం. డాలర్ రాజకీయంగానే కాక, ఆర్థికంగా కూడా ఒక సామ్రాజ్య శక్తిగా ప్రపంచ ద్రవ్య వ్యవస్థకు ఏలుబడిగా వుండడంవల్ల, దాని ఎలుకుబడికింద వున్న దేశాలన్నింటా గిగ్గోలు ప్రారంభమైంది.

నిక్సన్‌తలపెట్టిన చర్యలుతోటి యూరప్ పెట్టుబడిదారీదేశాలనేకాక, ఇండియాలాంటి వెనుకబడిన, వర్తమాన దేశాలనుకూడా దెబ్బతీయులవి.

నేటి అంతర్జాతీయ ద్రవ్యవ్యవస్థ. మరొక మాటలో చెప్పాలంటే డాలర్ వ్యవస్థ,దాదాపు పెక్కుదేశాల ఆర్థిక వ్యవస్థలతోవాటు, వాటి కరెన్సీలకూ సంబంధించింది. వాణిజ్యలావాదేవీలు వున్నాయి. అమెరికాలో నిక్సన్ చర్యలవల్ల దేశాలను కోతపడతాయో,రుతలు పెరుగుతాయో— వీటికి అనవసరం. కాని, అమెరికా ఇతరదేశాల నుంచి దిగుమతిచేసుకునే సరకులపైన మాత్రం పదిశాతం సర్ఛార్జీవసూలుతుంది.

అంతకన్నా వర్తమాన దేశాలకు మరింత ఆశనిపాతంలాంటి చర్య-అమెరికాపై ఆర్థిక సహాయంకోసం ఆధారపడిన మనలాంటి దేశాలకు వచ్చే సహాయం కొతపడటం. ఇండియా ఇలా సుమారు రు 170 కోట్లు సహాయం కోల్పోనుంది. ఈ సహాయం దృష్టిలో పెట్టుకొని చేసుకొన్న మన "అభివృద్ధి ప్రణాళికల" అంచనాలు తలక్రిందులవడం అనివార్యం. మన ఎగుమతులపైసర్ ఛార్జీవల్ల సుమారు రు. 30 కోట్లు నష్టపోతాం.

అసలు పరిస్థితి

ఇంతకు, నిక్సన్ "డాలర్ రక్షణ చర్యలకు" దారితీసిన పరిణామాలు హడావుడి పత్రికలలో వచ్చిన వార్తలు చూసినంత హఠాత్తనే అర్థం కావు. ఆయన ప్రకటన పూర్తి పాఠంలో, అమెరికా ఏ పరిస్థితులలో ఈ కరెన్సీ "రక్షణ చర్యలు" తీసుకోవలసి వచ్చింది స్పష్టంగా పేర్కొన్నారు. డాలర్ ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభం, తద్వారా ప్రపంచ కరెన్సీలపై దాని ప్రభావం పిత్రూపం మనకు నాణ్యంగా కన్పిస్తుంది. నిక్సన్ యిలా చెప్పారు:

"యుద్ధం మూలంగా ఏర్పడిన కృత్రిమ సంపద, బహుర్యయంవల్ల మనకు మిగిలిన హొరమైన అవశేషాలలో ఒకటి ద్రవ్యోల్బణం (నోట్ల మమ్మరం) ఈ ద్రవ్యోల్బణ స్థితి ప్రతి అమెరికన్ పౌరుని జేబులు దొంగిలిస్తోంది, స్థిరమైన ఆదాయాలపై ఆధారపడి జీవిస్తున్న రిటైరైన వ్యక్తులు రెండు కోట్ల మంది బాగాదెబ్బతినిపోయారు. కుటుంబ బడ్జెట్‌లు తారుమారుఅయ్యాయి. జీతంమీద ఆధారపడి జీవిస్తున్న ఎనిమిది కోట్ల మంది శ్రామికులడుతున్నారు. 1965–69 సంవత్సరాలమధ్య పెరిగిన జీతాలు కాస్తజీవితావసర వస్తువుల ధరలు పెరగడంతో తరిగిపోయాయి. కనపడదానికి జీతాలు హెచ్చు స్థాయిలోనే వుంటాయి. కాని, ధరలు తినివేయడంతో వారి జీవితాలు మెరుగుకాలేదు.

"...విద్యుత్ సమస్యపై జనపుకుప్ప పోరాటం మారితే, ఈ విషయంలో కూడా మనం జాగ్రత్తలు తీసుకోవాలి, చుక్కలంటుతున్న ధరలు, ఖర్చుల విషయం చక్రాన్ని చేయడానికి నిష్పత్తిమైన చర్యలకు సమయం వచ్చింది."

అయితే, ఇన్ని విషయాలు విస్తృతగా, విర్మొగమాటంగా చెప్పిన నిక్సన్ డాలర్ సంక్షోభానికి రెండవ ముఖాన్ని చూపడంలో విఫలులయ్యారు. విఫలమవడంకాదు, చూపితే అమెరికా అంతర్జాతీయ ప్రతిష్ఠకు భంగం అనుకున్నారు. అదే–వియత్నాం యుద్ధానికి గత 18 ఎండుగా అమెరికా పెట్టిన ఖర్చు, ఏటా రు. 23 వేల కోట్ల చొప్పున అమెరికా సంపన్న హారతి కర్పూరంలా కరగిండడంతో దాని "విజృంభణ వినాశం" కీలక పాత్ర వహించింది. ఇది ఎవరు కాదనరాని, కాదనలేని సత్యం.

ఈ యుద్ధం ప్రభావం అమెరికా ప్రజా జీవితంపైన; ప్రభుత్వం పతకాలపైన తీవ్రంగా పడింది. జాతీయ ప్రయోజనాలకు వినియోగపడవలసిన సంపద పక్కదారులు పట్టింది. పరితంగా డాలర్ తొట్టింటి విలువ కోల్పోయింది డాలర్ కరెన్సీ విలువకోసం సమానంగా పుడవల సిన దన్ను – బంగారం నిల్వలు తరిగిపోయాయి, ఇప్పుడు వున్న డాలర్ కేవలం "కాగితపు కరెన్సీ" అంటే సరుకు లగ్గిపోయిన కరెన్సీ.

డాలరే బంగారం

అందువల్లనే విదేశాలలోవున్న డాలర్లను బంగారంలోకి మార్చరాదని నిక్సన్ ఆంక్షపెట్టారు. ఎందుకనగా "గోల్ స్టాండర్డు" ఒక వ్యవస్థగా ఆచరణలో లేనందున, దాని స్థానంలో అమెరికన్ డాలర్ నేడు బంగారానికి తుల్యమైన కరెన్సీగా చలామణీ అవుతున్నందున, విదేశీ బ్యాంకు లేవీ డాలర్లను బంగారంలోకి మార్చుకోరాదని ఆంక్ష పెట్టారు నిక్సన్.

డాలర్‌ను బంగారంలోకి మార్చుకోరాదన్న ఆంక్ష, యూరప్‌లోని సెంట్రల్ బ్యాంకులతో సహా డాలర్లు వున్నవన్నీ దేశాలలోని బ్యాంకులకు పెద్ద పిడుగుపాటు.

ఎందుకనగా డాలర్ మారకం విలువ బలహీనపడినందున డాలర్ నిధులను బంగారంలోకి మార్చుకోవాలన్న తహతహ సహజంగా పెరుగుతుంది. కాని ఇప్పటికే కదిచిన కొన్ని వారాలుగా అంతర్జాతీయ వినిమయ వీధిలోని స్పెక్యులేటరు (దళ్లా వ్యాపారులు) తగినన్ని డాలర్లను బంగారంలోకి మార్చుకోవడం జరిగింది. అందువల్ల ఇకనైనా ఈ "ప్రవాహాని"కి అడ్డుకట్టలు వేయాలని నిర్ణయించింది నిక్సన్ ప్రభుత్వం.

దీనితో సెంట్రల్ బ్యాంకులన్నీ – ఇక నేత మాత్రం రిజర్వుకరెన్సీగా లేని డాలర్ విలువను తగ్గించడమేలేక తమతమ కరెన్సీల మారకం విలువను డాలర్ విలువకు సరిపడ సవరణల్లు చేసుకొంటూ కృత్రిమంగా పెంచుకోవడమూ అన్న సమస్యను ఎదుర్కొంటున్నాయి.

ఉదాహరణకి అవగాహనలో అధికారికంగా అమెరికా ప్రకటించుకోకపోయినా డాలర్ "డీవాల్యూ" అయినట్టే. కాని తన కరెన్సీ (డాలర్) విలువను తగ్గించుకోవడం, తన ఆర్థిక వ్యవస్థతో ముడిపడివున్న దేశాలన్నీ డాలర్ విలువకు సరిపడా తమ తమ కరెన్సీల విలువలను కృత్రిమంగా పెంచుకోవన్న పెంచుకోండి, లేదా కోత పెటుకోండి అని వత్తిడి చేస్తోంది.

తద్వారా ఉభయత్రా, డాలర్ విలువను కాపాడుకోవడానికి అమెరికా సమకట్టింది.

జర్మనీ, స్విట్జర్లాండ్, జపాన్ లాంటి దేశాల విషయంలో వాటి కరెన్సీలను "రీవాల్యూ" (కృత్రిమంగా పెంచడం) చేయమంటోంది అమెరికా. ఎందుకని? డాలర్ విలువ పతనమైనట్లు ప్రకటించకుండా కనిపించకుండానే డీవాల్యుయేషన్‌వల్ల వచ్చే లాభాలను, ఇలా ఇతర కరెన్సీల కృత్రిమ రీవాల్యుయేషన్‌వల్ల పొందవచ్చునన్నదే ఆశ.

కాని తమ తమ కరెన్సీలను కృత్రిమంగా "రీవాల్యూ" (పెంచడం) చేసే దేశాలు, రీవాల్యుయేషన్‌వల్ల సరకుల ఉత్పత్తిదారులను పణంగాపెట్టి ఎగుమతుల విలువను పెంచుతాయి. దిగుమతులు చౌక అవుతాయి. అయితే, డాలర్‌పై వత్తిడి తగ్గించే ఉద్దేశంతో తన మిత్ర దేశాలపై అమెరికా తెస్తున్న పత్రిక్యవల్ల డాలర్ కరెన్సీ పూర్వపు విలువను నిలబెట్టుకోగలుగుతుందా? చెప్పలేం.

ఎందుచేతనంటే, యూరప్, ఆసియా దేశాలకు ఇన్నేళ్ళుగా సాగిన డాలర్ల ప్రవాహం,అంతర్జాతీయ దేశాలలో ద్రవ్యోల్బణ స్థితికి దారితీసింది. ఉదాహరణకు విమాన ఇలాంటి సంక్షోభమే ఏర్పడినప్పుడు డాలర్ విలువకుసరిపడా తమ కరెన్సీలను"రీవాల్యూ" చేసుకునేటట్లు జర్మనీ, డచ్, బెల్జియం,స్విట్జర్లాండ్‌లను ఒప్పించగలిగింది అమెరికా. దాని పరిణామ ఏమిటి? ప్రపంచ మార్కెట్‌లో ధరపరమ ఖర్చుయింతో అమెరికన్ ఎగుమతి వ్యాపారవర్గాలదే పైచేయి అయింది. వారు విస్తుయించిందే రేటుగా చెలామణీ అయింది.

అయినా, అమెరికా ఎగుమతి,దిగుమతి వాణిజ్యం లోటు పూడలేదు. 1970 లో ఈ లోటు (ఎగుమతులకన్నా దిగుమతులు పెరగడం) 1,000 కోటి డాలర్లు వుంటే, 1971 మొదటి ఆరు మాసాలలోనే అది 1200 కోట్లకు పెరిగింది.

డాలర్ కరెన్సీ రిజర్వులు తరిగిపోవడం వల్లనే డాలర్లను బంగారంలోకి మార్చరాదన్నారు నిక్సన్. 1960 లో ఈ రిజర్వులు 2,000 కోట్ల డాలరు వుంటే 1971 జూలైలో 1300 కోట్లకు పడిపోయాయి. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఎన్నడు అమెరికా కరెన్సీ నిల్వలు ఇంత అధమస్థాయికి దిగిపోలేదు. అలాగే అమెరికా బంగారం నిల్వలు పడిపోయాయి. డాలర్ రక్షణ కోసం వుండవలసిన అతి కనిష్ఠ స్థాయికి అవి పడిపోయాయి.

ఔన్సు బంగారం 35 డాలర్లు కాగా, ఇప్పుడది మార్కెట్‌లో 44 డాలర్లు పలుకుతోంది. ఇలా బంగారం ధర పెరిగిపోతే డాలర్లు తరిగిపోతాయి. అందువల్లనే బంగారం ధర కూడా తనకే అందగా వుండాలంటోంది డాలర్!

అందువలనే పశ్చిమ రాజ్యాలు తమ కామన్ మార్కెట్‌ద్వారా అమెరికాకు అల్టిమేటమ్ యిచ్చాయి: సమస్య, సంక్షోభం ప్రధానంగా అమెరికాది. అందువల్ల ద్రవ్య వ్యవస్థలో సవరణలు, సర్దుపాట్లు చేసుకోవలసింది ముందు అమెరికాయే కాని, తాము కాదు, అని.

నిక్సన్ ప్రభుత్వం తలపెట్టిన చర్యలు ప్రధాన ఇండియాపై ఎలా వుంటుందో పరిశీలించడం అవసరం.

మన విదేశీమారక ద్రవ్యం పౌండ్–స్టర్లింగ్‌లో వుంది కాబట్టి. నిక్సన్ చర్యల వల్ల పెద్ద ప్రభావం వుండబోదని ఆర్థిక మంత్రి చవాన్ అంటున్నారు. కాని, ఒక్క విషయాన్ని మరచిపోరాదు: బ్రిటిషువారి స్టర్లింగ్ కూడా అమెరికన్ డాలర్‌పై ఆధారపడివున్న, అత్యంత బలహీనమైన కరెన్సీలలో ఒకటి. ఈ ఒడిదుడుకులు అప్పుడు స్టర్లింగ్‌పైనకూడా కనపడుతున్నాయి.

కూచిపూడి నాట్యంపట్ల కేంద్ర అకాడమీ నిర్లక్ష్యం

ఇరవైమూడు విధానాలలో విహరించడానికి ఇరవై అయిదువేల మైళ్ళకుపైగా విమాన యాత్ర చేయడానికి, ఎనిమిది దేశాలలో ప్రాచీన భారత నాట్యకళా ప్రాభవాన్ని చాటడానికి జులై నెల 11 వ తారీఖున అంతర్జాతీయ జరిగింది.

ఆ క్రింటటిరోజు సాయంత్రం విజయవాడ మహిళామండలి భవనాలలో సర్వశ్రీ దాలాంత్రపు రజనీకాంతరావు, పంతిశాస్త్రి నాగేశ్వరరావు, గొట్టిపాటి బ్రహ్మయ్య, అయ్యంకి తాండవకృష్ణ ప్రభృతుల హితపదనాల మధ్య మా బృందానికి వీడ్కోలు సభ ఏర్పాటు చేయబడింది. ఆకాశవాణివారు కళాకారులతో ఇష్టాగోష్ఠి కార్యక్రమం ఏర్పాటుచేశారు. అభిమానులు అందరు మమ్మల్ని అభినందిస్తూనే వున్నారు. కాని, అభినందన పరంపరల మధ్య మేము నిర్వహించిన లోటు కార్యక్రమం ఎంతటి దార్యకాయతమైనదీ, జటిలమైనదీ మేము విస్మరించలేదు.

హైదరాబాద్‌కు వెళ్లే విమానం గన్నవరం విమానాశ్రయం నుంచి దాదాపు నాలుగంటలకు బయలు దేరింది. అదే మా మొదటి విమాన ప్రయాణానుభవం. విమానం కిటికీలోనుంచి–బంధుమిత్రులు చేతులు, చేలు రుమాళ్ళు వూపుతూ ఆనందాతిరేకంతో మాకు వీడ్కోలు చెప్పడం–లీలగా కనిపిస్తోంది. విమానం మెల్లగా ఆకాశంలోకి ఎగిరింది. పుట్టి పెరిగిన విజయవాడ ప్రాంతానికి పెల్లమెల్లగా మేము దూరమైనాము.

హైదరాబాద్‌కు ఒక్క గంటలో చేరుకున్నాము అక్కడ విమానాశ్రయంలో ఒక గంట కాలక్షేపం. తెలిసినవారు కొందరు పూలమాలలు తీసుకొని విమానాశ్రయానికి వచ్చారు. వద్దన్నా బలవంతంగా పూలమాలలో మమ్మల్ని సత్కరించారు. చదువుకున్న ప్రయాణీకులకు అంతమంది మేమేవరమో తెలీదు. పార్లమెంటు సభ్యులు అంకినీడు ప్రసాదరావుగారు, కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు కూడా అక్కడే వున్నారు. తెలిసి వచ్చినతర్వాత అందరూ మమ్మల్ని అభినందించారు.

"కళాకారులందరూ ఎలాగువారే కావడం నాకెంతో ఆనందాన్ని కలిగిస్తోంది" అన్నారు కొమ్మారెడ్డివారు.

"అవునూ— భరతనాట్యమూ, కూచిపూడీ ఒకటే కాదూ?" అన్నారు అంకినీడువారు.

నాటక అకాడెమీ శీతకన్ను...

కూచిపూడి నాట్య వైశిష్ట్యాన్ని గురించి, సిద్ధేంద్రయోగిని గురించి, క్షేత్రయ్యను గురించి, మువ్వను గురించి వారికి వివరించి చెప్పేటంతలోనే విమానం ఢిల్లీ చేరుకుంది. సాయంకాలపు వెలుగు తగ్గి, రాత్రి దీపాలు, తోరణాల్లా విలాసపు బారులు చేస్తున్నాయి. విమానాశ్రయానికి స్వామినాథన్‌గారు తమ కుటుంబ సభ్యులతో కలసి వచ్చారు, మరికొందరు కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వశాఖ అధికారులు కూడా వచ్చారు. వీడిని ఎల్చాలు వారేస్వయంగా చూశారు, మరునాటి ఉదయం పదిగంటలకల్లా మోలంకర్ మంత్రిగారి మమ్ము సమావేశం కమ్మన్నారు. కేంద్ర సంగీత నాటక అకాడెమీ అధికారులు మాచేత రిహార్సల్సు వేయిస్తారన్నారు.

నిజానికి మా ఇరువురి నర్తకీమణులకు నాట్య విద్యాశిక్షణ జిల్లాంగానే లభించింది. రంగస్థలానుభవమూ వారికి ఎక్కువగానే వుంది. అయినా, మరుదు జాగ్రత్తకై జులై నెల పన్నెండవ తారీకు ఉదయం తెల్లవారుజామునుంచీ దాదాపు ఎనిమిది తొమ్మిది గంటల వరకూ ప్రభోధశర్మగారు అంతచేత, త్యోత్పన్నచేత ఎన్నో భంగిమలను రిహార్సల్ చేయించారు.

డాక్టర్ కె. ఎల్. రావు

తొమ్మిది గంటలకు డాక్టర్ కె. ఎల్. రావుగారింటికి వెళ్ళి, మే మందరమూ డాక్టర్ రావుగారి ఆదరాంతిలు స్వీకరించాము. మిసెస్ రావుగారు ఆదరంతో ఎన్నో హితవచనాలు పలికి, కూచిపూడి నాట్య వ్యాప్తికి పెక్కు సూచనలిచ్చి, మోలంకరీ మందిరానికి వారి కారుల్లో మమ్ము సాగనంపారు. డాక్టర్ రావు దంపతుల ఆతిథ్యం మర్యాదలకు మా హృదయం ఆర్ద్రమైంది. వారుభయులూ కూచిపూడి నాట్యరీతి అన్నా, ఆంధ్ర సంస్కృతీ సంప్రదాయములన్నా మొదటినుంచి మక్కువ చూపిస్తూ యథాశక్తి వాటి ప్రాచుర్యానికి దోహదం చేస్తున్నారు. ఆదుపంటివారు మరకొందరు కేంద్ర మంత్రివర్గంలో గనుక వున్నట్లయితే మనకి చెనకబడుటనం వుండదుకదా అనిపించింది.

అరోజు మోలంకర్ మందిరానికి మేము చేరుకున్నది మొదలు ఆ మరునాటి రాత్రి

శ్రీ కొండముది శ్రీరామచంద్రమూర్తి

ఢిల్లీ విమానాశ్రయాన్ని మేము వదలిపెట్టేవరకు సంగీత నాటక అకాడెమీ అధికారుల మూలాన మేము పడినవాడ ఒకవిషాదగాథ. సంగీత నాటక అకాడెమీలో ఒక పంజాబీ నాట్యాచార్య లున్నారు. వారి సుప్రసిద్ధ నామధేయం మోహన్ మోహర్. వారికి పంజాబీ నాట్యమే కాదు. భారతదేశంలోని సమస్తమైన నాట్యరీతులు క్షుణ్ణంగా తెలుసునని, వాటిని గురించి సాధికారంగా విమర్శించగలవారు. తామొక్కరే తప్ప మరి ఒకరు ఈ విశాల భారతంలో కనిపించరని – వారి ధృఢ విశ్వాసం. వారి శ్రీమతి భరతనాట్యాన్ని అధ్యయనం చేసిన కారణంగా వారికి భరతనాట్యంపై మరికొంత ప్రీతిమెండు. భరత నాట్యానికి ఈనాడు ప్రతిగా కూచిపూడి నాట్యాన్ని పెక్కుమంది నర్తకులు నేర్చుకుంటూ వుండడం వారికంత ఇష్టం లేదు. కూచిపూడి శాస్త్రీయ మూలాలు అన్న అంశాన్ని గురించి కూడా వారనేకసార్లు ఆకాశవాణిలో, టెలివిజన్‌లో వివాదపడ్డారు. వారే కాదు; కేంద్ర అకాడెమీలో అధికారులందరు బొత్తిగా మాలు, మీదు మిక్కిలి పంజాబీలు. కూచిపూడి గురించి వారి జ్ఞానం అతిస్వల్పం. మన నాట్యరీతిని గురించి వారికి తెలియజెప్పేవారు వారికి శ్రీ హెగార్ తప్ప మరికరు లేరు.

మన ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమీ ఓ కుంటుకర్రుని మందిరం. రాజకీయాలలో కలుషితమై అధికార వ్యామోహాపరులను నిండైనది.

కేంద్ర సంగీత నాటక అకాడెమీ తమను రాదని, మన తెలుగునాట ఏదైనా నాట్య విద్యాలయాలను గుర్తిస్తే, మన నాటక అకాడెమికి కోపం. కేంద్ర అకాడెమీవికాదని మన అకాడెమీని అక్రమించడానికి, పీడికి నిధులు లేవు. నిధులున్నా, వ్యక్తిత్వమున్న వారిని పట్టుకోలేదు. కేంద్ర అకాడెమీ అధికారులు మన రాష్ట్ర అధికారులను చూస్తే అలసత్వం, మన వారికి కేంద్ర సంగీత నాటక అకాడెమీవారిని మెప్పించి, నిధులపట్ల శ్రద్ధయుక్తులు లేవు.

మాతోపాటు అరోజున రిహార్సల్సు కార్యక్రమానికి బాంగ్రా నృత్య కళాకారులు కూడా వచ్చారు. వారు మొత్తం పదిమంది వున్నారు. వారికి పంజాబ్ ప్రభుత్వ జనసంబంధ శాఖ డైరెక్టరు శ్రీ యస్. యస్. కపూర్, ఐ. ఏ. యస్. నాయకత్వం వహిస్తున్నారు. బాంగ్రానృత్యం జానపద నృత్యం. పంజాబు పడుచులు జానపదులు, పైడు పట్టుగానున్న పొలాన్నిచూసి ఉంగు వేసింది ఆనందాతిశయంతో చేసే నృత్యం అది. ఆ బృందంలో పంజాబ్ ప్రభుత్వం గెజిటెడ్ ఆఫీసర్లు వున్నారు. పాటియాలా విశ్వవిద్యాలయ నాటక శాఖాధిపతి లున్నారు. ఉన్నత పాఠశాలా ఉపాధ్యాయులున్నారు. ఎం. ఎ. పరీక్షకు చదువుతున్న విద్యార్థి లున్నారు. బొమ్మలుచేసి బొట్టు పోషించుకునే వ్యాపార చిత్రకారులున్నారు. ఇనుప వ్యాపారస్థులున్నారు. అయితే, అందరుయువకులు. వీళ్ళే జానపదులు. పుగవారుతప్ప ఆడవారులేని నాట్యబృందం మది.

"ఒకే పదునన నాట్యంచేయడం కష్టం. మొదట కూచిపూడి నాట్యంలో ప్రారంభించండి. ఒక అయిటమ్‌కాగానే బాంగ్రా నాట్య మొకటి ప్రదర్శిద్దాం. ఆ తర్వాత కూచిపూడి మళ్ళీ బాంగ్రా. ఇది కళాకారులకు వెసులుబాటూ కలిగిస్తుంది. ప్రేక్షకులకు మొనాటనీ తప్పుతుంది" అన్నారు కపూర్‌జీ.

మేము అంగీకరించాము.

కాని, అకాడెమివారే అంగీకరించలేదు. వారిని ఒక దారికి తీసుకురావడంకోసం మోహర్‌తో వివాదపడవలసి వచ్చింది.

"మీరు చేస్తున్న నాట్య పద్ధతి అసంబద్ధంగా వుంది" అన్నారు మోహర్.

"మా నాట్యవిధానానికి వేదాంతం ప్రభోధశర్మగారే నిర్మాతలు. వారివంటివారు తెలుగు నాట సత్యత్తుగా కనిపిస్తారు" అన్నారు నేను.

"మీరు తీసుకువచ్చిన ఇద్దరు నర్తకీమణులు బాలలా కన్పిస్తున్నారు.

"సంస్కృతంలో 'బాల' అర్థానికి ఎంతో వైశిష్ట్యం వుంది. ఉదాహరణకు బాల

(మిగతా రేపు పేజీలో)

శ్రీ వేదాంతం ప్రభోధశర్మ



కుమారి సరస్వతీ జ్యోత్స్న

ఎక్కువ మైలేజికి, రోడ్డును అంటిపెట్టుకొని సుఖమైన ప్రయాణానికి

RAJDHANI SPECIAL రాజధాని స్పెషల్

MILESTONE NYLEX మైల్‌స్టోన్ నైలెక్స్

& HRI NYLEX హెచ్‌ఆర్‌ఐ నైలెక్స్ టైర్లు & ట్యూబులు

తయారీదార్లు: హర్యానా రబ్బర్ ఇండస్ట్రీస్(ప్రై)లిమిటెడ్, బహాదుర్‌ఘర్, సోనేపట్ సమీపం.

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటరు: మెసర్స్ సెంచురీ ట్రేడింగ్ కం., కొఠారి బిల్డింగ్, గాంధీనగరం, విజయవాడ–3

పాత తరహా వైద్యాలెందుకు మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' బాధను ఎంతో త్వరగా తగ్గించేటప్పుడు.



నాటక అకాడెమీ శీతకన్ను...

కూచిపూడి నాట్య వైశిష్ట్యాన్ని గురించి, సిద్ధేంద్రయోగిని గురించి, క్షేత్రయ్యను గురించి, మువ్వను గురించి వారికి వివరించి చెప్పేటంతలోనే విమానం ఢిల్లీ చేరుకుంది. సాయంకాలపు వెలుగు తగ్గి, రాత్రి దీపాలు, తోరణాల్లా విలాసపు బారులు చేస్తున్నాయి. విమానాశ్రయానికి స్వామినాథన్‌గారు తమ కుటుంబ సభ్యులతో కలసి వచ్చారు, మరికొందరు కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వశాఖ అధికారులు కూడా వచ్చారు. వీడిని ఎల్చాలు వారేస్వయంగా చూశారు, మరునాటి ఉదయం పదిగంటలకల్లా మోలంకర్ మందిరంలో మమ్ము సమావేశం కమ్మన్నారు. కేంద్ర సంగీత నాటక అకాడెమీ అధికారులు మాచేత రిహార్సల్సు వేయిస్తారన్నారు.

ఆయింట

పుస్తకాలు

మూడు పద్య కావ్యాలు, నాటికలు

ఆంధ్రదేశంలో ఎన్నో ఏండ్ల నుంచి అధ్యాత్మరామాయణ కీర్తనలు బహుళ ప్రచారము నున్నవి. ఇవి రామాయణ గాథను సులభశైలిని మిక్కిలి జనరంజకంగా పండిత పామరులకు శ్రవణపేయంగా వినిపిస్తూ వస్తున్నాయి. ఇటువంటి కీర్తనలుగా గాక, పద్యకావ్యంగా "అధ్యాత్మ రామాయణము" అనే పేరట తెలుగులో వెలసిన రచనలు ఎందుచేతనో ఎక్కువగా లేవు. ఈ లేమిని ఇటీవల ప్రచురితమైన శ్రీ ఉప్పుల నరసింహశర్మకవి రచించిన గ్రంథము తీరుస్తున్నదనవచ్చును. ఈ గ్రంథమునకు "పరిచయము" వ్రాస్తూ శ్రీ నోరి నరసింహశాస్త్రి ఇలా అంటున్నారు: "అధ్యాత్మరామాయణ మాహాత్మ్యం బ్రహ్మాండ పురాణాంతర్గతమని సంస్కృతంలో విడిగా ముద్రితమైనది... అధ్యాత్మరామాయణమును సుష్ఠుగా అనువదించుటకు కవుల కుండవలసిన ఇతర లక్షణాలతోపాటు శ్రీరామభక్తియు, ఉపనిషత్స్మృతమందు విషయానుండవలెను. ఆ లక్షణములు ఈ కవికి పుష్కలంగా నున్నవి." ఈ మాటలు అక్షరాలా నిజమని ఈ పుస్తకంకొన్ని పుటలు చదివినా విశదమవుతుంది. ఇం కొక విశేష మేమంటే: ఇటీవల తమ "రామాయణ కల్పవృక్షము" అనే మహాగ్రంథమును లక్ష రూపాయల పారితోషికమును పొందిన శ్రీ విశ్వనాథ సత్యనారాయణ మహాకవి ఈ గ్రంథమునకు "అభిప్రాయమును" వ్రాస్తూ, ఇందలి "బాలకాండం"లోని కొన్ని విశేషాలను చక్కగా విశదీకరించారు. వారు ఈ కాండమునందున్న అనేక పద్యములను వేరువేరు కారణములవల్ల గొప్ప కవితకు ఉదాహరణములని ప్రకటిస్తూ మిక్కిలి సుకుమార భావముగల ఈ పద్యాన్ని కూడా ఉదహరించారు. ఇది 'అహల్యాస్తవము'లోని పద్యము:

"బొర: యదీయపావన పదాబ్జ పరాగ
పవిత్రగాత్ర భా
గీరథి సంతతంబు భవగీష్పతి ముఖ్యుల
నెల్లకుద్దులన్
గా రచియించునో యతండె కన్నుం
పండువునేసె నాకు నే
తీరున నన్నుతించెద మదీయ పురాకృత
భాగ్యధేయమున్॥"

ఈ విధంగా శ్రీ విశ్వనాథ సత్యనారాయణ మహాకవి మన్ననను పొందిన ఈ గ్రంథము శ్రద్ధతో చదువతగినది. కొన్నిచోట్ల మిక్కిలి మనోహరంగా ఉంటుంది శ్రీ నరసింహశర్మ కవిత.

పారిజాత సౌరభము

ఇది శ్రీ వక్కలంక లక్ష్మీపతిరావు రచించిన పద్యకావ్యము. నంది తిమ్మన రచించిన పారిజాతాపహరణ కావ్యరచనకు ఒక కారణ మున్నదని ఒక గాథకలదు. ఒకనాటి రేయి తన శయనాగారమున రాయవికొరకు నిరీక్షించి నిరీక్షించి అలసిపోయిన అతని చేవేరి తిరుమలాంబ గాఢ నిద్రలో మునిగిపోయిన సమయాన శ్రీకృష్ణదేవరాయలు శయనాగారమునకువచ్చి, నిద్దుర లోందరలో ఆమె పాదములపై పు తలనుంచుకొని ఏమిందెనవియు, నిద్దురలో తెలియక ఆమె పాదము రాజేంద్రుని పాలభాగమును తాకెనవియు అందుకు రాజు కోపించి రాణి వాసమునుంచి వెళ్ళిపోయి, కొన్నాళ్ళు తిరుమలాంబను కన్నెత్తి చూడలేదని. ఈ సంగతి తెలిసిన నందితిమ్మన - ఆమెతో అరణముగ వచ్చిన కవి -"పారిజాతాపహరణము" అనే మహాకావ్యాన్ని రచించి. ఆ గ్రంథ రాజమును శ్రీ కృష్ణదేవరాయలకు అంకితమిస్తూ నిండు సభలో కావ్యమును చదివెనని, ఆ కావ్యమందలి "జలజాతాసననాసనాసి..." అనేపద్యాన్ని వినడముతోనే రాజు ఈపద్యము తన నుద్దేశించినదని తెలిసికొని అకారణంగా పట్టపు రాణిపై కోపగించినందుకు సిగ్గుపడి ఆమెపై ఎప్పటి అనురాగమును ప్రసరించెను - గాథకలదు. ఈ గాథను కథావస్తువుగా స్వీకరించి కవి తిరుమలాంబా వివాహ వృత్తాంతమును, తత్పరిణామమైన ఇతర విశేషములను నేర్పుతో రచించారు. కవిత మిక్కిలి ధారాళంగా ఉన్నది.

వీరభారతము

పై గ్రంథమును రచించినవారే "రాణీ సంయుక్త" కథను పద్యకావ్యంగా రచించారు. ఈ కావ్యంలోని కవిత మిక్కిలి సరళమై చదువుటకును, వినుటకును బాగానే వుంటుంది. పృథ్వీరాజు, మహమ్మద్ ఘోరీ వీరిద్దరిని గురించి కొన్ని జానపద గేయాలు వెలసినవని వినికిడి. ప్రస్తుత గ్రంథము నందు అంధుడైన పృథ్వీరాజు కేవలము ఘోరీ కంఠస్వరమును విని ఆదెసకు బాణమును సూటిగా వదలి. ఘోరిని చంపేసిన పున్నది. ఇది ఎంతవరకు చరిత్రయో, ఎంత కల్పనో చెప్పలేము, కాని, గ్రంథము చివర ఈ ఘట్టమంతా కలయని నిర్దేశిస్తారు కవి.

చూడుచూడు నీడలు

"అదివిష్ణు" రచించిన రెండు ఏకాంకికలున్నవి. ఇందు మొదటిది "చూడుచూడు నీడలు", రెండవది "ఎంతెంత దూరం". ఈ రెండు నాటికలు విజయవంతంగా ప్రదర్శితమైనవని ఉపోద్ఘాతం ద్వారా తెలుస్తున్నది. మొదట నాటికకు ఇంగ్లీష్ మాటలు పరిపిగా గుప్పించవలసిన అవసరం కనుపించడం లేదు. సంభాషణ చకచకా నడచినా ఈసన్నివేశాలు అంత సహజంగా లేవేమో అని పిస్తుంది; ఇంతేగాక, నాటికకు అవసరములేని (పెండి సంబంధమునకు సంబంధించిన) ఒక ఘట్టము ఇందు చేర్చబడినట్లు తోస్తుంది. అంతవరకూ అమాయకునిగా కనుపించిన బసవరాజు గొప్ప కథానాయకునిగా మారడం అటే అంత హాస్యంగా కనుపించదు. నాటిక పేరు ఊరికే "నీడలు" అంటే రచయిత ఉద్దేశం పూర్తిగా నెరవేరుతుందేమో: "చూడు చూడు నీడలు" అనేసరికి ఉదాత్తత కొంత లగ్గినట్లు తోస్తుంది.

నేటి మన సంఘంలోని కొన్ని దురాచారాలను ఎత్తి చూపుతూ, సందర్భానుసారంగా కొంత హాస్యాన్ని కల్పించడం, కొందరు ప్రఖ్యాత వ్యక్తులపై కొంత సూటిగానో, కొంత చాటుగానో బాణాలు విసరడం మామూలైనది ఇప్పుడు వస్తున్న నాటికలలో. "ఎంతెంత దూరం" అనే నాటిక ఏదో గొప్ప ఉద్దేశాన్ని సాధించడానికి రచించినట్లు కనుపించినా, సాహిత్యరీత్యా ఇది గొప్ప నాటిక అనలేము. వ్రదర్శనలో ప్రేక్షకవర్గం కొందరు ఉత్సాహంతో నవ్వవచ్చునేమో కాని, సన్నివేశాలు అటే అంత సహజంగా లేవనే చెప్పాలి.

* * *

1) అధ్యాత్మ రామాయణము (పద్యకావ్యము) రచన: శ్రీ ఉప్పుల నరసింహశర్మ. ప్రకాశకులు: (గ్రంథకర్త- సాహితీ సమితి, నాయుడుపేట. (నెల్లూరు జిల్లా) వెల: రూ. 15-00

2) పారిజాత సౌరభము- పద్యకావ్యము రచన: శ్రీ వక్కలంక లక్ష్మీపతిరావు. ప్రచురణకర్త: తె. సుబ్బారావు. మాదవరం రామచంద్రపురం తాలూకా, తూర్పు గోదావరిజిల్లా వెల: రు 3-00

3) వీరభారతము - పద్యకావ్యము, రచన: శ్రీ వక్కలంక లక్ష్మీపతిరావు. ప్రచురణకర్త: వి. సీతాదేవి. అమలాపురం (తూర్పుగోదావరి జిల్లా) వెల: రు. 6-00

4) "చూడు చూడు నీడలు" - రెండు నాటికలు. రచన: అదివిష్ణు. ప్రచురణకర్త: అరుణా పబ్లిషింగ్ హౌస్. విజయవాడ-2 వెల: రు. 3-00.



విజయవాడ మల్లేశ్వరాలయం

ఫొటో — డి. సుధీర్‌బాబు

స్మృతి బింబాలు - 8

విశాఖపట్నం యాత్ర విశేషాలు

విశాఖపట్నంలోని సరస్వతీ పిక్చర్‌ప్యాలెస్ యజమానులు చంద్రమౌళి ప్రసాద్ అయన భార్య (మా పెద తండ్రి కూతురు) రజనీ తుమ్మపూడి వెళ్ళివున్నారు. విశాఖపట్నంలో లేరు ప్రస్తుతం. కాబట్టి నాలుగైదు రోజులలో విశాఖపట్నానికి తిరిగి వస్తామని, తాము వచ్చేవరకు నన్ను విశాఖపట్నంనే వుండమని వ్రాశారు. కాని కొత్తపల్లి వీరభద్రరావుగారు విశాఖపట్నంలో తమ ఇంటికి రమ్మని అడగసాగారు. వీరభద్రరావుగారి భార్య శ్రీమతి లలితకు చెతికేదో ఆపరేషన్ చేసి సరిగా లేదు. విశాఖపట్నంలో వీరరాఘవయ్యగారు, విరయ్యగారు అని ఇద్దరు వైద్య విద్యార్థులు మహారాణీ పేటలో వుండి చదువుతున్నారు. వీరరాఘవయ్యగారి భార్య సోదరి అన్నపూర్ణ బాలా సన్నిహితురాలు. వారింటికి వస్తున్నట్లు అవివరకే ఆమెకు వ్రాశాను. అందువల్లనే నేను వారింటనే వెళ్ళి దిగాను. అన్నపూర్ణ వాళ్ళు సంతోషించారు.

నేను విశాఖపట్టణం చూడడం అదే ప్రథమం. నేను ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదవలేదు కనుక విశాఖపట్నం చూచే అవకాశం లభించలేదు. సోదరి రజనిదుకు సంతోషించాను, వీరభద్రరావుగారు వెంటపెట్టుక వెళ్ళి ఆంధ్ర విశ్వవిద్యాలయాన్నంతా తిప్పి చూపారు. రవీంద్రుడు చెప్పినమాటలు నిజమే అని పించినాయి. ఇటువంటి ప్రాకృతిక సౌందర్యపుపరిసరాల్లో ఏ ప్రాంతంలో కూడ ఏ విశ్వవిద్యాలయమూ లేదు, మిట్టలు, గుట్టలు, చెట్లు, సారతీరం మొదలైన నిసర్గశోభలో వున్నది ఒక్క ఆంధ్ర విశ్వవిద్యాలయం మాత్రమే అని పించింది. అంతాకలియతిరిగి సముద్రపు తీరంగుండా మళ్ళీ పట్నంలోకి ప్రవేశించాం.

విశాఖపట్నపు బీచ్‌కి మద్రాసు బీచ్‌కి చాలా తారతమ్యం వుంది. విశాఖపట్నపు బీచ్ బండలతో నిండివుంటుంది. మద్రాస్ బీచ్ కేవలం ఇసుక దిబ్బలతో మాత్రమే వుంటుంది, విశాఖపట్నం బీచ్ గంభీరంగా వుంటుంది, మద్రాస్ బీచ్ మృదువుగా వుంటుంది. విశాఖపట్నం బీచ్‌లో నాగరతనంగాలు లేనింత ఎక్కువగా మద్రాసు బీచ్‌లో లేవవు. విశాఖపట్నం సముద్రమూ కొండలూ రెంటిని కలిగివున్నది.

విశాఖపట్నం పేరు చిన్నప్పటి నుంచి వింటూనే వున్నాను. విశాఖపట్నంలో పిచ్చి వాళ్ళ ఆస్పత్రి వున్నదనగ ఎవరైనా కొంచెం విపరీతంగా ప్రవర్తిస్తే నిన్ను విశాఖపట్నం పంపాలనిపిస్తుంది అనేవాళ్ళు. అదే విధంగా ఎవరైనా ఎప్పుడో తప్పు చేస్తే నిన్ను రాజమండ్రి పంపాలనేవాళ్లు, రాజమండ్రి అనే పేరు జైలుకు ప్రతినామం అయితే విశాఖపట్నం పిచ్చి ఆస్పత్రికి, విశాఖపట్నపు పిచ్చి ఆస్పత్రి చూడాలనుకొన్నాను కాని ఎందుకనో చూడడం పడలేదు.

ఉదయం వీరభద్రరావుగారు తమ ఇంటికి తీసుకవెళ్ళి తన సతీమణి, రాయప్రోలు సుబ్బారావుగారి కవిత్వ పుత్రికా అయిన శ్రీమతి లలితను పరిచయం చేశారు. కాలేజీలో చదువకపోయినా బాగా చదువుకొన్న విదుషి ఆమె. తండ్రికి తగిన కూతురు, భర్తకు తగిన భార్య ఆమె. సున్నితమైనటి, గంభీరమైనట్టి భావాలుగల వనిత ఆమె. నా హిమాలయ ప్రయాణాల్ని గురించి, నా పరప్రాంతీయ పరిచితుల్ని గురించి, ఇంకా నా జీవన విశేషాలను గురించి ఎన్నో వివరాలు అడిగి తెలుసుకొని ఆనందించింది ఆమె. వారి దంపతుల్ని విజయవాడ పోటో తీశాను.

ఒకవారం ఉదయం పదిగంటల ప్రాంతంలో వైద్య విద్యార్థులిద్దరు (వీరయ్య వీరరాఘవయ్యగార్లు) విశాఖపట్నం హాస్పిటల్ చూపిస్తున్నారు నాకు వెనకనుంచి 'సంజీవదేవ్‌గారూ' అంటూ పిలుపు వినిపించింది. ఈ హాస్పిటల్‌లో నన్ను పిలిచే వారెవరా అని వెనక్కు తిరిగిచూస్తూ పాత పరిచితురాలు డాక్టర్ రమణి. ఆమె ఇక్కడుండుట్టు విషయమే నాకు గుర్తులేదు. ఆమె అప్పుడు మెడికల్ హాస్టల్ వార్డెన్‌గా కూడ వుంటుంది. రమణి తండ్రి మద్రాసు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ చేశారు. నేను మద్రాసులో వుంటుండగా వీరి కుటుంబంతో స్నేహం. రమణీ, రమణి చెల్లెలు దేవకి మొదలైనవారంతా ఆ రోజుల్లో ఎంతో సన్నిహితంగా వుంటుండేవాళ్ళు. తరువాత తిరిగి రమణినెప్పుడూ నేను కలుసుకోలేదు. ఆమె ఎం. డి. చదివింది. ఇంత కాలానికి తిరిగి ఇక్కడ కలుసుకొన్నందుకు ఆమెకూ నాకూ ఆనందం కలిగింది. పెళ్ళి అయిందా అని అడిగాను. కాలేదన్నది. నాకు అయిందని చెప్పేను. వాళ్ళకుటుంబపు మంచీ చెడులూ మాట్లాడుకొన్నాం. మళ్ళీ తీరికగా కలుసుకోందాం అంటూ ఎవరి త్రోవన వారు వెళ్ళేం.

ఆ సంజీవ దాదాపు కొత్తపల్లి వీరభద్రరావుగారిదనే గడిపాను. అనేకసాహిత్య విషయాలను గురించీ, ఇతర కళల విషయాలను గురించీ మేము ముగ్ధులమై ముచ్చటించుకొనేవాళ్ళం. మరొకసారి యూనివర్సిటీకి తీసుకవెళ్ళి అక్కడి ప్రొఫెసర్లకు పరిచయం చేస్తానంటే వదు అన్నాను. అర్ధరాత్రి తిరిగి ఆంధ్రరమూ అన్నపూర్ణా వాళ్ళఇంటిలో ప్రొద్దుపోయేవరకూ కూర్చొని కాలక్షేపం చేశాం. ఒక్కొక్కసారి సముద్రపు ఘోష మధ్యమధ్యలో వినిపిస్తూంటే అదో అనందం వేసేది.

ఆ మరుసటి సాయంత్రం సముద్రప్రాంతంలోని జాలరి జీవితాలు చూడడానికి వెళ్ళేం. కొన్నిరకాల వృత్తులవాళ్ళు ఎక్కడున్నా ఒకేమాదిరిగా వుంటారు. మద్రాసు బీచ్‌లో నివసించే జాలర్లమాదిరే వున్నారు విశాఖపట్నపు బీచ్‌లో నివసించే జాలర్లు కూడా. భేదంఅల్లా వాళ్ళు తమిళం మాట్లాడుకొంటే వీళ్ళు తెలుగు మాట్లాడుకొంటారు. విశాఖపట్నపు జాలరులో స్త్రీల ముక్కులకు బులాకీలువుంటే మద్రాసు జాలర్లకు వుండవేమో అనిపిస్తుంది. మనం అనాగరికులమనే వారిలో నాగరికుల్లో వుండే దిగులూచింతలూ తక్కువగా వుంటాయి. స్వేచ్ఛాప్రవృత్తి ఎక్కువ. ధైర్యసాహసాలు అధికం. సాంఘిక స్వాతంత్ర్యం ఎక్కువ. అనాగరికులు అనన్నీ ఎక్కువగావుంటాయి కనుక నాగరికులకంటే అనాగరికులు గొప్పవారా అందుకని మానవులు నాగరికతను విసర్జించి చేసుకోకుండా అనాగరికతనే ఆదరించుకోవాలా.

అవసరంలేదు, ఏ పరిస్థితులలోనూ అనాగరికత ఎవికికాదు. నాగరికులుగావుంటూనే అనాగరికుల్లో కనపించేవన్నీ మంచి గుణాల్ని అలవచుకోవాలి. అనాగరికుల్లో వుండే దిగులూచింతల లేమినీ, స్వేచ్ఛా ప్రవృత్తి, ధైర్యసాహసాలూ, సాంఘిక స్వాతంత్ర్యమూ మొదలైన సుగుణాల్ని నాగరికులు తమలోకి తెచ్చుకోవాలి. వాస్తవానికి ఈ గుణాలుకూడా వుంటేనే అది నిండు నాగరికత. దిగులూచింతలతో కుమిలే నాగరికతకాదు. ధైర్యసాహసాలు లేందినాగరికతేకాదు. సాంఘికస్వాతంత్ర్యం లేంది నాగరికతేకాదు. ఇవన్నీ వుంటేనే నిజమైన నాగరికత. మరి ఇవి నాగరికులకు వుండాలిసిన గుణాలు అయితే నాగరికుల్లో కంటే ఇవి అనాగరికుల్లో అధికంగా ఎందుకుంటున్నాయో? ఇందుకు ప్రధానకారణం నాగరికుల్లో వృద్ధిపొందే పెట్టుబడి ఈ సుగుణాలన్నిటినీ తివివేస్తుంది.

(8 వ కాలం తరువాయి)

ఇందువులనుగురించి విచారం; దశాదాయంలో ఎటు; వ్యవహారాల అనుకూలత.

మీనం : (పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారం వృత్తి వ్యాపారాలు, మధ్యమధ్య చిక్కులలో ఎదుర్కొన్నట్టు కనబడినా మొత్తంమీద లాభం సంపాదిస్తారు. అయితే, నాలానాలా చేయరాదు. భాగస్తులను కొత్తగా చేర్చుకోరాదు. ఉన్నవారితో పరిచయాలు పెంచుకోరాదు. ఈ వారం ఆస్తి నగలు మొదలైనవి సంపాదించుకొన గలుగుతారు. కొత్త వ్యక్తులు ప్రారంభించడానికి యీ వారం అనుకూలత కలుగుతుంది. కుటుంబ విషయాలలో మీరు చేసే ఆలోచనలకు, వాస్తవంలో, జరిగే వాటికి, మనుష్యప్రయత్నంలేకుండా, పైరుధ్యాలు ఏర్పడుతూ ఉండడంవల్ల కొన్ని అనుభవాలు పంచాలించుకోవడం జరుగుతుంది. ధైర్యం, వస్తుంది. లోకాన్ని అర్థంచేసుకోనడంలో కొత్త దృష్టి ఏర్పడుతుంది. 24, 25 తేదీలలో ఏ పనులు కాకపోవడం, ఆహార, నిద్రానుభాలు, ఉపయోగం లేని కాలక్షేపాలు.

పాతూరి సుబ్బరాయశాస్త్రి.
147-11 డి. బాలాజీనగర్, మద్రాసు-14

శ్రీ సంజీవదేవ్

డాక్టర్ నాయుడమ్మ

ప్రపంచప్రఖ్యాతిగాంచిన ఆంధ్ర శాస్త్రవేత్త

కౌన్సిల్ ఆఫ్ వైంటిఫిక్, ఇండస్ట్రియల్ రిసెర్చి సంస్థకు అధినేత డాక్టరు నాయుడమ్మ స్వస్థలం గుంటూరు జిల్లాలో యెలవర్రు. ఉద్యోగరీత్యా దాదాపు రెండు దశాబ్దాలుగా ఇంచుమించు ఉంటున్నది. మద్రాసులో అనేక సార్లు విదేశయాత్రలు చేసి, లెదర్ టెక్నాలజీలో ప్రపంచ విజ్ఞానవేత్తగా పేరుపొందిన అంధ్రులు.

డాక్టరు నాయుడమ్మ 1922 సెప్టెంబరు 10 వ తేదీన జన్మించారు. తల్లి రాఘవమ్మ, తండ్రి యలవర్తి అంజయ్య చౌదరి, ఆ వూరిలో వున్న హైస్కూలులో చదివి, గుంటూరు ఎ.సి. కాలేజీలో ఇంటర్‌మీడియట్ అయిన తరువాత బెనారస్‌లో ఇండస్ట్రియల్ కెమిస్ట్రిలో బి.ఎస్‌సి. డిగ్రీని పొందారు. న్యాయవాదవృత్తిని చేపట్టవలెనని 1942 లో మద్రాసు 'లా' కాలేజీలో చేరిన నాయుడమ్మ, లాయరుకాకుండా అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన వైజ్ఞానికవేత్త అయ్యారు.

ప్రథమ ప్రపంచ సంగ్రామం తరువాత పనదేశం పారిశ్రామికంగా ఎంతో వెనుకబడి వున్నట్టు తెలుసుకుని, పారిశ్రామికాభివృద్ధికి వైజ్ఞానిక పరిశోధనల అవసరాన్ని గుర్తించి నాటి ప్రభుత్వం 1934 లో సెంట్రల్ ఇండస్ట్రియల్ ఇంటిమెంటు అండ్ రీసెర్చి బ్యూరోను నెలకొల్పింది దీని పేరు తరువాత ఇండస్ట్రియల్ రీసెర్చ్ బ్యూరోగా మార్చబడింది. 1942 నుంచి ఈ సంస్థ కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ సంస్థగా పరిగణింపబడుతున్నది.

వైజ్ఞానిక పరిశోధనలకు ప్రోత్సాహం ఇచ్చి, పరిశోధన ఫలితాలను పరిశ్రమలకు వినియోగించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా, వైజ్ఞానికంగా ముందుకు తీసుకువెళ్ళడం ఈసంస్థ ప్రథమకార్యం. అందుకు ప్రతి ఎడాదీ దాదాపు 13 కోట్ల రూపాయల వరకు ఈ సంస్థ ఖర్చుపెడుతున్నది.

తన ఆధ్వర్యంలోవున్న 34 నేషనల్ లేబరేటరీలలోనే కాక, విశ్వవిద్యాలయాలలను, ఇతర సంస్థలలోను పరిశోధనలు సలుపుతున్న శాస్త్రవేత్తలకుకూడా ఈ సంస్థ ఆర్థికంగా సహాయపడి వైజ్ఞానిక పరిశోధనలను ప్రోత్సహిస్తున్నది.

ఈ సంస్థకు ప్రధాని ఎక్స్‌అఫీషియో ప్రెసిడెంటు. దానికి సంబంధించిన మంత్రి ఎక్స్ అఫీషియో వైస్-ప్రెసిడెంటు వారి ఇరువురి తరువాత ప్రప్రథమ ఎగ్జిక్యూటివ్ అఫీసరు, డైరెక్టర్-జనరల్.

దాదాపు 30 సంవత్సరాలనాటి మాట. అవి తొళ్ళ ఎత్తిశ్రమ అంటే చిన్నచూపు చూచే రోజులు. అది అగౌరవ తక్కువతనానికి పేదవాళ్ళ వృత్తి. అలాంటిరోజులలో నాయుడమ్మ "లా" కాలేజీలో చేరి, ఒక సంవత్సరం చదివికూడ మానివేసి, 18 రూపాయలకు లెదర్ ట్రేయినింగ్ ఇనిస్టిట్యూట్‌లో చేరినప్పుడు అందరు ఆశ్చర్యపోయారు.

ఆ తరువాత నార్సుం పేటన్ కాలేజీ ఆఫ్ లెదర్ టెక్నాలజీలో మద్రాసు ప్రభుత్వపు

శ్రీ పర్వతనేని గంగాధరరావు

స్కాలర్ షిప్‌తో సంవత్సరం చదివి, అక్కడ నుంచి అమెరికాలోవున్న లీ (Lehigh) యూనివర్సిటీలో ప్రభుత్వ శాస్త్రవేత్త ఎడ్విన్ రే థీసిస్ దగర చదువుకుని ఎం. ఎస్‌సి.వి. విహెచ్. డి. ని సంపాదించారు.

లెదర్ టెక్నాలజీలో డాక్టరేట్ డిగ్రీ కలిగిన ప్రథమ భారతీయుడు డాక్టరు యెలవర్తి నాయుడమ్మ ఒక్కరే అన్పిస్తే.

అమెరికాలో దాదాపు రెండు సంవత్సరాలు వుండి, రకరకాల ట్యానరీలలో, వాటి లోని లోతుపాతులను స్వయంగా తెలుసుకోవడానికి పనిచేశారు. అప్పుడు అక్కడి వారికి ఎవరకు నాయుడమ్మకు డాక్టరేట్ డిగ్రీ వున్నదని చివరవరకు తెలియనే తెలియదట!

1952 లో మద్రాసులోవున్న సెంట్రల్ లెదర్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ - అసిస్టెంట్ డైరెక్టరుగా శ్రీ నాయుడమ్మ చేరారు. 1956 లో ప్రొఫెసరు బి. ఎం. దాసు పదవిపోవడంతో, 34 సంవత్సరాల వయస్సులోనే సెంట్రల్ లెదర్ రీసెర్చి ఇనిస్టిట్యూట్‌కు డైరెక్టరు అయ్యారు. భారతదేశంలోని నేషనల్ లేబరేటరీల డైరెక్టరులు అందరిలోకి వయస్సులో మాత్రం చిన్నవాడు డాక్టరు నాయుడమ్మ.

దీక్షతో, దక్షతతో, శ్రమించి, పెద్దచేసిన సెంట్రల్ లెదర్ రీసెర్చి ఇనిస్టిట్యూట్‌కు అంతర్జాతీయ ఖ్యాతిని అయన తెచ్చారు. అనేకమంది ఇక్కడి పరిశోధనలుచేసి, ఎం. ఎస్‌సి. విహెచ్. డి. డిగ్రీలను పొందారు.

(మిగతా 5వ పేజీలో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలువ

టెండరు నోటీసు

నెం. 2/71-72

1 ఈ దిగువ సుదర్శించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు. నాగార్జునసాగర్ కాలువల సూపరింటెండింగ్ యింజనీరు వారిచే కారంపూడి, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసునందు తేదీ 16-10-71 న సాయంత్రము గం. 4.00 వరకు తీసుకొనబడి అదే రోజున సాయంత్రం గం. 4.30 కు తెరువబడును.

పనుల నెం.	పనిపేరు	ఎర్నెస్టు మనీ డిపాజిట్	ఒక టెండరు ఫారం ఖరీదు	కంట్రాక్టు కాలం పరిమితి	టెండరు పెట్టుటకు రిజిస్టరు కావలసిన తరగతి
1.	నాగార్జునసాగర్ కుడికాలువ కి. మీ. 196 300 నుండి 199.617(మై. 121/7+530 నుండి 124/0+400) వరకు త్రవ్వుట (మిగిలిన పని)	రూ. 2,60,000	రూ. 31.00	4 సంవత్సరములు	1 వ తరగతి

ii. చేసినపనిని విలువనుండి 7½ శాతము తదుపరి సెక్యూరిటీ డిపాజిట్‌గ బిల్లుల నుండి పట్టుకొనబడును.

iii. టెండరు ఫారం కొరకు దరఖాస్తులు తేదీ 1-10-71 లోపున ఈ ఆఫీసుకు గాని, కెనాల్స్ డివిజన్, కురిచేడునకుగాని జేయులాగున పంపవలయును.

iv. టెండరు ఫారములు తేదీ 8-10-71 నుండి 12-10-71 వరకు ఆఫీసు పని చేయు దినములలో ఉదయం గం॥ 10-30 ని॥ నుండి సాయంత్రము గం॥ 5-00 ల వరకు ఈ ఆఫీసులోగాని, డివిజన్ ఆఫీసులోగాని ఇవ్వబడును.

v. కాంట్రాక్టు పారం: లంప్‌సమ్.

vi టెండరు పారములు ఖరీదును. పే అండ్ అకౌంట్స్ ఆఫీసరు, లింగంగుంట్లి వారి పేర ఇండియా లేక హైదరాబాదు స్టేటు బ్యాంకుల బ్రాంచీలలో చెల్లించి, డ్రాఫ్టును కొని, పదరు డ్రాఫ్టును టెండరు ఫారముల దరఖాస్తుతో జతపర్చి పంపవలయును. ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులలోను తిరిగి ఇవ్వబడదు.

vii టెండరు షెడ్యూలు కొనదలచినవారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునందు మొదటి తరగతికింద రిజిస్టరు చేయించుకొన్నవారై యుండవలెను. వారి రిజిస్ట్రేషను పత్రముల నకళ్ళను టెండరు ఫారముల దరఖాస్తుతో జతపర్చి పంపవలెను.

గమనిక :- నాగార్జునసాగర్ దీపు యింజనీరు [కాలువల] వారి వద్ద రూ. 50,000 సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించిన వారు పైన పేర్కొనబడిన యర్నెస్టుమనీ డిపాజిటులో 2/5 వ వంతు మాత్రమే చెల్లించిన చాలును. చేసిన పని విలువలో 3½% చొప్పున తదుపరి సెక్యూరిటీ డిపాజిట్ కొఱకు బిల్లులనుండి పట్టుకొనబడును.

కారంపూడి
తి. 15-9-71

(సం) కె. వీరాస్వామి,
సూపరింటెండింగ్ యింజనీరు,
నాగార్జునసాగర్ కాలువల పర్కులు, కారంపూడి,
పల్నాడు తాలూకా, గుంటూరు జిల్లా.

రాశిచక్రం



19-9-71 మొదలు 25-9-71 వరకు

గ్రహస్థితి : వృషభంలో శని; కర్కాటకంలో కేతువు; సింహంలో బుధుడు, కన్యలో సూర్య, శుక్రులు; వృశ్చికంలో గురువు; మకరంలో శుక్ర, రాహువులు; చంద్రుడు సింహ, కన్యలు, వృశ్చికాలలో

* * *

వేరుశనగ పప్పునూనె ధరలు ఈ వారమంతా తేడీలో నడుస్తవి. వ్యాపారాలున్ను బాగా సాగుతవి.

మేషం : (అశ్విని, భరణి, కృత్తిక 1. పా)

డబ్బురాబడి ఉంటుంది. అయితే, ఆ డబ్బు వల్ల అమరవలసిన సౌకర్యాలు అమరవు. సంఘంలోను, బంధువులలోను మీ మీద గౌరవం వుంటుంది. అయితే, అది ఏ సందర్భంలోను ఉపయోగపడదు. మీరు ఇతర కార్యాల ఆలోచనల సందర్భంలో అవునన్నదానికిగాని, కాదనడానికిగాని తొందరపడద్దు వ్యాపార, వృత్తులలో శ్రమ యెక్కువగా వుంటుంది, ఆదాయం తక్కువ వుండదు. ఉద్యోగంలో కార్యనిర్వహణ సందర్భంలో చాలా జాగ్రత్తగా వుండాలి. మీకు సహోదరులుగా వుండేవారు చేసే పొరపాట్లు మీకు చిక్కులు తేవచ్చు. విద్యా పరిశ్రమ పట్ల ఎక్కువ శ్రద్ధ కనబరచండి. 24, 25 తేదీలలో పద్దోషి, వ్యవహారానుకూలత.

వృషభం : (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2, పా.)

ఈ వారం ధనాదాయం బాగా సంతృప్తికరంగా వుంటుంది. వృత్తి, వ్యాపారాలు మీ ఆలోచనల ప్రకారం సాగుతవి. వృత్తి, వ్యాపారాలు కొత్తగా ప్రారంభించడానికి ఈ వారం ఎక్కువ అనుకూలంగా వుంటుంది. ఈ సంబంధంలో మీకు కావలసిన డబ్బు మొదలయినవి క్రమతప్పకుండా అమరుతవి. పనికలు, బీరువాలు మొదలయిన సామానులు కొంటారు, ధైర్యాన్ని సమకూర్చుకోవడానికిన్ని ఈ వారం వీలు గలుగుతుంది. మనస్సును జూదంవలె వుండే పనుల మీదికి పోనీయవద్దు. రసాయనవిద్య, భాషాశాస్త్రం, సాహిత్యం వంటి విద్యలలో పరిశ్రమచేసి, మంచి ప్రయోజనం పొందడానికి ఈ వారం గ్రహబలం అనుకూలంగా వుంది. కుటుంబంలో దూరపు ఖర్చులు యెక్కువ. 20, 21 తేదీలలో అధికారులవల్ల కార్యానుకూలత; ప్రయాణాలు.

మిథునం : (మృగశిర 3, 4. పా. ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా)

వృత్తి వ్యాపారాలు ఏ విధమయిన ఆటంకాలు లేకుండా సాగుతవి. ధనాదాయం గత వారంకన్నా ఈ వారం చాలా ఎక్కువగా వుంటుంది. మాట పలుకుబడి బాగా పెరుగుతుంది. కావలసిన పనులు ఏ మాత్రం శ్రమపడకుండా నెరవేరుతవి. భోజనాది సౌకర్యాలు లోటులేకుండా ఇష్టానుసారం అమరుతవి. ఆలోచనలలో అప్పుడప్పుడు చిక్కు సమస్యలను విశదగొట్టి సహాయం చేస్తారు. భూములు మొదలైన ఆస్తికొనే సందర్భాలలో మొదట చిన్న పేచీలు కలుగుతవి. క్రమంగా ఆ పేచీలు తొలగిపోతవి. ఉద్యోగంలో అధికులు సహాయం చేస్తారు. కుటుంబంలో ఆరోగ్యంవంటి అశాంతి వుంటుంది. 22, 23 తేదీలలో ధర్మకార్యాలు; వ్యాపారాలలో అనుకూలత, విద్యానుకూలత.

కర్కాటకం: (



"అత్తను దిద్దిన కోడలు"లో జమున, ఎస్. వరలక్ష్మి

అత్తను దిద్దిన కోడలు

నిర్మాతలు శ్రీ పోతిన శ్రీరాములు, వెంకటస్వామి, కృష్ణమూర్తిగారలు సమర్పిస్తున్న గోల్డన్ పిక్చర్స్‌వారి 'అత్తను దిద్దిన కోడలు'. మా ఇలవేల్పు ఫేమ్ శ్రీ లక్ష్మీజ్ కథకు సినీ అనుకరణ. దర్శకత్వం శ్రీ బి. ఎస్. నారాయణ.

ఎందరికో జీవితం గులాబి తోట
మరి కొందరి కా జీవితం ఎడారిబాట
అందరికీ అందదుగా ఆనందం—అది
అందుకున్న జీవితమే నిత్యవసంతం

ఈ గీతాన్ని శ్రీ శ్రీ రచించారు. శ్రీమతి ఆనాకి పాడింది. నటి రాజశ్రీ నటించి, శ్రీమతి జమున పియానో వాయించింది. అయ్యా రామయ్యా మా ఇలవేల్పు నీవయ్యా
మము కాపాడ రావయ్యా
మా పై దయచూపవయ్యా

అన్న పాటను శ్రీ దాశరథి రచించారు, శ్రీమతి ఆనాకి పాడింది. నటి రాజశ్రీపై చిత్రీకరించారు.

శ్రీ శ్రీ రచించిన మరొక గీతం తీయని యవ్వన రాగం—చిందిన మైకపు గానం
నీరి కన్నుల వలపు—పరవశించె పిలుపు—పిలుపు—పిలుపు...

ఈ పాటను శ్రీమతి జమున, హరనాథ్ మీద బ్యాలేరూపంలో చిత్రీకరించబోతున్నారు.

మల్లెపువ్వులు—పిల్లనవ్వులు
నీ కోసమే—నీ కోసమే...
ఇలా రావోయ్ రావోయి రాజా!
నా రాజా!!

ఈ యుగళ గీతాన్ని శ్రీ దాశరథి రచించారు. శ్రీ మతి ఆనాకి. బాలసుబ్రహ్మణ్యం పాడారు, రాజశ్రీ, హరనాథ్‌లపై చిత్రీకరించబోతున్నారు.

వీనుల విందుగా సంగీతాన్ని అందించి, ప్రేక్షకుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న మాస్టర్ వేణు చేసిన స్వరకల్పన పనందుగా వుంది.

ఈ నెల 20 వ తేదీనుంచి నెలాఖరు వరకు జరిగే షెడ్యూలులో ప్రముఖ నటులంతా పాల్గొంటున్నారు. విజయవాడమికి చిత్రాన్ని విడుదల చెయ్యాలని దర్శకులు శ్రీ బి. ఎస్. నారాయణ అవిరామంగా కృషి చేస్తున్నారు.

శ్రీమతి జమున, ఎస్. వరలక్ష్మి, రాజశ్రీ, గీతాంజలి, సంధ్యారాణి, హరనాథ్, గుమ్మడి రాజనాల, రాజబాబు, అలు రామలింగయ్య, కె. ఎస్. రామారావు ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు.

రచన: శ్రీ దాసం గోపాలకృష్ణ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: శ్రీ బి. ఎస్. నారాయణ. సంభాషణలు: ఆంధ్ర-లక్ష్మీ నారాయణ ఫిలింస్.

డి.బి.ఎస్. ప్రొడక్షన్ నెం. 4

డి. బి. ఎస్. ప్రొడక్షన్స్‌వారి ప్రొడక్షన్ నెం. 4 చిత్రానికి 3-9-71వ తేదీసాయంత్రం 4-30 గంటలకు వాహినీ స్టూడియోస్‌లో శ్రీ చక్రవర్తి అయ్యంగార్ పూజచేసి ప్రారంభోత్సవం చేశారు. మమ్మశ్రీ ఎస్. టి. రామారావు స్విచ్ ఆన్ చేశారు. శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు ఎం. పి. క్లాప్‌కొట్టారు. శ్రీయుతులు నాగిరెడ్డి, చక్రపాణి, పి. పుల్లయ్య, ఎ. వి. సుబ్బారావు, డి. వి. యస్. శాస్త్రి మొదలగు విర్మాతలు. కృష్ణ, పద్మనాభం, జి. వరలక్ష్మి, గీతాంజలి, రమాప్రభ మొదలగు నటీ నటులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

శ్రీ వి. రామచంద్రరావు, దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కృష్ణ, వాణిశ్రీ, గీతాంజలి మొదలగువారు నటిస్తున్నారు. నిర్మాత శ్రీ డి.వి. నారాయణ విడుదల శ్రీఫిలింస్.

నెల్లూరులో నెఫ్టా నాటక కళాపరిషత్తు

నెలూరు ఫిలిం జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన 1972 జనవరి రెండవ వారంలో "నెఫ్టా" నాటక కళాపరిషత్తు ఆవిర్భావ వార్షికోత్సవం జరుగుతుంది. ఈ సందర్భంలో నెల్లూరు టౌన్ హాలులో భారీఎత్తున నాటక, నాటిక, ఏక, బహు పాత్రాభినయం పోటీలు రాష్ట్రస్థాయిలో జరుపబడుతాయి. ప్రవాసాంధ్రులు సైతం ఈ పోటీలలో పాల్గొనవచ్చు. సినిమా నిర్మాతలు, దర్శకులు, నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో పోటీలు నిర్వహింపబడుతాయి.

వివరాలకు:— కార్యదర్శి "నెఫ్టా" నాటక కళాపరిషత్, నియర్ డిస్ట్రిక్టు కోర్టు, నెల్లూరు—3.

విజయవాడ ఫిలిం ఛాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన జరిగిన శ్రీమతి రిక్రియేషన్ నృత్య పోటీలలో ప్రథమ బహుమతి పొందిన కుమారి ఎమ్. ఉమ (విజయవాడ)

"చిన్ననాటి స్నేహితులు"లో ఒక సన్నివేశం

శ్రీధర్ కొన్ని పోటీలు నెలకు చేసి పెట్టుకుని వున్నాడు. అరుణ ఆతని చక్రచేసి వాగోగులు చూస్తున్నాడు.

అరుణ:— ఏమిటి డాడీ! జీలిచారట!

శ్రీధర్:— మీ డాడీ యింకా బ్రతికే వున్నాడు. ఒకసారి చూసి పొమ్మని!

అరుణ:— అవేం మాటలు డాడీ!

శ్రీధర్:— కాకపోతే ఏమిటమ్మా? అసలు నువ్వు కనిపించడమే అపరూపమైపోయింది ఒకవేళ కనిపించినా ముక్తసరిగా మూడుముక్కలు మాట్లాడి వెళ్ళిపోతావు!

అరుణ: అబ్బే అదేం లేదు నాన్నా! ఈమధ్య వంట్లో బావుండ లేదు!

శ్రీధర్: అవునమ్మా...! గోదార శాకి లగ్నపత్రిక కుజవేధ! అందుకే నీ పెళ్ళితొందరగా చెయ్యాలని నా తాపత్రయం...! ఇదిగో యివన్నీ నాకునచ్చినసంబంధాలు! నీకునచ్చిన కుర్రాడెవడో చెప్పు!

అరుణ ఇప్పుడు నా పెళ్ళికి తొందరేమిటి డాడీ? ఆరోగ్యం బాగువడనీ డాడీ!

శ్రీధర్: అరుణా! ఈ శరీరం ఇంకా బాగుపడడం అంటూ దమ్మా: ఎప్పుడు బైటపడుతుంది అని...

అరుణ: నాన్నా.....!

శ్రీధర్: ఈలోగా ఆ నాలుగు అక్షింతలు నీకు వేసేస్తే నిశ్చింతగా వెళ్ళిపోవచ్చు! చెప్పమ్మా...నీకెవరు నచ్చారో చెప్పు!

అరుణ: అంకుల్ ఏ కూడా రానివ్వు డాడీ!

శ్రీధర్: వాడింకా ఎందుకొస్తాడమ్మా? వాడికి నువ్వూ...నేనూ అక్కర్లేదు; ఇప్పుడు వాడి ప్రపంచమంతా నువ్వూ...వాడి కొడుకూ...!

శ్రీనివాస్:— ఏమిట్రా నిష్ఠూరాలాడుతున్నావ్?

శ్రీధర్:— నీ విషయంగాదులే...నాసొంత విషయం! అరుణ పెళ్ళి విషయం!

శ్రీనివాస్: నిశ్చయం చేశావా?

శ్రీధర్:— ఏం? నువ్వు పటించుకోకపోతే ఆగిపోతుందనుకున్నావా? నా మట్టుకు ఒక నిర్ణయానికే వచ్చేశాను! కావాలంటే నువ్వూ అమ్మాయి ఆలోచించుకుని మీ నిర్ణయం చెప్పండి!

శ్రీనివాస్:— చూడు...! ఇదిగో అరుణా! నాన్నకు నచ్చినంతమాత్రాన నీకు నచ్చాలని ఎక్కడా లేదు! నీ కిష్టం లేకపోతే వద్దని కూడా చెప్పవచ్చు! పైగదిలోకి వెళ్లి సావకాశంగా ఆలోచించుకో!

శ్రీధర్: ఏరా ఏమిటి? అమ్మాయి పెళ్ళి కావడం నీకిష్టంలేదా?

శ్రీనివాస్: పెళ్ళంటే వెయ్యేళ్ళ పంటరా!

శ్రీధర్: అవన్నీ నాకు తెలుసు! వాటన్నిటికీ జాతకాలు కుదిరాయ్!

శ్రీనివాస్: చూడరా! జాతకాలో నీకు కనిపించనవి చాలా జరుగుతున్నవిరా!

శ్రీధర్: ఏమిటి నాకు బ్రహ్మాండంగా వున్నాయి! సందమీ శుక్రవారం మంచిరోజు! ఇద మిద్దంగా ఎలా ఒకటి తేల్చుకురా.! వెళ్లు!

శ్రీనివాస్: సరే...ఓ.కె.

ఇది డి. వి. ఎస్. ప్రొడక్షన్స్ వారు నిర్మిస్తున్న "చిన్ననాటి స్నేహితులు"లోని సన్నివేశం. శ్రీనివాస్—ఎన్. టి. రామారావు, శ్రీధర్— కె. జగ్గయ్య, అరుణ. కుమారి వాణిశ్రీ దర్శకుడు: విశ్వనాథ్, సంగీతం: టి. వి. రాజు, ఛాయ: ఎస్. ఎస్. లాల్, నిర్మాత: డి. వి. ఎస్. రాజు, విశాలాంధ్ర అంతటా అక్టోబర్‌లో విడుదల.

"నాతమ్ముడు"లో జగ్గయ్య, శోభన్‌బాబు

చిత్రసమీక్ష: అందాజ్

ఇది ఇద్దరు వియోగ దుఃఖ బాధితుల ప్రణయగాథ. ఆ ప్రణయంలో క్షణం క్షణం వారి పూర్వ జీవితాల విషాద మధుర స్మృతులు వారిని వెన్నాడుతూ వచ్చాయి.

శేఖర్ (హేమమాలిని) వితంతువు. అతడు (రాజేష్‌ఖన్నా) ఆమెను ప్రేమించాడు. ఆమె అతనికి మనసిచ్చింది. ఇద్దరు రహస్యంగా గుళ్లో పెళ్ళి చేసుకున్నారు. హోటలిలో బసచేశారు. అనురాగాంబుధిలో ఓలలాడారు. దుర్విధి! ప్రమాదంలో అతడు ప్రాణం వదిలాడు.

రవి (ఖమ్మీకపూర్) ఆమెను (నిమి) పెళ్ళి చేసుకొన్నాడు. ఒక బిడ్డకోసం ఆశపడుతుంటిపోయాడు. ఆమె గర్భవతియై ఆడపిల్లను (దేవి గౌరి) కని, ప్రాణం విడిచింది.

ఆ బిడ్డ ముర్తి అటు శేఖర్ భర్త మరణానంతరం మామగారి ఇంటికి వెళ్ళింది. అయన కోడలిని ఆదరించడానికి నిరాకరించాడు. తాను గర్భవతినని గ్రహించింది. మగబిడ్డను కన్నది. పెద్దవాణ్ణి చేసింది. దూరంగా ఎక్కడో కొండప్రాంతంలోని ఒక గ్రామం చేరుకొంది. అక్కడి మిషనరీ పాఠశాలలో ఈ ఇద్దరూ చదువుకొంటున్నారు వారు స్నేహితులైనారు. కొడుకుకోసం శేఖర్ కూతురుకోసం రవి వచ్చేవారు స్కూలుకు. అక్కడలే తమ తల్లి దండ్రులను ఒకరికొకరిని పరిచయంచేశారు. ఆ పరిచయం ప్రేమగా మారింది తన బిడ్డకు తల్లి లేని కొరతను తీర్చగలదని రవి, తన బిడ్డకు తండ్రి అనురాగాన్నివ్వగలడని ఆమె ఆశించారు, ఎన్నో మేడలుకట్టుకున్నాడు. కాని రవిపెంపుడుకొడుకు, అతని తర్వాత జన్మించినవాడు బాదల్. బాదల్‌కు అన్న రవి అంటే బొత్తిగా యిష్టంలేదు కారణం ఆస్తిమీది ఆశ, అతనికి శేఖర్ గుళ్లో పెళ్ళి సంగతి తెలుసు. రవి శేఖర్‌ను పెళ్ళిచేసుకొంటానని తన తల్లితో (అదలా పద్మదేవ్) చెప్పాడు. కాని, బాదల్ ఆమెకు అందరిలా పెళ్ళికాలేదని, పెళ్ళి కాకుండానే బిడ్డను కన్నదని చెల్లనించాడు. తల్లి ఇక ఆ పెళ్ళికి అంగీకరించలేదు. ఆమె గతిలేక తన్ను కోడలిగా స్వీకరించడానికి నిరాకరించిన మామగారి ఇంటికి వెళ్ళిపోయింది. అతడు ఆమెకోసం ఎలవరించి సాగాడు.

బాదల్ ఒక పిల్లనుచెరిచి జైలుకు వెళ్లాడు. చివరకు రవి, శేఖర్ కలుసుకొన్నారా? వారి ప్రేమ మారాకు తొడిగిందా? అన్నప్రశ్నలకు జి.వి. సిన్హా ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన హిందీచిత్రం "అందాజ్" ఎతాక సన్నివేశాన్ని చూడాలి.

శేఖర్‌గా హేమమాలిని తన సౌందర్యాన్ని చిందిస్తూ ఎంతో చక్కగా నటించింది. రవిగా ఖమ్మీకపూర్ తన ప్రత్యేక శైలి అభినయాన్ని ప్రదర్శించాడు.

ఫ్లాష్‌బ్యాక్‌లో చూపబడిన వారి పూర్వ జీవితానుభవాల స్మృతులు చిత్రంలో అంతరాధగా నడిచాయి. ప్రమాదంలో మరణించిన శేఖర్ ప్రేమికుడుగా రాజేష్‌ఖన్నా కనిపించినది కొంతసేపే అయినా తాను స్పెషలైజు చేసుకొన్న అభినయంతో ప్రేక్షకులను అలరిస్తాడు, శేఖర్‌తో మోటారుపైకి మీద వెడుతూ వారుపాడినజంటగా పాట బాగుంది.

అలాగే జిప్సీ డాన్సు (సిమీ) మరణించడం సన్నివేశం జాలికొలిపుతుంది.

శేఖర్ రవిల బిడ్డలుగా మాస్టర్ అలంకార్ (దీపు), మున్నీ (దేవి గౌరి)ల నటన ముద్దులు మూటకట్టింది.

అరుణ ఇరాణి, సోనియాసాహిజీ, అజిత్, టునీటుండ, అభిభట్టాచార్య, రూపేష్ కుమార్, రణదేవ్, రాజ్‌కిశోర్, దేవిడ్ తదితరులు తమ పాత్రలను సమర్థతతో నిర్వహించారు.

రమేష్ సిప్పి డైరెక్టుచేసిన ఈ చిత్రానికి కథ స్క్రీన్ ప్లే శచిన్‌భౌమిక్, మాటలు గుల్జార్, పాటలు హస్రత్ జైపూరీ వ్రాయగా, శంకర్, జైకిషన్‌లు సంగీతం సమకూర్చారు. రంగులలో ఛాయాగ్రహణం కన్నుల పండుగ చేసింది.

పాటలు, నృత్యాలు, సంగీతం చిత్రానికి అపూర్వమైన రక్తినిచ్చాయి. వినోద భరితమై, అన్ని తరగతుల ప్రేక్షకులను రంజింపజేసే ఈ చిత్రాన్ని శ్రీ విజయలక్ష్మీ ఫిలింస్‌వారు విజయవాడ సవరంగ్‌లోను, ఇతర కేంద్రాలలోను విడుదల చేశారు.

జానె అంజానె

శోభను అతడు ప్రేమించాడు. తండ్రి అనుమతి కోసం వెడుతూ ప్రమాదంలో చనిపోయాడు. శోభ గర్భవతి కన్న బిడ్డను లక్ష్మి కిచ్చింది, రాము పేరుతో పెరిగాడు. తదుపరి ఒక లాయర్ ఆమెను పెళ్ళిచేసుకొన్నాడు. హేమంత్ జన్మించాడు. రాము ఆకతాయిగా పెరిగాడు. హేమంత్ పోలీసు ఆఫీసరైనాడు. రాము పెంపుడు తండ్రి (లక్ష్మి భర్త) స్మగ్లర్. హేమంత్ కాల్చివంపివేశాడు. రాము హేమంత్‌పై పగబట్టాడు. శోభ రాము తన కొడుకేనని గుర్తించింది. ఇద్దరు కొడుకుల మధ్య సామరస్య సాధనకు ఏమి చేసింది అన్న దే శక్తి ఫిలింస్ బ్యానర్ క్రింద దర్శక-నిర్మాత శక్తిసామంత్ షమ్మీ కపూర్, వీనాదందా పర్కార్, సంధ్యారాయ్ వినోద్ ఖన్నా, హెలెన్, సుజాత, కె. ఎన్. సింగ్, ధుమల్, సజ్జన్, గుల్షాన్ దేవా, జయంత్ మున్నగువారితో ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన హిందీ చిత్రం "జానె అంజానె" కథాంశం.

మధుసూదన్ కపూర్ కథ, ప్రజేంద్ర గౌర్ మాటలు. హస్రత్ జైపూరి, ఎస్. హెచ్. బిహారీ, గుల్షాన్ బేరా పాటలు వ్రాయగా, శంకర్-జైకిషన్‌లు సంగీతం సమకూర్చిన ఈ చిత్రాన్ని శ్రీ వెంకట రమణా పిక్చర్స్ వారు ఆంధ్రలో ఈ నెల 25 న విడుదల చేస్తున్నారు.

చలాకి రాణి-కిలాడి రాజా

ఎం. సి. ఆర్. మూవీస్‌వారు తమ తొలి కానుకగా నిర్మిస్తున్న సరికొత్త తరహాచిత్రం "చలాకి రాణి—కిలాడి రాజా" ఇంతవరకు పద్నాలుగు రీళ్ళ చిత్రం తయారయింది.

ఇంతవరకు నాజూకుదనాన్ని ఒలకబోస్తూ ఘోరమైన దురన్యాయాలు చేస్తూ, పచ్చి కిలాడిగా జీవిస్తూ, అడుగడుగునా ఒకరి కొకరు పోటీతగిలే ఒక చలాకిరాణి, మరో కిలాడీ రాజాకు సంబంధించిన కథ ఇది.

శ్రీయుతులు చిటిబాబు, డి. రంగనాథన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి దర్శకత్వం శ్రీ విజయ్. ఎం. సి. ఆర్. మూవీస్‌వారి యూనిట్ సభ్యులు రూపొందించిన కథ అధారంగా తయారయే ఈ చిత్రానికి విద్వాన్ కణ్వశ్రీ సంభాషణలు వ్రాశారు. శ్రీయుతులు ఆదుద్ర, కొసరాజు, పీటూరి పాటలువ్రాశారు, సత్యం సంగీతంతో, ప్రకాష్ కెమెరాతో, భక్తవత్సలం కూర్పుతో, చలం కళాసృష్టితో హీరాలాల్—చిన్నీ సంపత్‌ల నృత్యవిన్యాసాలతో కాదనా స్టూడియోలో తయారవుతున్న ఈ చిత్రానికి సహకార దర్శకుడు ఎ. బి. జగన్మోహనరావు, ప్రొడక్షన్ నిర్వహణ: రిఘురామ్

తారాగణం: కృష్ణ, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, మిక్కిలినేని, త్యాగరాజు, సర్దార్ మ్యూజ్, జగ్గారావు, అందమోహన్, జేబీ బ్రహ్మాజీ, విజయలలిత, అంజలీదేవి, జ్యోతిలక్ష్మి, విజయశ్రీ ప్రభృతులు.

లోగడ "రంగమహల్ రహస్యం" వంటి చిత్రాలలో కన్నడ దేశాన్ని ఉర్రూతలూగించిన యువదర్శకులు శ్రీ విజయ్ ప్రతిభకు ఈ చిత్రం మరో మచ్చుతునక అని రషెస్ చూచినవారి అభిప్రాయం.

"సి. ఐ. డి. రాజు"లో విజయలలిత

చిత్రసమీక్ష: సి. ఐ. డి. రాజు

అన్నో రకాల క్రైం చిత్రాలు పుంఖానుపుంఖాలుగా వెలువడుతున్న ఈ రోజున శ్రీ కరణ్ ప్రొడక్షన్స్‌వారి సి. ఐ. డి. రాజు—ఒక కొత్త తరహా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో కేవలం క్రైం మాత్రమే కాకుండా — మిస్టరీ కూడా జోడింపబడటంతో దయ్యాలు, భూతాలు మీద నమ్మకం వున్న ఒక తరగతి ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటుందనడంలో సందేహంలేదు.

జానపద చిత్ర నిర్మాణంలో ఒక కొత్త పంతను తొక్కి 'ఖళీ' అనిపించుకున్న శ్రీ కళాధార్య ఆధ్వర్యంలో తయారైన ఈ చిత్రంలో జానపద పోకడలు పుండడంలో ఆశ్చర్యంలేదు కథా గమనానికి ఆయా సంఘటనలు జీవంపోశాయి.

సస్పెన్స్ ప్రధానమైన కథ గనుక దాన్ని గురించి ఇక్కడ వ్రాయడం— అయితే అద్యంతాలు రసవత్తరంగా పూపిరి పీల్చుకోనివ్వని సస్పెన్స్‌లో సాగింది. అందుకు ముఖ్యంగా దర్శకులు శ్రీ కె. ఎస్. ఆర్. దాస్ అభినందనీయులు. అందుకు తగ్గట్టు శ్రీ కన్నప్ప ఛాయాగ్రహణం తోడైనది.

విజయచంద్ర హావభావ ప్రదర్శనలోనూ ఉచ్చారణలోనూ తగినంత శ్రద్ధ తీసుకుంటే భవిష్యత్తులో రాణించే అవకాశం వుంది సత్యనారాయణ ఎటువంటి పాత్రనయినా సమర్థవంతంగా పోషించగలరని మరోసారి నిరూపించుకున్నారు. సిహెచ్. కృష్ణమూర్తి ప్రత్యేక ప్రశంసకు పాత్రుడు.

విజయలలిత, జ్యోతిలక్ష్మి, కాయికుమారి చక్కగా మెప్పించారు. రాజబాబు, ముక్కామల, కె.వి. చలం మొదలైనవారు పాత్రోచితంగా నటించారు.

సత్యం సంగీతంలో ప్రత్యేకత లేకపోయినా "యా పీపుల్... కావాలా... ఇచ్చుకోవాలా" పాట ప్రేక్షకుల తలల్ని పూపుతుంది— రీకార్డింగ్ దాగుంది. కళాదర్శకుడు నాగరాజన్ పనితనం బాగా కనిపించింది. కె. ఎస్. రెడి నృత్యాలు అద్భుతంగా వున్నాయి. శ్రీ చెంబోరావు సంభాషణలు బాగున్నాయి. తప్పక చూడదగ్గ చిత్రం సి. ఐ. డి. రాజు.

ఆంధ్రలో అన్నపూర్ణ ఫిలిమ్స్ ద్వారా విడుదల చెయ్యబడింది.

—భరద్వాజ



"విచిత్రప్రేమ"లో రవిచంద్రన్, విజయశ్రీ, నగేష్

కూచిపూడి నాట్యం

(5 వ పేజీ తరువాయి)

వ్యాకరణం. ముందు నాట్యాన్ని పరికించండి. ఆ తర్వాత మాట్లాడుకుందాము."

తనను కాదన్నారని ఆ రాత్రి ప్రారంభ ప్రకటనలో "కూచిపూడి మరియు భాంగ్రా జానపద నృత్యరీతులు" అని ప్రకటించాను శ్రీ ఘోకారీ.

వెంటనే సభాముఖంగానే "కూచిపూడి క్లాసికల్ అండ్ భాంగ్రా పోక్‌లోర్ డ్యాన్సెస్" అని నేను ప్రకటించాను.

అటు నాట్య ప్రదర్శనం జరుగుతుండగానే "పేట్రియాట్", "హిందూస్తాన్ టైమ్స్" వంటి పత్రికల విలేకరులను సమావేశపర్చి, ఆ మధ్యాహ్నం ఎదిగంటలు నుంచి రెండు గంటల వరకు మాచేత మార్చిమార్చి డన్సు చేయించి రిహార్సల్స్ చేయించిన విషయం, అడుగడుగునా మమ్ము ఇబ్బంది పెట్టిన సంగతి పూసగ్రుచ్చినట్టు వివరించాను. విజాకి ఆ రోజు ఉదయం నుంచి కుమారి లత, కుమారి జ్యోత్స్న, మిగిలిన సభ్యులు కేవలం కోకాకోలాలతో కాలం గడిపారు. ఆ రాత్రి ప్రదర్శనానికి భారత దేశపు ప్రథమ మహిళ శ్రీమతి గిరి, డాక్టర్ కె. ఎల్. రావుగారి సతీమణి మొదలైనవారు విచ్చేసి ఆంధ్ర కళాకారులను హార్దికంగా అభినందించారు. మరునాడు ఢిల్లీ పత్రికలన్నీ కూచిపూడి నాట్యాన్ని విద్వాంసంగా ప్రశంసించాయి. మాకు కొంత బలం చేకూరినట్లయింది. శ్రీ ఎ. రామనంజీవి ఈ విషయాలను గురించి 'ఆంధ్రజ్యోతి' వారపత్రికలో ఒక వ్యాసం కూడా వ్రాశారు.

కట్ పుత్లీ

ముంతాజ్, జితేంద్ర, హెలెన్, మన్‌మోహన్, మల్లిక్, రాదేశ్యాం, దిలీప్‌దత్, ఆహా మున్నగువారితో డైనమో ఇంటర్నేషనల్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన హిందీ చిత్రం "కట్ పుత్లీ" మానవుడు విధి చేతిలో కీలుబొమ్మ అని నిరూపిస్తుంది. క్రిష్ డైరెక్టు చేసిన (ఆయనే నిర్మాతకూడా) ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే మాటలు వేద్‌రాహి, పాటలు వర్మమల్లిక్, ఇందివార్ వడబ్ వ్రాయగా, కల్యాణ్‌జీ ఆనంద్‌జీలు సంగీతం సమకూర్చారు. ఆంధ్రలో శ్రీ నటరాజ్ పిక్చర్స్ ద్వారా త్వరలో విడుదల.

విచిత్ర ప్రేమ

శ్రీ వెంకటేశ్వర పిక్చర్స్‌వారు "విచిత్ర ప్రేమ" అనే చిత్రాన్ని సెప్టెంబర్ 30 వ తేదీన ఆంధ్రలో శ్రీ కుమారస్వామి పిక్చర్స్ ద్వారా విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం తమిళంలో విజయవంతంగా నడిచి బాక్సాఫీసు కలెక్షన్లు సృష్టించింది. రవిచంద్రన్, నాగేష్, అశోకన్, మనోహర్, దేవర్, రాజశ్రీ, శ్రీరంజని, వసంత, విజయశ్రీ, శైలజ మొదలైనవారు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: ఎమ్. ఎస్ విశ్వనాథం, చక్రవర్తి దర్శకత్వం టి. ఆర్. రామన్న, నిర్మాతలు: వి. గోపాలకృష్ణంరాజు. సి. భాస్కరరావు.

"శాంతి నిలయం"లో నాగభూషణం, చంద్రకళ

డాక్టర్ నాయుడమ్మ

(4 వ పేజీ తరువాయి)

ఇంకా ఎంతోమంది పరిశోధనలు చేస్తున్నారు.

తోళ్ళను పదును చేయడంలోను, అంత మంచివికాని తోళ్ళను కూడా పనికివచ్చేట్టు చేయడానికి పరిశోధనలుచేసి కొత్త పద్ధతులను ఆయన కనిపెట్టాడు. దానికి సంబంధించిన విషయాలపై దాదాపు మూడువందల వరకు వ్యాసాలను శ్రీ నాయుడమ్మ అంతర్జాతీయ ఖ్యాతిని పొందాడు.

తోళ్ళ పరిశ్రమాభివృద్ధికి భారత ప్రభుత్వం కోర్కె మేరకు పథకాన్ని తయారు చేసి ఇచ్చాడు. అలాగే అనేక రాష్ట్రాలలో ఈ పరిశ్రమ పురోగతికి ఈయన ఎంతగానో తోడ్పడాడు.

డాక్టరు నాయుడమ్మ సూడాన్, సోమాలియా, నైజీరియా, టర్కీ, ఇరాన్, ఇథోపియా, కెన్యా, రెవండ, కామెరూన్, దక్షిణ అమెరికన్ దేశాలకు యునైటెడ్ నేషన్సు, ఎఫ్. ఏ. ఓ. తరపున ఆ యా దేశాలలో తోళ్ళ పరిశ్రమాభివృద్ధికి గౌరవ సలహాదారు

అనేకసార్లు ఆయన రష్యా, అమెరికా ఫ్రాన్సు, జర్మనీ, ఆస్ట్రేలియా, హంగేరీ, నెదర్‌ల్యాండు, న్యూజిలాండ్, ఆఫ్రికా దేశాలలో పర్యటనలను చేశారు. అనేక అంతర్జాతీయ సమావేశాలలో పాల్గొని, భారతదేశపు తోళ్ళ పరిశ్రమకు ప్రముఖ స్థానాన్ని కలిగించారు.

డాక్టరు నాయుడమ్మ మద్రాసులో వున్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి బోర్డు ఆఫ్ గవర్నర్లలో ఒకరు. మద్రాసు విశ్వవిద్యాలయం అకడమిక్ సెనెట్‌లో సభ్యులు. మద్రాసు విశ్వవిద్యాలయం డిపార్టుమెంటు ఆఫ్ లెదర్ టెక్నాలజీకి అసోసియేట్ ప్రొఫెసరు.

లెదర్ ఎక్స్ పోరు ప్రమోషన్ కౌన్సిల్, లెదర్ సెక్షన్ కమిటీ ఆఫ్ ఐ. ఎస్. ఐ; వెటరినరీ పేరా సైటాలజీ, జూఆలజీ కమిటీ ఆఫ్ ఐ. సి. ఎ. ఆర్., మద్రాసు సెంట్రల్ లెదర్ రిసర్చ్ నేషనల్ రీసర్చ్ డెవలెప్‌మెంటు కౌన్సిల్, ది సిగ్మా XI సొసైటీ ఆఫ్ అమెరికా మొదలయిన ఎన్నో జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో వేరు వేరు హోదాలతో, డాక్టరు నాయుడమ్మకు సంబంధాలు వున్నాయి.

లెదర్ టెక్నాలజీలో డాక్టరు నాయుడమ్మ చేసిన పరిశోధనలను గుర్తించి 1965 అక్టోబరులో బరోడా యూనివర్సిటీవారు, డాక్టర్ నాయక్ గోల్డ్ మెడలను ఇచ్చి సత్కరించారు. భారత ప్రభుత్వం ఈ సంవత్సరం "పద్మ శ్రీ" బిరుదును ప్రదానం చేసినది

డాక్టరు నాయుడమ్మకు ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారు. ఈయనభార్య డాక్టరు వనజాబాయి మద్రాసులోవున్న ఆంధ్రమహిళా సభ నర్సింగ్ హోమ్‌లో మెడికల్ సూపరింటెండెంటు.

ఎల్లప్పుడూ చిరునవ్వుతో, ఎక్కువా, తక్కువ తారతమ్యాలులేక, ప్రేమాదరాభిమానాలతో అందరినీ వలుకరించి, సహాయ సానుభూతులు చూపే డాక్టరు నాయుడమ్మ పేరెన్నికగన్న అంతర్జాతీయ వైజ్ఞానికవేత్త మాత్రమేకాక ఒక్కసారి పరిచయంతోనే, పడుపురాని మంచి మనిషి కూడాను.

ఆయన కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసర్చ్ సంస్థ డైరెక్టర్—జనరల్‌గా యువతరానికి అవకాశాలను కల్పించి, వైజ్ఞానిక పరిశోధకులలో నూతనోత్సాహాన్ని కలిగించి, పరిశోధనలకు ఒక కుదుపునుఇచ్చి, నూతన మార్గాలలో అన్వేషణను నడుపుతూ, పారిశ్రామికంగా దేశాన్ని ముందుకు తీసుకుని వెళ్ళగలరన డంలో అతిశయోక్తి లేదు.

మీరు సైకిలుత్రొక్కి పనికి పోయి వచ్చేందుకు
మీరు 100 గ్రాముల గ్లూకోస్ కోల్పోతారు!

మీరు కోల్పోయే శక్తిని గ్లాక్సోస్-డి భర్తీ చేస్తుంది

పని సమయాల్లోనే గాక ఇతర వేళల కూడా మిమ్మల్ని శ్రమించ వలసి ఉంటుంది. ఈ అదనపు శ్రమ కోసం అదనపు శక్తి కావాలి.

గ్లాక్సోస్-డి మీకు అదనపు శక్తి విస్తుంది. ఇది పీల్చదగిన కలది.

మీరు అలసట చెందినపుడు కాఫీలోగాని లేక యథాతథంగా రెండు చెంచాల గ్లాక్సోస్-డి తీసుకోండి. వెంటనే నూతన శక్తి పొందగలరు.

విటమిన్ డి, కాల్షియం ఫాస్ఫేట్ మరియు డైహైడ్రోఫాస్ఫేట్‌లో శక్తివంతం చేయబడింది

గ్లాక్సోస్-డి®
తక్షణ శక్తి కోసం

dCP/GL/24 tel

దీర్ఘ రోగులకు ఉత్తమ వైద్యము
హస్తప్రయోగం, అవయవము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, శుక్లస్ఖలనం, నపుంసకత్వం, ఉబ్బసం (దమ్ము) బోదకాళ్ళు, ఉమ్ము, బొల్లి చర్మవ్యాధులు. కడుపు నొప్పి, చెవుడుకు పోస్టుద్వారా చికిత్స చేయబడును. శ్రీ బాలాజీ వైద్యశాల, డాక్టరు పి. కుమారస్వామిదేవర, ట్రావెలర్సుబంగాళాలోడ్, తెనాలి. ఫోను: 551

SUVARNA

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Edit or.
Narla Venkateswara Rao

"మరువలేని పర్యటన"

సింగపూర్ ప్రెసిడెంట్‌కు శ్రీ గిరి సందేశం

సింగపూర్, సెప్టెంబర్ 17 — నాలుగు రోజుల పర్యటనలో తమపట్ల ప్రదర్శించిన అభిమానానికి, స్నేహ వైఖరికి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి సింగపూర్ ప్రెసిడెంటు బెంజమిన్ షియర్స్‌కు, ప్రభుత్వానికి, ప్రజలకు కృతజ్ఞత తెలిపారు.

స్వదేశం తిరిగి రావడానికి ముందు షియర్స్‌కు పంపిన సందేశంలో తమపర్యటన "మరువరాని మధురస్మృతి"గా నిలవగలదని ఆయన వర్ణించారు.

సింగపూర్ ప్రగతిపట్ల శ్రీ గిరి తన సంతోషం వ్యక్తంచేశారు.

అకాలీ మంత్రులపై ఆరోపణలు

దర్యాప్తుకు కమిషన్ నియమించాలని నిర్ణయం

లూధియానా, సెప్టెంబర్ 17—పంజాబ్‌లో బాదల్ మంత్రివర్గంలోని మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలను దర్యాప్తు చేయడానికి కమిషన్‌ను నియమించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

సుప్రీం కోర్టు న్యాయమూర్తిగాని, హైకోర్టు న్యాయమూర్తిగాని అధ్యక్షులుగా ఈ కమిషన్‌ను త్వరలో ఏర్పాటుచేస్తారని కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఆర్. ఎస్. మీర్దా పత్రికా విలేకరులతో చెప్పారు.

మారకం రేట్లలో స్వల్పమైన సర్దుబాట్లు

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ సమావేశంలో ఇండియా సూచించగలదని శ్రీ చవాన్ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17—

విదేశీ ద్రవ్యం మారకంరేట్లలో స్వల్పంగా మాత్రమే సర్దుబాటు జరగాలని ఇండియా అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ సమావేశంలో సూచించగలదని ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ చెప్పారు.

నేటి రాత్రి పారిస్ బయలుదేరివెళుతున్న శ్రీ చవాన్ వర్ధమాన దేశాల వాణిజ్య, తదితర ప్రమోజనాల రక్షణకు, ద్రవ్య సంక్షోభం పరిష్కారం కావడం అవసరమని అన్నారు.

శ్రీ చవాన్ పారిస్‌నుంచి బహామాస్ వెళ్ళి అక్కడ నుంచి వాషింగ్టన్ వెడతారు.

బహామాస్‌లో జరిగే కామన్వెల్త్ ఆర్థిక మంత్రుల సమావేశం కామన్వెల్త్ దేశాల మధ్య ద్రవ్య సంక్షోభం పరిష్కారానికి సంబంధించి అవగాహన ఏర్పడుతుందేమో చూడవలసివున్నదని పత్రికావిలేకరుల గోష్ఠిలో శ్రీ చవాన్ చెప్పారు.

సెప్టెంబర్ 27 వ తేదీన వాషింగ్టన్‌లో ప్రారంభమయ్యే ద్రవ్యనిధి సంస్థ ప్రపంచ బ్యాంకి సమావేశంలో అంతర్జాతీయ ద్రవ్య స్థితిలో ఏర్పడిన సంక్షోభం గురించి ప్రధానంగా చర్చ జరుగుతుంది.

ప్రస్తుత సంక్షోభసమయంలో ద్రవ్యనిధి సంస్థ నుంచి సహాయం స్వీకరించడానికి, అభివృద్ధి సహాయానికి సంబంధించి గత రెండు సంవత్సరాలుగా ఇండియా చేస్తున్న ప్రయత్నాలు ఈసారి సఫలమవేమోనన్న సందేహాన్ని శ్రీ చవాన్ వ్యక్తంచేశారు.

ప్రస్తుతం దేశ ఆర్థిక స్థితి గురించి పరిశీలన జరుగుతున్నదని, ఇంకా ఎట్టి నిర్ణయాలు చేయలేదని శ్రీ చవాన్ చెప్పారు.

ధరల పెరుగుదల ఉత్పత్తి ద్రవ్యోల్బణస్థితి, వేతనాలు రాబడివిధానాలకు సంబంధించి ప్రధానంగా చర్చ జరుగుతున్నదని ఆయన చెప్పారు.

ప్రస్తుత సంవత్సరం అభివృద్ధి కార్యక్రమాలలో కోత వుంటుందా అని ప్రశ్నించగా ప్రధాన అభివృద్ధి కృషి పెట్టి అంతరాయం వుండబోదని ఆయన వివరించారు.

ధరల అదుపుకు నిర్దిష్ట చర్యలు

పంజాబ్ కాంగ్రెస్ రాజకీయ మహాసభలో సూచన

లూధియానా, సెప్టెంబర్ 17—ధరల పెరుగుదల దేశానికి తీవ్రమైన సమస్యగా పరిణమించిందని ధరలను అదుపుచేయడానికి నిర్దిష్టమైన చర్యలు అవసరమని పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు రాజకీయ మహాసభల ఆహ్వానసంఘం చెయిర్మన్ శ్రీ జోగేందర్ పాల్ పాంచే తమ స్వాగతోపన్యాసంలో సూచించారు

"నా దృష్టిలో మొత్తం ఆర్థిక ప్రగతి, దేశ భవిష్యత్తు ధరలను అదుపు చేయడంలో వుంది. పన్ను విధింపు విధానాన్ని పూర్తిగా మార్చాలి" అని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ సమస్యపై ప్రభుత్వ కృషిని ఆయన అభినందించారు.

ఇండో-సోవియెట్ సాంస్కృతిక ఒప్పందం

మాస్కోలో సంతకాలు

మాస్కో, సెప్టెంబర్ 17— భారతీయ సాంకేతిక, సాంస్కృతిక రంగాలలో విస్తృత సహకారానికి అవకాశం కల్పించే ఇండో-సోవియెట్ సాంస్కృతిక కార్యక్రమంపై నేడు సంతకాలు జరిగాయి.

సోవియెట్ విదేశాంగశాఖ కార్యాలయంలో సోవియెట్ ఉప విదేశాంగ మంత్రి వికోలాయ్ పీర్యూబిన్, భారత విద్యాశాఖ కార్యదర్శి శ్రీ టి. పి. సింగ్ సంతకాలు చేశారు.

ఈ కార్యక్రమం ఒక పంచవర్షపరిధికే రూపొందించారని, ఇకముందు రెండు పంచవర్షాల ఒకసారి నిర్ణయిస్తారని శ్రీ సింగ్ చెప్పారు.

స్వతంత్ర పార్టీ అధ్యక్షుడుగా శ్రీ పటేల్ ఎన్నిక

బెంగుళూరు, సెప్టెంబర్ 17— అఖిల భారత స్వతంత్ర పార్టీ అధ్యక్షులుగా శ్రీ హెచ్. ఎమ్. పటేల్ ఎన్నికయ్యారు.

శ్రీ మధు మెహతా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయారు.

ఇక్కడ జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈ క్రిందివారు కార్యనిర్వాహకులుగా ఎన్నికయారు.

ఉపాధ్యక్షులు: శ్రీ ఆర్. ఎన్. సింగ్ దేవ్, దండేకర్, రాజమాత గాయత్రీదేవి, సర్దార్ హర్భజన్‌సింగ్, శ్రీ జి. లచ్చన్న, గౌరవ కోశాధికారి శ్రీ మధు అమర్‌నే, సంయుక్త కార్యదర్శులు శ్రీ త్రిభువన్ త్రిపాఠి, బుంధ్రకాశ్. ఆర్, అర్య, డాక్టర్ హ్యూండీ, వై. జి. గౌడ్.

అమెరికాలో ఉద్యోగాలకోసం ఇండియా డాక్టర్ల పాట్లు

కౌలాలంపూర్, సెప్టెంబర్ 17— అమెరికాలో ఉద్యోగాలకోసం నిర్వహించే పరీక్షలకు హాజరయే నిమిత్తం అయిదువందల మంది భారత డాక్టర్లు ఇక్కడికి వచ్చారు.

అటువంటి పరీక్షలను ఇండియాలో నిర్వహించడానికి భారత ప్రభుత్వం తిరస్కరించడంవల్ల వీరు ఒక్కరోజు పరీక్షకోసం ఇంత శ్రమపడి ఇంతదూరం వచ్చారని "మలేమెయిల్" వార్తా పత్రిక వ్రాసింది.

అమెరికాలో జీతాలకు, వృత్తి పరిస్థితులకు ఆకర్షితులై ఎక్కువ మంది అక్కడకు వెళ్ళడంవల్ల ఇండియాలో మేధావుల కొరత ఏర్పడకుండా చేయడం కోసం ఇండియా ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రితం ఈ చర్య గైకొన్నది.



హైదరాబాద్‌లోని జూబిలీహాలులో ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశంగారి శతజయంత్యుత్సవాలను ప్రారంభించిన సందర్భంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేస్తున్న రాష్ట్రపతి శ్రీ గిరిని. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని ఫొటోలో చూడవచ్చు

హరిజన సంక్షేమం పథకాలఅమలుకు 40 వేలు మంజూరు

నల్లగొండ సమితిలో

నల్లగొండ, సెప్టెంబరు 18 — నల్లగొండ పంచాయతీ సమితి శాసనసభ్యుల సంఘం ఇటీవల జరిగిన సంఘ సమావేశంతో హరిజన సంక్షేమానికి సంబంధించిన వివిధ పథకాల అమలుకు 40 వేల రూపాయల మొత్తాన్ని మంజూరు చేసింది. సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ కంచర్ల రంగారెడ్డి అధ్యక్షత వహించారు.

సమితి వి. డి. ఓ., శ్రీ కమలాకర్ మిశ్రా హరిజన సంక్షేమానికి సంబంధించిన వివిధ పథకాల గురించి వివరించారు.

ఈ పథకాల అమలుకు సత్వర చర్యలు తీసుకోవలసిందని సమితి అధ్యక్షుడు శ్రీ కె. రంగారెడ్డి సమితి అధికారులను కోరారు.

పశ్చిమ గోదావరిలో సమితులకు 64 స్పెషియర్ల పంపిణీ

రెవిన్యూ బోర్డు సభ్యునిచే

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, సెప్టెంబర్ 18 — పశ్చిమ గోదావరి జిల్లాలో తెగుళ్లు మొదలైన వాటిని నివారించడానికి పవర్ స్ప్రేయర్లు ఉపయోగించే కార్యక్రమానికి మొన్న ప్రారంభోత్సవం జరిగింది.

ఈ సందర్భంలో మొన్న ఇక్కడి జరిగిన సభకు రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ కె. బి. లాల్ అధ్యక్షత వహించగా, తెగుళ్లు మొదలైనవాటిని నిరోధించడానికి తీసుకోవలసిన చర్యలను వివరించారు.

అనావృష్టి పరిస్థితులను తట్టుకొని ఎక్కువ పంట పండే వరి వంగడాల గురించి పరిశోధనలు జరపాలని వ్యవసాయ శాస్త్రజ్ఞులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

డెల్టా ప్రాంతాలలో గొట్టపు బావులను త్రవ్వే కార్యక్రమాన్ని ప్రారంభించవలసిందని. ఈ గొట్టపు బావులను త్రవ్వించి వాటిని ప్రత్యామ్నాయపు వ్యవసాయ నీటి వసరులుగా ఉపయోగించవలసిందని రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ కె. బి. లాల్ సూచించారు.

డెల్టా ప్రాంతాలలోని రైతులు ఏడాదికి మూడు పంటలు పండే వరి వంగడాలను ఉపయోగించేటట్లు చూడాలని కోరారు. ఎరువులు అరువు చేసే రైతులకు షెడ్యూల్డు బ్యాంకులలో పరపతి సౌకర్యాలుకల్పించాలని ఆయన సూచించారు.

ఆ తర్వాత రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ కె. బి. లాల్, జిల్లాలోని పంచాయతీ సమితులు వినియోగానికై జరీదు చేసిన 64 పవర్ స్ప్రేయర్లను ఆయా పంచాయతీ సమితులకు అందచేశారు.

ఏలూరు పట్టణంలోని మురికి కాలవలకి నివసిస్తున్న వారికి కేటాయించిన ఇళ్ళ స్థలాలకు సంబంధించిన పట్టాలను శ్రీ కె. బి. లాల్ వారికి పంపిణీ చేశారు. ఇళ్ళస్థలాల పట్టాలు పొందిన కుటుంబాలవారికి ఆయన దుస్తులను బహూకరించారు

తొలత పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మెట్ట ప్రాంతాలలో వర్షాభావాన్ని తట్టుకొని నిలబడగలిగే వరి వంగడాలను ఉపయోగించే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం అమలుద్వారా సాధించిన అభివృద్ధిని వివరించారు.

జిల్లాలో ఎక్కువ పంట పండే మూడు పైర్లు వేసే కార్యక్రమాన్ని అమలుపరచవలసిన అవసరాన్ని ఆయన పేర్కొన్నారు.

పట్టణంలోని మురికివాడలలో నివసించే పేదలకు గృహవసతి కల్పిస్తూ వారికి దుస్తులు బహూకరించినందుకు శాసన సభ్యుడు శ్రీ మాలే వెంకటనారాయణ హర్షం ప్రకటించారు. వ్యవసాయ శాఖ అదనపు డైరెక్టర్ మహ్మద్ శ్రీ ఖాదరుద్దీన్ ప్రసంగిస్తూ, ఎక్కువ ఫలసాయాన్ని ఇచ్చే జొన్న, మొక్క జొన్న మొదలైన పంటలు రైతుల దృష్టిని ఆకర్షించకపోవడం పట్ల విచారాన్ని వ్యక్తం చేశారు.

భారత గ్రామాలపై పాక్ సైనికుల కాల్పులు

ఒక మహిళ మరణం

కరీంగంజ్, సెప్టెంబరు 17— అస్సాంలోని కచార్ జిల్లా లాండు, మొహిశాసన్ సుతార్ కండీ గ్రామాలపై పాక్ సైనికులు కాల్పులు జరపగా ఒకమహిళ మరణించినట్లు అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

కొన్ని గంటలపాటు జరిగిన కాల్పులలో పెక్కు ఎకరాలు కూడా దగ్ధమైపోయినవి.

కచార్‌జిల్లా పరిహద్దులో బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ సైన్యం ఎక్కువగా వున్నట్టు తెలుస్తున్నది.

రహమాన్ కేసు దర్యాప్తు ముగింపు

త్వరలో ప్రభుత్వానికి ట్రిబ్యునల్ నివేదిక సమర్పణ

లాహోర్, సెప్టెంబర్ 17— షేక్ ముజిబుర్ రహమాన్‌ను విచారించడానికి నియమించబడిన ప్రత్యేక సైనిక ట్రిబ్యునల్ దర్యాప్తు ముగించింది. నివేదికను త్వరలో ప్రెసిడెంట్ యాహ్యాఖాన్‌కు సమర్పించరాదని ఉర్దూ భాషాపత్రిక "ఇమ్రోజ్" వెల్లడించింది.

నివేదింపబడిన అవామీలీగ్ పార్టీ నాయకుడు రహమాన్ మార్చి 25 వ తేదీనుంచి నిర్బంధంలో వున్నారు.

రహమాన్‌ను బాగా చూస్తున్నారని, ప్రభుత్వ డాక్టరు రోజూ ఆయనను పరీక్షిస్తున్నారని అధికారవర్గాలద్వారా తెలిసినట్టు పత్రిక వెల్లడించింది.

విల్లీ బ్రాంట్‌తో బ్రెజ్నెవ్ చర్చలు

మాస్కో, సెప్టెంబర్ 17 — సోవియెట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి లియొనిడ్ బ్రెజ్నెవ్, పశ్చిమ జర్మనీ వైస్ ఛాన్సలర్ విల్లీ బ్రాంట్‌తో చర్చలు జరిపారు.

బరోపా భద్రత, పరస్పర అవగాహన దాయకమైన అంతర్జాతీయ సమస్యలు వీరి చర్చలలో ప్రస్తావనకు వచ్చినట్టు "టాస్" వెల్లడించింది.

కుటుంబ నియంత్రణ బోర్డు ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17— కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను శీఘ్రగతిని అమలు జరపడానికి వీలుగా కేంద్ర ఆరోగ్య శాఖ, కుటుంబ నియంత్రణ బోర్డును ఏర్పాటు చేసింది.

ఏడుగురు సభ్యులు గల ఈ బోర్డు కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను సమీక్షించడంతో పాటు, ఆయా రాష్ట్రాలకు, కార్యక్రమాలను అమలుజరిపే శాఖలకు చేసే సహాయం గురించి కూడా పరిశీలిస్తుంది.

కొత్తగా లక్ష టెలిఫోన్ కనెక్షన్స్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17—1971ఏప్రిల్ నుంచి 1972 మార్చి వరకు కొత్తగా లక్ష టెలిఫోన్ కనెక్షన్స్ ఇస్తారని అంచనా వేస్తున్నారు.

1970-71 సంవత్సరానికి 80 వేల టెలిఫోన్ కనెక్షన్స్ ఇచ్చారు.

ఎక్స్ఛేంజీలలో గల అవకాశాలను పూర్తిగా వినియోగించుకొనాలని ప్రచారం జరుగుతున్నది.

కన్ననూర్‌లో హత్య

కన్ననూర్, సెప్టెంబర్ 17— ఇక్కడ ఆస్పత్రిలో జనసంఘ్ కార్యకర్తగా చెప్పబడుతున్న ఒక వ్యక్తి ప్రేలుడు పదార్థాల వల్ల తగిలిన గాయాలతో మరణించాడు.

రామందాలి పంచాయతీలోని తడతిల్ గ్రామంలో కొందరు అజ్ఞాత వ్యక్తులు ఈయనను గాయపరచినట్టు తెలుస్తున్నది.

పోలీసులు హుటాహుటీని ఆ ప్రదేశానికి వెళ్ళారు. ఇంతవరకు అరెస్టులు జరగలేదు.

విద్యార్థుల ఆందోళనగా ప్రారంభమైన తెలంగాణా ఉద్యమం చరిత్ర — ఒక సమీక్ష

హైదరాబాద్, సెప్టెంబర్ 18 — అధికార కాంగ్రెసులో విలీనం కావాలని తెలంగాణా ప్రజాసమితి రాష్ట్ర కార్యవర్గం నిన్న పాయింత్రం చేసిన తీర్మానంతో 1969 సంవత్సరం ప్రారంభంలో ప్రారంభమైన ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఆందోళన ముగిసింది.

ఈ ఆందోళన విద్యార్థుల ఉద్యమంగా ప్రారంభమైంది. తెలంగాణా ప్రాంతం వారికి రక్షణలుకొనసాగించాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులలో ఒక వర్గం ఆందోళన ప్రారంభంగా ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేయాలని రెండవ వర్గం కోరింది.

ఇది అవకాశంగా తీసుకుని కొంతమంది జర్నలిస్టులతో మొదలు పద ముగ్గురు కలసి 1969ఫిబ్రవరి నెలలో తెలంగాణా సమస్యను ఏర్పాటు చేశారు తరువాత కొద్ది రోజులలోనే ఇతరులు అందులో చేరడంతో తెలంగాణా ప్రజాసమితిగా రూపుదాల్చింది. ఉపఎన్నికలలో తెలంగాణా ప్రజాసమితి టిక్కెట్టుపై శాసన సభకు ఎన్నికైన వ్రత్త శాసనసభ్యుడు శ్రీ ఎ. బదన్ మోహన్ ఆ సమితికి ప్రథమ అధ్యక్షులు.

సమితి ప్రారంభించిన ఆందోళనకు త్వరలోనే ప్రజలలో సమ్మోదన లభించింది త్వరలోనే రాజకీయవేత్తలు సమితిలో సభ్యులుగా చేరారు. 1969 మే 22 వ తేదీన డాక్టరు ఎం. చెన్నారెడ్డి సమితి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

ఆ ఆందోళన దావానలం తెలంగాణా ప్రాంతంలోని అన్ని ప్రాంతాలకు వ్యాపించింది. త్వరలోనే హింసాయుత రూపం తీసుకోవడంతో మామూలు బాట జీవనానికి అంతరాయం కలిగింది. సుమారు తొమ్మిది నెలలపాటు విద్యార్థులు తరగతులకు హాజరు కాలేదు. సుమారు ఎనిమిదివేల ఉద్యోగులు 31 రోజులపాటు సమ్మెచేశారు. అనేక సార్లు "తెలంగాణా బంద్"లు జరిగాయి.

అనేక నెలల పాటు రాష్ట్రం రణరంగాలోను, ఆ ప్రాంతంలోని అనేకప్రధాన ప్రాంతాలలోను నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయి అనేక సార్లు పోలీసు కాల్పులు, లాఠీ ఛార్జులు జరిగాయి అనేక మంది నాయకులను, ప్రజలను పోలీసులు అరెస్టు చేశారు.

పోలీసు కాల్పులలో మృతుల సంఖ్య దాదాపు 60 అని ప్రభుత్వం తెలియజేయగా, సుమారు 350 మంది వరకు చనిపోయారని సమితి నాయకులు ప్రకటించారు.

1969 జూన్ నెలలో ఆందోళన తీవ్ర స్థాయిలో వున్నసమయంలో, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి హుటాహుటీని విమానంలో రాత్రిపూట హైదరాబాద్ వచ్చి, ఆందోళన కారుల నాయకులతో చర్చలు జరిపి. అదే రోజు తెల్లవారు ఝామున ఢిల్లీ తిరిగి వెళ్ళిపోయారు

అమెరాక తరువాత, అప్పటి హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ హైదరాబాద్ వచ్చి రెండురోజులున్నారు.

రాష్ట్రపతి పాలన ఏర్పాటు చేయాలని అప్పుడు పలువురు కోరారు.

ఆందోళనను అణచడం విషయంలో ముఖ్యమంత్రితో విభేదాలు రావడంతో బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో మంత్రి అయిన శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ మంత్రి పదవికి (1969 ఫిబ్రవరి) రాజీనామా ఇచ్చారు. తరువాత ప్రత్యేక తెలంగాణా కోర్కెను సమర్థించారు.

ఆ తరువాత 1969 జూన్ నెలలో తెలంగాణా మంత్రులందరూ మూకుమ్మడిగా రాజీనామా చేయడంతో, తాను పదవి నుంచి వైదొలగుతానని ముఖ్యమంత్రి తెలియజేశారు. కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి పంపించిన సూచనను అధిష్ఠానవర్గం రాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీకి పంపించింది, అప్పటి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప, శ్రీ కామరాజ్‌ల సమక్షంలో రాష్ట్ర లెజిస్లేచర్ పార్టీ శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వంపై విశ్వాసం ప్రకటించి వెంటనే నాయకత్వంమార్పు చేయకూడదని తీర్మానించింది. అయితే, మామూలు పరిస్థితులు ఏర్పడిన తరువాత నాయకత్వం తెలంగాణా నాయకునికి అప్పగించేయడానికి పార్టీ సుముఖత వెలిబుచ్చింది.

అప్పటినుంచి నెమ్మదిగా మామూలు పరిస్థితి ఏర్పడసాగింది. తెలంగాణా ఆందోళన రాజ్యాంగ పద్ధతులను అనుసరించింది. నగర వియోజకవర్గం నుంచి అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికలో ప్రజాసమితి మొదటి విజయాన్ని సాధించింది.

కొద్ది నెలల తరువాత గ్రామీణ వియోజక వర్గంలో జరిగిన ఉప ఎన్నికలలోకూడా ప్రజా సమితి రెండవ విజయం సాధించింది. రెండు ఉప ఎన్నికలలోను సమితి అభ్యర్థులకు అత్యధిక మెజారిటీ లభించింది.

ఇటీవల జరిగిన మధ్యంతరం ఎన్నికల సందర్భంలో చర్చలకు ప్రజాసమితి నాయకులు డాక్టర్ చెన్నారెడ్డిని ప్రధాని ఆహ్వానించారు చర్చలు ఫలం కాలేదు సమితి రాజకీయ పార్టీగా మార్పుచెంది. ఆ ప్రాంతంలోని 14 లోకసభ స్థానాలలోను 10 స్థానాలను సమితి గెలుచుకుంది.

ఎన్నికల అనంతరం కాంగ్రెసు అధిష్ఠాన వర్గం, ప్రజాసమితి నాయకుని మధ్య తిరిగి చర్చలు ప్రారంభమయ్యాయి. తెలంగాణా సమస్య పరిష్కారానికి వీలుగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పదవినుంచి వైదొలగాలని కాంగ్రెసు అధిష్ఠాన వర్గం నిర్ణయం చేయడంతో, కాంగ్రెసులో విలీనం చేయాలని సమితి కార్యవర్గం తీర్మానించింది.

గత 15 వ తేదీన శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజీనామా యిచ్చారు. కాంగ్రెస్ విలీనం కావాలని నిన్న సమితి కార్యవర్గం తీర్మానించింది.

"డాక్టర్ చెన్నారెడ్డి రాజకీయ చతురత"

సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ మాధవరెడ్డి "అభినందనలు"

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 18 — 'సాహసోపేతంగా వ్యూహాని మార్చినందుకు రాజకీయ చతురతతో వేసినందుకు" డాక్టర్ చెన్నారెడ్డిని సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎం. మాధవరెడ్డి "అభినందించారు."

కాంగ్రెసుతో విలీనం కావాలని ప్రజాసమితి కార్యవర్గం చేసిన తీర్మానంపై శ్రీ మాధవరెడ్డి చేసిన వ్రతికా ప్రకటనలో ఈ అభినందనలు తెలియజేశారు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రానికి అనుకూలంగా ఆరు నెలల క్రితం తెలంగాణా ప్రజలు కాంగ్రెసు పార్టీకి వ్యతిరేకంగా ఓటుచేశారు. ఇప్పుడు డాక్టర్ రెడ్డి ప్రత్యేక రాష్ట్రానికి వ్యతిరేకంగా, కాంగ్రెసు పార్టీకి అనుకూలంగా తీర్పు ఇచ్చారు.

"ఆసాధారణమైన ఇటువంటి అద్భుత చర్య చేయడం ప్రత్యేక తరహా రాజకీయ వేత్తలకు మాత్రమే సాధ్యం" అని శ్రీ మాధవరెడ్డి అన్నారు.

పోటీ తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 18 — అధికార కాంగ్రెసులో చేరాలని తెలంగాణా ప్రజాసమితి చేసిన నిర్ణయం ఆ ప్రాంత ప్రజలకు "ద్రోహం చేయడమేనని" పోటీ సమితి అధ్యక్షుడు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి వర్ణించారు.

ఆయన విన్న చేసి ఒక ప్రకటనలో కాంగ్రెసువారితో మాత్రమే కూడిన సమితిలో ఒక వర్గం చేసిన నిర్ణయం ప్రత్యేక తెలంగాణాకోసం గతంలో ఆందోళనచేసి ఇంకా ఆందోళన కొనసాగిస్తున్న వారందరి నిర్ణయం కాదని. అందువల్ల ఆ నిర్ణయం తెలంగాణా ప్రజలను బద్ధులను చేయదని ఆయన తెలియజేశారు.

సభలు - సమావేశాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 18 — ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి రవయితల సంఘం వారి నెలవారీ సమావేశం ఈనెల 19 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు న్యూసైన్సు కళాశాలలో జరుగుతుంది.

తాడికొండ సమితిలో తిరిగి దారి దోపిడీ

ప్రజలలో భయోత్పాతం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడికొండ, సెప్టెంబరు 18— గుంటూరు జిల్లా తాడికొండ సమితికి చెందిన విడుముక్కలలోని 25 మంది దుండగులు 15వ తేదీ అర్ధరాత్రి ఒంటి గంట, రెండు గంటల మధ్యలో పిడుముక్కల-మోతడక గ్రామం మధ్యలో అమరావతి రోడ్డుమీద ఒక లారీ ఆపి అందులోని డ్రయివరు, ఇతరులవద్ద వున్న అయిదు బంగారపు ఉంగరాలను మూడు రిస్టు వాచీలను, నగదు రు. 220 లను దోచుకున్నారు. లారీ "పి" టుక్‌ను కూడా వీరు అపహరించారు.

వీరే ఒక ఫోర్డు టాక్సీని ఆపి అందులోని ప్రయాణీకులవద్ద, డ్రయివరు వద్ద రు. 50 లను దోచుకొన్నారు.

మరునాటి ఉదయం తాడికొండ పోలీసు స్టేషన్ వారికి అందిన సమాచారం ప్రకారం వెళ్ళి పిడుముక్కలకు చెందిన 30 మందిని కస్టడీలోకి తీసికొని తాడికొండ పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్ళారు.

తాడికొండ పోలీసు సబ్-ఇన్స్పెక్టరు శ్రీ టి. రామయ్య తమ సిబ్బంది సహాయంతో దర్యాప్తు జరుపుతున్నారు.

పోయిన వస్తువులలో కొన్ని నేరస్థులవద్ద దొరికాయి.

ఇది ఈ సమితిలో రెండవ దోపిడీ. క్రితం నెలలో తాడికొండలో మొదటి దోపిడీ జరిగినది.

వీటివలన ఈ ప్రాంతం గ్రామ ప్రజలు భయభ్రాంతులు అవుతున్నారు.

నందిగామ తాలూకాలో ఋణాల వసూళ్ళకోసం బ్యాంకివారి జప్తులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నందిగామ, సెప్టెంబరు 18 — కృష్ణాజిల్లా నందిగామ తాలూకాకు చెందిన కాండ్రపాడు, చెర్వుకొమ్ముపాలెం గ్రామాలలో విజయవాడ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకివారు ఋణాలు బాకీవున్నవారి ఆస్తులను జప్తులుచేస్తున్నారు.

నాలుగు సంవత్సరాలనాడు వసూలుచేయవలసిన బాకీలను వసూలు చేయకుండా ప్రస్తుత కాటక పరిస్థితిలో ఫైనాంగంపై పడి ఇప్పుడు వసూల్ చేయడం భావ్యం కాదని ఇక్కడి రైతాంగం అంటున్నారు.

ప్రభుత్వం సత్వర చర్యలను గైకొని ఋణాల వసూళ్ళపై వాయిదా వేయించవలసినదిగా కోరుతున్నారు.

దక్షిణ మధ్య రైల్వే నోటీసు

దిగువ తెలియపర్చబడిన రైళ్ళలో అలారం చైను పనిచేయు పద్ధతిని నిలుపుదల చేయబడుతుందని యిందుమూలమున సమస్త జనులకు తెలియపర్చడమైనది.

నెం. 53 మద్రాసు - హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్

నెం. 54 హైద్రాబాద్ - మద్రాసు ఎక్స్‌ప్రెస్ కాజీపేట—విజయవాడ రైల్వే స్టేషన్ల మధ్య 20-9-1971 నుంచి 5 మాసాలపాటు.

పైన పేర్కొన్న సెక్షనులో టిక్కెట్టులేని ప్రయాణీకులు, సంఘ వ్యతిరేక శక్తులు, స్మగ్లర్స్ వగైరాలు అనవసరంగా అలారం చైన్‌లు యధేచ్ఛగా వుపయోగిస్తూ రైళ్ళను అనవసరంగా డిటైన్ చేయడం కారణంగా ప్రయాణీకులకు అసౌకర్యము, ఇబ్బంది కలుగుతున్నది. అందుచేత ఆ కమంగా అలారం చైను ఉపయోగించు పద్ధతిని ఆపుచేయుటకు రైల్వేవారు యీ కఠినమైన చర్యను తీసుకొనుటకు పూనుకోవలసి వచ్చింది.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్,
సికింద్రాబాద్.

టెండరు నోటీసు

ఈ దిగువ సదహరించిన పనులకు 5-10-71 తేదీ సా॥ 4 గం॥ల వరకు సీల్డు టెండరు ఫారములు కమిషనర్‌గారిచే తీసుకొనబడును. యితర వివరములు ఆఫీసు తెలుసుకొనవచ్చును.

	ఎస్టిమేటు మొత్తం	ధరావత్తు
	రు.	రు.
(1) R.S. No. 38 మరియు 49/8 లోగల స్థలములో ఎల్లిక్ లిథ్రస్కు యిటికల గోడలు కట్టుట	2840/-	145/-
(2) మునిసిపల్ ఏరియాలోని రోడ్డుకు ప్యాచీ రిపేర్సు చేయుటకు మెటీరియల్ సప్లయి చేయుట.	3200/-	165/-

(సం) బి. పెదకాపు
కమీషనర్
నర్సాపురం మునిసిపాలిటీ

నర్సాపురం
ది. 15-9-71

భరణికం గ్రామ పంచాయతీ టెండరు నోటీసు

విశాఖపట్టణంజిల్లా, అనకాపలి తాలూకా భరణికం గ్రామ పంచాయతీలో ఈ క్రింద సదహరించబడిన పనులు చేయించుటకుగాను తే 22-9-71 ది సా॥ 3-00 గం॥ల వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయతీ సర్పంచ్‌గారిచేగాని, లేక వారి వలన అధికారము పొందినవారిచేగాని టెండర్లు తీసుకొనబడి అదేరోజు సాయంత్రము 4.00 గం॥లకు హాజరయిన టెండరుదార్లు యెదట తెరవబడును. ప్రతి టెండరుదారు నిర్ణీత డిపాజిట్టు పంచాయతీ ఆఫీసునందు చెల్లించిగాని లేక బ్యాంకులో "గ్రామ పంచాయతీ నిధులకు" చెల్లించి టెండరు దాఖలు చేయవలెను డిపాజిట్టు చెల్లించక దాఖలు చేయు టెండర్లు నిరాకరించబడును.

టెండరు ఏ విధమైన కారణము తెలుపకయే ఏ టెండరుగాని, అన్ని టెండర్లుగాని నిరాకరించుటగాని, రద్దు చేయుటగాని ఈ క్రింది పంతకము చేసినవారికి అధికారము గలదు. ఇతర విషయములు ఆఫీసు ప

"నిత్యావసర వస్తువుల ధరలు పెంచితే, కంట్రోల్స్ విధించక తప్పదు"

—కేంద్ర ప్రభుత్వ అధికారి హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18—

కొరతవున్న సమయాలలో వాణిజ్యవర్గాలు నిత్యావసర వస్తువుల ధరలను పెంచినట్టయితే, ప్రభుత్వం ధరల పంపిణీ కంట్రోల్స్ విధించక తప్పదని పారిశ్రామికాభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీ బి. బి. లాల్ హెచ్చరించారు.

అధిక ధరలద్వారా విపరీతమైన లాభాలు సంపాదించాలనుకునే తత్వాన్ని విరోధించుకొనడంద్వారా పరిశ్రమలే వారు ఆత్మ విగ్రహం ప్రదర్శించాలని ఆయన సూచించారు.

అఖిల భారత ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఎన్. మోదీ చేసిన విందులో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయాలు చెప్పారు.

ధరలను అదుపు చేయడంలో పరిశ్రమలు సామాజిక బాధ్యతను నిర్వర్తించకపోతే, ధరలపై కంట్రోల్స్ విధించాల్సిన పరిస్థితి తటుకొనవచ్చు ప్రభుత్వానికి కష్టం కాగలదని ఆయన అన్నారు.

ప్రభుత్వం అనుసరించే సాంఘిక ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా పరిశ్రమలవారు వ్యవహరించాలని ఆయన కోరారు.

పరిశ్రమల నిర్వహణను విస్తృతంచేయాలన్న ప్రభుత్వం విధానం దృష్ట్యా కొన్ని అంశాలకు విధింపడం జరిగిందని ఆయన అన్నారు.



సింగపూర్ ప్రెసిడెంట్ షియర్స్‌ను రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి సతీసమేతంగా కలుసుకున్నప్పటి చిత్రం

—రేడియో ఫొటో

పశ్చిమాసియాలో శాంతి సాధనకు అమెరికా కృషి: ఇజ్రాయెల్ సమర్థన

టెల్‌అవీవ్, సెప్టెంబర్ 18—

పశ్చిమ ఆసియాలో శాంతిసాధనకు చొరవతీసుకొనగలమని అమెరికా ప్రకటించి 24 గంటలు కాకపూర్వమే నిక్సన్ ప్రయత్నాలపట్ల ఈజిప్టు ప్రెసిడెంట్ అన్వర్ సాదాత్ బహిరంగంగానే నిరాశను వ్యక్తంచేశారు. అయితే అమెరికా ప్రతిపాదనను ఇజ్రాయెల్ గట్టిగా సమర్థించింది.

ఒక పత్రికకు ఇజ్రాయెల్ విదేశ వ్యవహారాల మంత్రి అబ్బా ఎబన్ ఒక ఇంటర్వ్యూలో ఇలా అన్నారు.

"మనం శ్రద్ధగా కృషిచేయవలసిన పెద్ద విషయం ఇదేనని ఇంకా అనుకొంటునే వున్నాను."

సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ఇజ్రాయెల్ వైఖరిని వివరిస్తూ అలా అన్నారు.

ఇంటర్వ్యూ ఈ వారారంభంలో జరిగింది. అయితే ప్రకటించడం మాత్రం విన్న జరిగింది.

"పాక్షిక పరిష్కారం మధ్యప్రాచ్యం లోని అత్యంతకీలకమైన సూయెజ్ కాలువకు సంబంధించింది.

"సూయెజ్ కాలువ సమస్య ప్రధానమైనది. ఎందుకనంటే అక్కడ ఈ జి ప్టు సైన్యాలేకాక పెద అణ్యస్త్రదేశం (రష్యా) సైన్యాలను వుంచింది.

"పాక్షిక పరిష్కారం తీసుకొనినట్టయితే సంప్రతింపులకు, సంపూర్ణ పరిష్కారానికి ప్రోత్సాహం కలిగిస్తుందని నా ప్రగాఢ విశ్వాసం" అని ఎబన్ అన్నారు

మొత్తం పశ్చిమాసియాలో శాంతి సాధనకు ఆటు లేక ఎదు మార్గాలు వున్నవని అన్నారు.

మొరాక్కో వైఖరి

న్యూయార్క్, సెప్టెంబరు 18— జరూసలెంలో యూదుమతస్థుల ప్రభావం అధికం చేయడానికి ఇజ్రాయెల్ చేస్తున్న కృషి క్రమంగా గాజా ప్రాంతానికి జోర్డాన్ పశ్చిమ తీరానికి వ్యాపింపగలదని బక్కరాజ్య సమితిలో మొరాక్కో రాయబారి మెహిమెరాంబి జెంటారీ అన్నారు.

జోర్డాన్ విజ పైపై సమితి భద్రతా సంఘం గురువారంనాడు సమావేశమైన సందర్భంలో ప్రసంగిస్తూ అలా అన్నారు.

ఇజ్రాయె యుద్ధ విమానంలి పేలుడు

టెల్‌అవీవ్, సెప్టెంబర్ 18— ఇజ్రాయెల్ వైమానిక దళానికిచెందిన బోయింగ్ స్ట్రాటో క్రూయిజర్ విమానాన్ని ఈజిప్టు సైనిక దళాలు విన్న కూల్చివేసినట్లు ఆ విమానంలో ఎదురు నిల్చింది దనిపోయినట్టు సైనిక దళాల ప్రతినిధి విన్న రాత్రి ప్రకటించారు.

ఈజిప్టు అలా విమానాన్ని కూల్చివేయ వెయ్యం తమను రెచ్చగొట్టడమే అవుతుందని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి మోషే దయాన్ విన్న అన్నారు.

గోలామీర్ వ్యాఖ్య

సూయెజ్ కాలువ పొడవున యుద్ధం పునఃప్రారంభమయే అవకాశాలు లేక పోలేదని ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి గోల్డామీర్ అభిప్రాయపడినట్లు డిపిఎ వార్తాసంస్థ పేర్కొన్నది.

విన్న ఆమె టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ యుద్ధాన్ని ఇజ్రాయెల్ ప్రారంభించాలదని స్పష్టీకరించారు.

'అపారనష్టంతర్వాత పదవీ విరమణ త్యాగం కానేరదు'

శ్రీ బ్రహ్మానందరెడ్డి వైఖరిపై రైతు నాయకుని వ్యాఖ్య

హైదరాబాద్, సెప్టెంబరు 17— పోరాడం పాడు యువ కృషక సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజారెడ్డి నేడొక ప్రకటన చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎవరు ఉండాలనే విషయాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరకు వదలి వేయాలన్నారు.

ముఖ్యమంత్రి పదవికి శ్రీ బ్రహ్మానంద రెడ్డి రాజీనామా ఇవ్వడం త్యాగమని పేర్కొనకూడదని, తెలంగాణాలో ధన, ప్రాణనష్టం ఎంతగానో జరిగే వరకు, చివరి దాకా పదవిని అంటి పెట్టుకొని గత్యంతరం లేని పరిస్థితులలో పదవిని వదలి కోవడం త్యాగం అనిపించుకోదని ఆయనఅన్నారు.

కాకతీయులనాటి శాసనాలు

కరీంనగర్ జిల్లా గ్రామంలో బయల్పడిన వైనం

హైదరాబాద్, సెప్టెంబర్ 17— కరీంనగర్ జిల్లా శనిగరం గ్రామంవద్ద కాకతీయ కాలానికి చెందిన మూడు శాసనాలు దొరికిన వని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పురావస్తు పరిశోధన శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ బి. వి. పరబ్రహ్మశాస్త్రి వెల్లడించారు.

ఇవి ఒకటవ కాకతీయ ప్రోలరాజు, ఆయన కుమారుడు దేవరాజు, ఆయన కుమారుడు రెండవ ప్రోలరాజు పరిపాలనకు సంబంధించి నవని ఆయన చెప్పారు. మొదటిది క్రీస్తుశకం 1053 సంవత్సరం నాటిది, రెండవది 1107 వ సంవత్సరం నాటిది. మూడవది 1149 వ సంవత్సరం నాటిది.

1053 వ సంవత్సరంనాటి శాసనం మిక్కిలి ప్రాముఖ్యం కలదని, ఆ రాజు పరిపాలనకు సంబంధించి దొరికిన శాసనం ఇది ఒక్కటేనని ఆయన చెప్పారు.

నల్గొండ జిల్లా కొండాపాక గ్రామంలో పశ్చిమ చాళుక్య కాలానికి చెందిన ఏడు శాసనాలు దొరికినవి.

నిజామాబాదులో జండా జాతర

నిజామాబాద్, సెప్టెంబర్ 18— ఇక్కడి బాలాజీ మందిర్‌లో ఇటీవల జరిగిన జండా జాతరకు స్థానిక పౌరులతోపాటు మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన వేలాది భక్తులు హాజరైనారు. బాలాజీమందిర్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ ఎం. గంగారెడ్డి ఉత్సవాలకు వచ్చే యాత్రికులకోసం భారీఎత్తున వసతిసౌకర్యాలు కల్పించారు. వుత్సవం సందర్భంగా ఇక్కడకు వచ్చిన భక్తులు బాలాజీ మందిర్ హుండీలో వేసిన కానుకలలో రెండువేల రూపాయల నగదు, వెండి, బంగారు వస్తువులు వున్నట్లు తెలుస్తున్నది.

కరీంనగరంలో జిల్లా పరిషత్తుల అధ్యక్షుల సమావేశం

విశాఖపట్నం, సెప్టెంబరు 18— తెలంగాణాలోని నాలుగు జిల్లాలు, విశాఖపట్నం, అదిలాబాదు, వరంగల్లు, కరీంనగరం జిల్లా పరిషత్తుల అధ్యక్షుల సమావేశం ఈ నెల 24 25 వ తేదీలలో జరుగుతుంది. పరిషత్తుల కార్యదర్శులు కూడ సమావేశంలో పాల్గొంటారు.

పాకిస్తాన్ విమానాల తరిమివేత

భారత వైమానిక దళంచే

షిల్లాంగ్, సెప్టెంబర్ 17 — ఖాసీ, జైంతియా హిల్స్ ప్రాంతంలో విన్న భారత గగన పరిధిని ఉల్లంఘించిన రెండు పాకిస్తాన్ బాంబర్ జెట్ విమానాలను భారత వైమానిక దళపు విమానాలు తరిమివేసినవని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

పాకిస్తాన్ విమానాలు సిల్హెట్ వద్దవున్న ఒక స్థావరంనుంచి వచ్చినవని తెలుస్తున్నది.

పాకిస్తాన్ విమానాలు భారత గగనంలో అక్రమంగా ప్రవేశించినట్టు ధృవీకరించబడిన మొదటి వార్త ఇది.

అమ్మకం పన్ను సవరణకు చర్యలు

సలహాసంఘంతో సంప్రతించకుండా జరపబోమని శ్రీ బి.ఆర్. సుందరం హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 18— పునర్నిర్మించ బడుతున్న అమ్మకం పన్ను సలహా సంఘంతో సంప్రతింపకుండా, అమ్మకం పన్ను సవరణకు సంబంధించి ఎటి చర్యలు కొనబోమని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పన్నుల కమిషనర్ శ్రీ బి. ఆర్. సుందరం హామీ ఇచ్చారు.

అమ్మకం పన్ను దక్షిణ మండలం కౌన్సిల్ సభ్యుల గౌరవార్థం ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలులు ఏర్పాటు చేసిన విందు సందర్భంగా ప్రసంగిస్తూ ఆయన ఈ హామీ నిచ్చారు.

భూతలింగం కమిటీ నివేదికను వాణిజ్య పన్నుల శాఖ క్షుణ్ణంగా పరిశీలించింది. ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఆయన చెప్పారు. మరొక గోష్ఠి జరుగుతుంది. అప్పుడు అమ్మకం పన్ను వసూలుకు సంబంధించి అన్ని అంశాలను కూడా సమగ్రంగా చర్చిస్తారని ఆయన చెప్పారు.

అంతకుముందు వాణిజ్య పరిశ్రమల మండలుల సమాజ అధ్యక్షులు శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ ప్రసంగిస్తూ, అమ్మకం పన్ను బదులు ప్రస్తుతంవున్న ఎక్సయిజ్ సుంకాల వృద్ధి కొనసాగించడమే కాక, దాని పరిధిని ఇంకా వస్తువులకు కూడా విస్తరించవేయాలని సిఫార్సు చేసిన భూతలింగం కమిటీ నివేదికను గురించి ప్రస్తావించారు.

జిల్లా స్థాయిలో కూడా సలహా సంఘాలను నియమించాలని ఆయన సూచించారు.

ఉపాధ్యక్షులు శ్రీ రమేష్‌చంద్రలహోటి వందన సమర్పణ చేశారు.

కాంగ్రెస్‌లో విలీనం: ప్రజా సమితి కౌన్సిల్ ఆమోదం

(1 వ పేజీ తరువాయి)

తొనే అంతా తేల్చి వేశారు" అని వ్యాఖ్యానించారు

తీర్మానంపై ప్రసంగించిన వారిలో ఇద్దరు ముగ్గురు తప్ప మిగిలిన వారందరు దాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని కౌన్సిల్ సభ్యుడు, హనుమకొండలో సమితి తరపున చురుకుగా పనిచేస్తున్న నాయకుడు శ్రీ ఎమ్. సత్యనారాయణ చెప్పారు. అసలు ఓటింగ్ జరగలేదని ఆయన అన్నారు.

రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు 350 మంది లోను 315 మంది నేటి సమావేశానికి హాజరయారని డాక్టర్ చెన్నారెడ్డి పత్రికా విలేకరులతో చెప్పారు.

విదేశ పర్యటన నుంచి తిరిగి వచ్చిన శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి కూడా సమావేశంలో పాల్గొన్నారు.

విలీనం తీర్మానాన్ని ప్లాట్ఫారంపైనుండి శ్రీ కె. ఎల్. బి. గిరి ప్రతిపాదించగా, మరొక ఎమ్. పి. శ్రీ ఎమ్. సత్యనారాయణరావు బలపరచారు.

సమావేశం భవనం వెలుపల జరిగిన పద్మనాలను గురించి ప్రస్తావించి, అందులో వాల్గొన్న వారు ప్రజాసమితికి చెందిన వారు కాని శ్రీ చెన్నారెడ్డి అన్నారు వారు "పోటీ ప్రజాసమితి" వారని ఆయన వ్యాఖ్యానించారు.

తెలంగాణా సమస్య పరిష్కారానికి ఆరు అంశాల సూత్రాన్ని దాదాపు అందరు ఆమోదించారని డాక్టర్ రెడ్డి అన్నారు. పూర్తిగా అతివాదిగావున్న ఒక సభ్యుడు కూడా ఆరు అంశాలను ఒకేసారి ఆమోదించి వున్నట్టయితే తమకు సంతృప్తి కలిగి వుండేదని అన్నారని ఆయన వెల్లడించారు. అయితే ఆ "అతివాది" పేరు చెప్పలేదు.

అంతా సవ్యంగా జరిగింది మొదట వ్యతిరేకించి వారు కొందరు వున్నారు. అయితే చివరికి వారు కూడా అంగీకరించి తీర్మానాన్ని బలపరచారు." అని శ్రీ చెన్నారెడ్డి వివరచరచారు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో అసువులు అర్పించిన మృతవీరులకు జోహారు లర్పిస్తూ కౌన్సిల్ ఒక తీర్మానం చేసింది. తెలంగాణా పోరాటంలో పాల్గొన్న ఉద్యోగులకు, ఎన్. జి. ఓ.లకు, ఇతర కార్యకర్తలకు కౌన్సిల్ కృతజ్ఞత తెలియచేసింది. తెలంగాణా సమస్యకు ఆమోదయోగ్యమైన పరిష్కార సాధనకు తోడ్పడిన వారిని అందరిని కౌన్సిల్ అభినందించింది.

ట్రేడ్ యూనియన్ నాయకుడు మహదేవ్‌సింగ్ ఖండన

సీనియర్ ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ బి. ఎన్. మహదేవ్‌సింగ్ ఒక ప్రకటన చేస్తూ, కాంగ్రెస్‌తో సమితి విలీనకరణను ఖండించారు. ప్రజలను రాజకీయంగా మోసం చేయడమేనని ఆయన అన్నారు.

ప్రత్యేక రాష్ట్రం సాధిస్తామని చేసిన ఎన్నికల ప్రణాళికకు, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించకపోతే రాజీనామా చేస్తామని సమితి ఎమ్. పి. ల బహిరంగ ప్రకటనల గతి ఏమైందని ఆయన ప్రశ్నించారు.

విలీనం తీర్మానాన్ని వ్యతిరేకించే వారందరూ ఒక పార్టీగా మారి ప్రజల తరపున నిలవాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

తెలంగాణా వీధులలో పారిన వీరుల రక్తం, వేలాది ప్రజల త్యాగాలు వృథా కాకూడదని ఆయన హెచ్చరించారు

(తెలంగాణా ఉద్యమం సమీక్ష — 6వ పేజీలో)

25 వ తేదీన ఫ్రంట్ మంత్రివర్గంలో కొత్త కాంగ్రెసు చేరిక

కేరళ లెజిస్లేచర్ పార్టీ నాయకుని వెలడి

త్రివేంద్రం, సెప్టెంబరు 17— కేరళ మంత్రివర్గంలో తమపార్టీ సెప్టెంబరు 25 వ తేదీనాటికి చేరుతుందని కొత్తకాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ కె. కరుణాకరన్ నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. ముఖ్యమంత్రి శ్రీఅచ్యుతమేనన్‌తో నేటిఉదయం మాట్లాడిన అనంతరం ఆయన ఈ విషయం చెప్పారు.

ఈ పరిణామాలను గురించి పాత్రికేయులు ప్రెసిడెంట్ శ్రీ డి. సంజీవయ్యకు నేరు తెలియజేస్తానని, కేంద్రం అనుమతి రాగానే, కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారానికి తర్వరుగా తీసుకొంటామని శ్రీ కరుణాకరన్ చెప్పారు

కాంగ్రెసు అభ్యర్థులకు కేటాయించిన శాఖలు వివరిస్తూ ముఖ్యమంత్రి తొడు కె. వి. సి. సి. అధ్యక్షునికి శాఖ వ్రాశారని ఆయన చెప్పారు.

కొత్త కాంగ్రెసు పి. సి. సి. కార్యదర్శి శ్రీ ఎ. కె. ఆంటోనీ విలేకరులతో మాట్లాడుతూ పి. సి. సి. కార్యవర్గం, లెజిస్లేచర్ పార్టీ సమావేశం సెప్టెంబరు 20 న జరుగుతుందని అచ్యుతమేనన్ మంత్రివర్గంలో తమ పార్టీ చేరే విషయంపై తుది చర్చలు జరుగుతాయని చెప్పారు.

ఇండియా వాణిజ్య సమస్యల పరిష్కారం

యూరోపియన్ కమిటీ హామీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17— యూరోపియన్ ఆర్థిక వ్యవహారాల సంఘం పరస్పర వాణిజ్య సమస్యలను పరిష్కరించడానికి ఇండియాతో ఒక సంయుక్త సంఘాన్ని నియమించడానికి అంగీకరించింది.

బ్రస్సెల్స్‌లో ఇండియా విదేశ వాణిజ్య మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రాతో జరిపిన సమావేశంలో యూరోపియన్ ఆర్థిక వ్యవహారాల సంఘం విదేశ సంబంధాల మంత్రి ప్రొఫెసర్ డి హైండర్స్ తమనిర్ణయాన్ని గురించి తెలియజేశారు.

క్రిందటి సంవత్సరం సెప్టెంబర్‌నుంచి అపరిష్కృతంగా వున్న ఇండియా మెమొరాండం ఈ సంయుక్త సంఘానికి ప్రాతిపదికగా వుంటుంది.

యూరోపియన్ ఆర్థిక వ్యవహారాల సంఘంలో ఇండియా సమస్యలను సత్వరమే పరిష్కరించ-కి సంయుక్త సంఘంనుంచి పూర్తి సహాయసహకారాలు లభించగలవని ప్రొఫెసర్ డి హైండర్స్ వాగ్దానం చేశారు.

కామన్ మార్కెట్‌లో బ్రిటన్ చేరితే....

కామన్వెల్త్ విచ్ఛిన్నం కాగలదని పలు దేశాల హెచ్చరిక

కౌలాలంపూర్, సెప్టెంబరు 17—యూరోపియన్ కామన్ మార్కెట్‌లో బ్రిటన్ చేరినపక్షంలో కామన్వెలత్ విచ్ఛిన్నంకాగలదని కామన్వెల్త్ పార్లమెంటరీ మహాసభలో కరిబియన్, ఎసియాటిక్ దేశాల ప్రతినిధులు హెచ్చరించారు.

కామన్ మార్కెట్‌లో బ్రిటన్ చేరినపక్షంలో అది బలపడి, ఇతర దేశాలకు హెచ్చు సహాయం చేయగలదన్న వాదనలు తమకు విశ్వాసంలేదని వారు చెప్పారు.

బెర్ముడా ప్రతినిధి సర్ ఎడ్వర్డ్ రిచర్డ్ మాట్లాడుతూ, బ్రిటన్ కామన్వెల్త్‌లోని పేద దేశాల ప్రయోజనాలను పరిరక్షించలేని పక్షంలో కామన్వెల్త్ విచ్ఛిన్నం కాగలదని హెచ్చరించారు.

సుప్రీంకోర్టులో ప్రధాని పిటిషన్

సోమవారంనుంచి విచారణ ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17— సోషలిస్టు నాయకుడు శ్రీ రాజ్ నారాయణ్ ఎన్నిక పిటిషన్‌కు సంబంధించి కొన్ని ప్రశ్నలకు జవాబివ్వాలని, కొన్నివత్రాలను దాఖలుచేయాలని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీల్ చేయడానికి అనుమతి నివ్వాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం విచారణ ప్రారంభిస్తుంది.

విచారణను న్యాయవాదులు శ్రీ వైద్యలింగం, శ్రీ పి. జగన్ మోహన్ రెడ్డి సద్యులుగా వున్న బెంచి చేపడుతుంది.

ఇండియాకు 4080 గొర్రెల సరఫరా

ఆస్ట్రేలియా చే

కాన్‌బెర్రా, సెప్టెంబరు 18— రానున్న రెండు ఆర్థిక సంవత్సరాలలో ఆస్ట్రేలియా 4080 మేలుజాతి గొర్రెలను ఇండియాకు పంపుతుంది.

విదేశ వ్యవహారాల మంత్రి నైగిల్ బోవెన్ విన్న ఒక ప్రకటన చేస్తూ ఉత్తర ఇండియా హిస్సార్‌లో నెలకొల్పబడుతున్న ఇండో-ఆస్ట్రేలియన్ గొర్రెల పెంపకం కేంద్రానికి ఆస్ట్రేలియా చేసే సహాయంలో ఒక భాగంగా 4080 గొర్రెలను పంపించడం జరుగుతుందని అన్నారు.

పోలీస్ శిక్షణలో కొత్త పద్ధతులు

సూచనలు చేయడానికి త్వరలో ఉన్నతాధికార సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17—పోలీసుల శిక్షణకు సంబంధించి ప్రస్తుతంవున్న విధానాలను పూర్తిగా సవరించే నిమిత్తం సూచన చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఏడు మంది సభ్యులతో ఒక ఉన్నతాధికార సంఘాన్ని త్వరలో ఏర్పాటు చేస్తుంది.

ఈ సంఘానికి అధ్యక్షునిగా వుండవలసిందిగా నెహ్రూ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ శ్రీ జి. పార్థసారథిని కోరారు.

గూఢచారి శాఖ డైరెక్టర్ శ్రీ ఎమ్.ఎమ్. ఎల్. కుమార్ ఉపాధ్యక్షుడుగా వుంటారు.

తూర్పు పాకిస్తాన్ మంత్రిమండలి

కరాచి, సెప్టెంబర్ 17 — తూర్పు పాకిస్తాన్ సివిల్ గవర్నర్ అబుల్ మాలిక్ పరిపాలనలో తనకు తోడ్పడే నిమిత్తం పదిమంది మంత్రులను నియమించారు.

మంత్రుల పోర్టుఫోలియోలు ప్రకటించలేదు. ఈ మంత్రులలో నిషేధింపబడిన అవామీలీగ్‌కు చెందిన సభ్యుడుకూడా ఒకరున్నారు.

ఇండస్ట్రీస్ ఇనస్టిట్యూట్ అధ్యక్షుడు శ్రీ జె. జి. బోధె సెప్టెంబర్ 16 వ తేదీన మాట్లాడుతూ, దేశంలో ప్రతిభావయోగకరమైన సంస్థలను, ప్రభుత్వ పరిశ్రమలను నిర్వహించే బాధ్యతను సమర్థులైన ఇంజనీర్లకు అప్పగించిన పక్షంలో వాటికి ఏ విధమైన నష్టాలు కలిగేవి కావని సూచించారు.

ధరలు ఇంకా పెరిగే ప్రమాదం

వస్తు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుని వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 — ఆర్థికాభివృద్ధి రేటును పెంచడానికి సవరణ చర్యలు సత్వరమే గైకొనకపోతే ధరల పెరుగుదల మరింత అధికంకాగలదని అఖిల భారత వస్తు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఎన్. మోదీ నేడు హెచ్చరించారు.

ఈ సంవత్సరం మొదటి నాలుగు నెలలలో ధరలు మూడు శాతం పెరిగినవని. 1970-71 లో ఆహార ధాన్యాల ధరలు పెంకడగానే వున్నా, పంటలు బాగానే పండినా ఈ సంవత్సరం పెరుగుతున్నవని అన్నారు.

పారిశ్రామికాభివృద్ధిలో మాంద్యం ఏర్పడిందని శ్రీ మోదీ వివరించారు.

నిజామాబాదులో అడిషనల్ సబ్‌కోర్టు

పట్టణ న్యాయవాదుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నిజామాబాద్, సెప్టెంబరు 18— నిజామాబాదులో అడిషనల్ సబ్‌జడ్జి కోర్టును ఎర్పాటుచేయాలని కోరుతూ స్థానిక న్యాయవాదుల సంఘం ఇటీవల జరిగిన సంఘం సమావేశంలో ఒక తీర్మానం చేసింది.

ఇప్పుడు ఇక్కడవున్న సబ్‌కోర్టులలో పని ఎక్కువగా వున్నట్లు తీర్మానంలో పేర్కొన్నది.

నిజామాబాదులో అడిషనల్ సబ్ కోర్టు ఎర్పాటు చేయవలసిన అవసరాన్ని హైకోర్టు అధికారులద్వారా తీసుకువెళ్లడానికి వీలుగా ఒక ప్రతినిధి వర్గాన్ని హైకోర్టు అధికారుల వద్దకు రాయబారం పంపడానికి సమావేశం నిర్ణయించింది.

"బరకగా ఉండే పాత కాలపు పళ్ల పొడులు మీ చిగుళ్లకు పళ్లకు చెడుపు చేస్తాయి..."



కాల్గేట్ టూత్ పౌడరుతో మీ చిగుళ్లను, పళ్లను కాపాడుకోండి. చెడు శ్వాసను అరికట్టండి!

కాల్గేట్ టూత్ పౌడరులో అధునాతన దంత సంరక్షణ పొడుపైనది—దాని చల్లని ఉల్లాసకరమైన రుచిని మీరు ఎంతో మెచ్చుకుంటారు! మీ కుటుంబం కోసం ఈ నాడే ఒక డబ్బా కొనండి!

TP.G. 20. TL

వర్గీకృత ప్రకటనలు

పుస్తకములు

గ్రామకరణం, మునుసబు పరీక్షల పుస్తకములకు: బాలేమర్తి నాగభూషణరావు, పోస్టుబాక్స్ 223 అరండల్‌పేట-6 వ లైను గుంటూరు-2 అని వ్రాయవలెను.

ప్రకటన

తెలుగు సైన్స్ గ్రంథములు 1) ప్రాకృతకలు అనువుతి 4 రు. 2) రసవైద్యము 4 రు. యం. అమ్మన్న, కానలివీధి, పడమాలపేట, పోస్టు, చిత్తూరుజిల్లా.

ప్రకటన

శాతవాహన కళాశాల

సత్యనారాయణపురం : విజయవాడ-3.

ఇంటర్మీడియెట్ కోర్సుకు సైన్సు, ఆర్ట్సు అన్ని గ్రూపులలో ప్రవేశమునకు దరఖాస్తులు స్వీకరించబడును. ప్రవేశమును కోరు అభ్యర్థులు రు. 3/- M. O. పంపి గాని, కాలేజీ ఆఫీసులో చెల్లించిగాని దరఖాస్తు ఫారమును పొందవచ్చును.

సైన్సు కోర్సులకు ఇంగ్లీషు మీడియంలో కూడ అనుమతి కోరడమైనది.

సెక్రటరీ & ప్రిన్సిపాల్

పధువు కావలెను

అమెరికాలో నెలకు రూ 5 వేల రూపాయలు జీతము తెచ్చుకుంటున్న 37 సంవత్సరములు గల నా తమ్మునకు 26-35 సంవత్సరముల మధ్య వయస్సు గలిగిన చదువుగల రెడ్డి, కమ్మ, కాపు, రాజు, లేక బ్రాహ్మణ కులమునకు చెందిన పదువు (పిల్లలులేని విధంగా వైనను) కావలెను. పెండ్లి వెంటనే జరుగవలెను. అస్తి వున్నవారు, లేనివారు కూడ వారి వివరములతో, ఫోటోతో సహా వెంటనే వ్రాయండి.

పదాల రామారెడ్డి, అడ్వకేట్ పోస్ట్ నెం, 37613, ద్వారకాపురి కాలనీ, వంకాయగుట్ట, హైదరాబాద్.

ఎడ్యుకేషనల్

డ్రాయింగు అండ్ ఆర్కిటెక్చర్ ఇన్‌స్ట్రక్టర్లను, ఫీలుమెన్ గ్రేడ్-2 గను, పారం ఆఫీస్టెంట్స్‌గను, ఫీల్డు అసిస్టెంట్ గ్రేడ్-3 గను, మెస్త్రీలు ఉద్యోగములకు 4 నెలల శిక్షణ పొంది ఆంధ్ర గవర్నమెంటు జరుపు పరీక్షలకు హాజరు అగుటకు 8 వ క్లాసు ప్యాసు, పి. యు. సి.లో వు విద్యార్థులుగల అభ్యర్థిని, అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. హాస్టలు, మెరిట్ స్కాలర్ షిప్పు మరియు ఉద్యోగం గ్యారంటీ మొదలగు అనుకూలములు గలవు. అగ్రికల్చర్ కోర్సులకు పోస్టల్ ట్యూషన్ కూడా కలదు.

1. కాకినాడ, H. O. 2. బొబ్బిలి, 3. విశాఖపట్నం, 4. అనకాపల్లి, 5 ఏలూరు 6. భీమవరం, 7. గుడివాడ. 8. మచిలీపట్నం, 9 నర్సారావుపేట, 10. విజయవాడ. 11. నెల్లూరు, 12. కర్నూలు, 13. నంద్యాల 14. అనంతపురం, 15. కడప, 16. తిరుపతి 17. గుంటూరు. 18. మహబూబ్‌నగర్, 19. నల్గొండ, 20. వరంగల్, 21 హైదరాబాద్, 22. నిజామాబాద్, 23. కరీంనగర్, 24. ఒంగోలు, 25. భద్రాచలం. 26. నర్సాపురం. 27. రాజమండ్రి, 28. తెనాలి మొదలగు సెంటరులలో చేరువారు అప్లికేషన్ అండ్ ప్రాస్పెక్టస్ దిగువ హెడ్డాఫీసునకు రు. 1.50 ఎం. ఓ. చేసి పొందవలెను.

S S. V. Ag. T. Institute,
Ramaraopet,
Kakinada-4.

'సమితి ఎమ్. పి. లు, ఎమ్. ఎల్. ఎ. లు రాజీనామాచేయాలి'

విద్యార్థి నాయకుల ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 18— అధికార కాంగ్రెసులో విలీనం కావాలన్న ప్రజా సమితి నిర్ణయాన్ని వ్యతిరేకించిన ఒక మండల విద్యార్థి ప్రతినిధులు, ప్రత్యేక తెలంగాణా వాదంలో ఎన్నికైన ఎమ్. పి. లు, ఎమ్. ఎల్. ఎ. లు అందరూ రాజీనామా చేయాలని కోరారు.

నేడొక పత్రికా ప్రకటనచేస్తూ, సమితి నాయకులను వారు విమర్శించారు. ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని, ప్రజలను, నాయకులు మోసం చేశారని ఆరోపించారు.

ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని నిర్ణయించినట్లు వీరు చెప్పారు. పాఠశాలల, కళాశాలల విద్యార్థి యూనియన్ నాయకుల సమావేశం రోజువారం మధ్యాహ్నం మూడు గంటలకు రెడ్డి హాస్టల్‌లో జరుగుతుంది.

ప్రకటనపై సంతకాలు చేసిన వారిలో వెటర్నరీ కాలేజి విద్యార్థి యూనియన్ అధ్యక్షులు శ్రీ కె. శేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ శివాని, లా కాలేజి విద్యార్థి యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. శేఖర్ రెడ్డి, వ్యవసాయ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. నుదిర్నరెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ కె. శ్యామ్‌సుందర్ వున్నారు.

ప్రధాన పరిశ్రమలలో వేతనాలపై, ధరలపై ఆంక్షలు

త్వరలో విధించనున్నట్టు ప్రెసిడెంట్ నిక్సన్ సూచన

వాషింగ్టన్, సెప్టెంబర్ 17— వేతనాలు, ధరల స్తంభన గడువు నవంబర్ 13 వ తేదీతో ముగిసిన తరువాత ప్రధాన పరిశ్రమలలో వేతనాలు, ధరల విషయంలో ఆంక్షలు విధించాలన్నది తన ఆర్థిక విధానంలో భాగంకాగలదని ప్రెసిడెంట్ నిక్సన్ విన్న ఇక్కడ చెప్పారు.

ఇందుకు కార్మికులు, యజమానుల సహకారం అవసరమని ఆయన అన్నారు.

తెలుగుకుల జాలయ్య, పోలిశెట్టి సోమసుందరం కాలేజి

రింగ్‌రోడ్ - జూట్‌మిల్ ఎదుట - గుంటూరు-4 ఫోన్: 20852.

కళాశాలలో ఈ దిగువ కోర్సులలో ప్రవేశమునకు సీట్లు గలవు.

1. బి. కాం - (ఇంగ్లీషు తెలుగు మీడియం)
2. ఇంటర్ మీడియెట్ - సైన్సు, ఆర్టు గ్రూపులు (ఇంగ్లీషు-తెలుగు మీడియం)

రూ. 3.00లు చెల్లించి దరఖాస్తుఫారము ఆఫీసులో పొందవచ్చును. పోస్టుద్వారా అయినచో రూ. 3-20లు ఎంపవలెను.

డా॥ జి. వి. కృష్ణారావు,
సెక్రటరీ అండ్ కరస్పాండెంట్.

GE 41INI

విజయవాడ - రాజకుమారి * వైజాగ్ - లక్ష్మి
గుంటూరు-లిటిల్ కృష్ణ * రాజమండ్రి-అప్సర



ఈ నెల 27 వ తేదీనే పింఛను చెల్లింపు

దసరా సెలవుల కారణంగా

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 18 — ఈ నెల 28.29.30 తేదీలలో దసరా సెలవుల కారణంగా అక్టోబర్ 1వ తేదీన పెన్షన్ చెల్లించవలసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పింఛనుదారులకు ఈ నెల 27వ తేదీనే పెన్షన్ ఇస్తారని పెన్షన్ పేమెంట్ ఆఫీసర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇతరత్రా పింఛనుదారులకు అక్టోబర్ 1వ తేదీ పెన్షన్ చెల్లిస్తారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

జూనియర్ కళాశాలలకు సెలవులు

హైదరాబాద్, సెప్టెంబర్ 18— రాష్ట్రంలోని అన్ని జూనియర్ కళాశాలలకు సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ మూడు వరకు సెలవులు ఇచ్చినట్టు ఇంటర్ మీడియెట్ బోర్డు ప్రకటించింది.

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నందుకు బీహార్ శాసనసభ్యుడు శ్రీ ఎ. కె. రాయ్‌ని మరి ఇద్దరు పార్టీ సభ్యులను మార్క్సిస్టువాట నుంచి బహిష్కరించినట్టు పాట్నా వార్త.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబర్ 18—

వెండి 1 కిలోగ్రాము	540.00
10 గ్రాములు	5.45
కొబ్బరి కాయలు (1000)	
విజయవాడలో	450.00
పాలకొల్లులో	390.00
అమలాపురంలో (చిన్నవి)	400.00
(ధాన్యం కొత్తవి)	
అక్కుపల్లి 100 కి. గ్రా.	81.33
నెంబర్లు	85.33
బియ్యం	
అక్కుపల్లి 100 కి. గ్రా.	118.00
నెంబర్లు	130.00
అపరాలు	
కందులు	134.00
మినుములు	192.00
పెసలు	123.50
శనగలు	106.00
వేరుశనగకాయ	—
వేరుశనగ పప్పు	—
వేరుశనగనూనె	435.00

శ్రీకాశవాణి

సోమవారం సెప్టెంబర్-20

విజయవాడ

ఉ॥ 6.10 ముత్తుస్వామి దీక్షితుల సవాచార కీర్తన. దేవీస్తుతి. 7.15 లలితసంగీతం. 7.30 సంస్కృతపాఠం. 7445 సంగీతశిక్షణ. 8.20 హైదరాబాద్ వలె మ॥ 11.45 ఉన్నత పాఠశాలలకు. 12.05 వాద్యబృందం. 12.40 ధర్మసందేహాలు. 2.11 ఫర్ హైస్కూల్స్. సా॥ 5.30 జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం: గాత్రం. 6.15 బాలవిహార్. 6.30 చిత్రతరంగిణి. 7.15 పంటసీమలు. 7.45 యువభారతి. 9.15 ప్రసంగం. 9.30 కొవ్వొత్తి నాటిక. రచన: డి. విశాలాక్షి.

హైదరాబాద్ - ఎ

ఉ॥ 6.10 భక్తిరంజని. 6.45 గానసుధ. 7.15 జి. ఇందిరామణి గాత్రం. 7.30 సంస్కృతపాఠం. 7.45 చిత్రసీమ. 8.20 షేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్. మ॥ 11.45 ఉన్నత పాఠశాలలకు. 1.10 వాద్య గోష్ఠి. 1.30 జి ఇందిరామణి: గాత్రం. 2.10 ఫర్ హైస్కూల్స్. సా॥ 5.30 విజయవాడ వలె. 6.30 గ్రామసీమలు. 7.15 ఇలా వాకిలి 7.30 మీరుకోరిన పాటలు. 8.00 వికాసతరంగిణి. 8.15 షేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్. 9.15 సమైక్యభారతి. 9.30 కొవ్వొత్తి-నాటిక.

హైదరాబాద్ - బి

ఉ॥ 6.40 ఈశ్వర అల్లాతేరేనామ్. 7.05 యూనివర్సిటీ ఆఫ్ ది ఎయిర్ (ఆంగ్లం). 7.35 హిందుస్థానీ సంగీతం. 8.00 కర్ణాటక సంగీతం 8.20 చిత్రసీమ 9.00 మీరావేళ: ఖయూల్ మ॥ 2.00 భోజేశ్వర: తబా. 2.20 పిల్మిగానే. 2.30 మరాఠీ కార్యక్రమం. సా॥ 6.40 చిత్రసీమ. 7.20 మణిమంజరి. 8.05 ఎఫ్.సి పన్వార్: తుమ్రి. 8.25 మీరావేళ: ఖయూల్. 9.00 పిల్మిగానే. 9.30 ఉర్దూలో కార్యక్రమం.

మద్రాస్ — ఎ

ఉ॥ 6.04 తుదిస్పాడగిళ్ 6.35 సంగీతామృతం 7.00 తమిళ్‌మనం. ఇళై పాడల్‌గళ్ 7.30 సంగీతమంజరి 7.45 మణికృష్ణస్వామి: గాత్రం 9.04 చిత్రగానం మ॥ 12.04 చిత్రగానం 1.00 శ్రీలంక 2.10 సి. ఎస్. రాజారామన్: గాత్రం. 1.30 వి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం: నాదస్వరం 3.04 జానకేకోమాటివ్: గాత్రం సా॥ 5.04 వి.ఎస్. బాలసుబ్రహ్మణ్యం: నాదస్వరం 5.30 కార్మికుల కార్యక్రమం 6.05 కార్యక్రమవివరణ 6.45 చిత్రగానం 7.30 వ్యవసాయదారులకు 8.00 రేడియో న్యూస్‌రీల్ 8.15 కె. భాస్యంతో పరిచయం. 8.30 ఆంగ్ల ప్రసంగం. 8.45 పీరియల్ రూపకం. 9.15 ఇళై చెల్వం. 9.15 రాగం, తానం, పల్లవి. 10.30 చిత్రగానం.

మద్రాసు — బి

ఉ॥ 6.35 యూనివర్సిటీ ఆఫ్ ది ఎయిర్ (ఆంగ్లం). 7.15 సి. ఎస్. రాజారామన్: గాత్రం, 7.45 ఇళై కోళ్కిలం: ఎస్. వెంకటరామన్. సా॥ 6.05 మద్రాస్ ఎ వలె. 6.30 ఇంతి చామంతి పూబంతి కథానిక. రచన: కె. హైమావతీదేవి. 8.15 న్యూస్ రీల్ పోస్ట్స్. 8.25 గీతమాలిక. 9.15 స్పాట్ లైట్.

శ్రీసూర్యఆయుర్వేదనిలయం (REGD.)
పిఠాపురం. (ఆంధ్ర) ఫోన్ 60.
ఆయుర్వేదములో గొప్ప పరిశోధన
పరిశోధకులు వైద్యమార్తాండ
పాలంకి వెంకటసూర్యనారాయణమూర్తి.
నేటివరకు అసాధ్యముగనున్న
అనేక కఠిన వ్యాధులకు చికిత్సచేయుదురు
మందులకు (బిళ్లలు) పద్యాను పానములు వేవు
సలహా ఉచితము
ఆస్త్మా, చర్మవ్యాధులు, వివిధరకముల మూత్రవ్యాధులు, మూలవ్యాధులు, వివిధ పరములు మచ్చలు, పొడలు, వ్రణములు, శూలవ్యాధులు గలవారు తప్పక సంప్రతించవలెను.

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు. 17.

సెప్టెంబరు 25 నుండి స్వాతిలో విడుదల!
R.K. చిత్రం వారి
రాతకపూర్ ప్రొడక్షన్
ప్రేమలేఖలు
పద్మశ్రీ నరసు ఉయాలు. అల్లరి చూడాలంటే ఈ బుర్రలు చూడండి!
హిందీతారలతో తెలుగుదనాన్ని ఉట్టిపడ్డేలా అధిక వ్యయ ప్రయాసలతో నిర్మించిన తెలుగు చిత్రం!
తుకారాం! ఖాలీపీలీ శంకర్ జైకిషన్ సుమధుర సంగీతంతో ఆధ్యాంతం ఆనందం!
దర్శకత్వం: రాజా నరసింహ గ్రహీత
నరసు ఫిల్మ్స్
నిర్మాత: నరసు, పాపులు: ఆరుదు